

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

సోమవారం 29-9-2025 పేజీలు : 18


## విశాఖలో ఎస్.కోట విలీనం

# లాంఛనీయం.?




- నివేదిక ఇచ్చిన విజయనగరం కలెక్టర్
- రాష్ట్రంలో పెద్ద జిల్లాగా మారనున్న విశాఖ
- పెరగనున్న పోలీస్ కమిషనరేట్ పరిధి
- ఇప్పటికే పెరిగిన జీవీఎంసీ జోన్ల పరిధి
- దశాబ్ద కాలంగా ఉన్న ప్రజల డిమాండ్ ను పరిగణలోకి తీసుకున్న ప్రభుత్వం
- ఎన్నికల హామీని నిలబెట్టుకునేందుకు సీఎం చంద్రబాబు సంసిద్ధత
- విశాఖ మహర్దశ కు మరో ముందడుగు

2 లో



### విజయ లక్ష్మి అలంకరణలో

## కనకమహాలక్ష్మి అమ్మవారు

విశాఖపట్నం, సెప్టెంబర్ 28, మేజర్‌న్యూస్: కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి మహోత్సవంలో భాగంగా ఆదివారం కనకమహాలక్ష్మి అమ్మవారు విజయలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

తరువాయి 2వ పేజీలో

## పర్యాటక శాఖ కు ఎక్స్ లేన్సు అవార్డు

+ ముఖ్యమంత్రి చేతుల మీద అవార్డులు అందుకున్న రాష్ట్ర పర్యాటక శాఖ

2వ పేజీలో



### 175 కోట్లతో

## మాస్టర్ ప్లాన్ రోడ్లు

(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి అనుసంధానం చేసే ఏడు రహదారుల నిర్మాణానికి వి ఎం ఆర్ డి ఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్, మెట్రో పాలిటన్ కమిషనర్ కేఎస్ విశ్వనాథంతో కలిసి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదివారం శంకుస్థాపన చేశారు. 175 కోట్ల రూపాయల భారీ బడ్జెట్ తో 26.72 కిలోమీటర్ల పొడుగునా

తరువాయి 2వ పేజీలో




## విశాఖలో ఎస్.కోట విలీనం లాంఛనీయం..?

(ప్రత్యేక ప్రతినిధి : మేజర్ న్యూస్)

దశాబ్ద కాలంగా శృంగవరపు కోట( ఎస్.కోట ) ప్రాంతాన్ని విశాఖ జిల్లాలో విలీనం చేయాలని అక్కడ ప్రజలు డిమాండ్ చేస్తూ వస్తున్నారనే విషయం తెలిసిందే!!

గత వైసిపి ప్రభుత్వం హయాంలో కూడా అక్కడ ప్రజలు దీనిపై పెద్ద ఉద్యమమే చేశారు. అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు ఎన్నికల సమయంలో ఎస్ కోట ప్రాంతాన్ని విశాఖ జిల్లాలో విలీనం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

ఆ హామీ మేరకు కూటమి ప్రభుత్వం ఎస్ కోట ప్రాంతానికి విశాఖలో మిగిలిన చేసినందుకు చర్యలు తీసుకుంటుంది. ఇందుకు సంబంధించి సాధ్య సాధ్యాలను తెలుసుకుని పూర్తిగా నివేదిక ఇవ్వాలని ఒక కమిటీని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగింది.ఆ కమిటీ ప్రభుత్వం తనకు ఇచ్చిన బాధ్యతలను నెరవేర్చే క్రమంలో క్షేత్రస్థాయిలో పర్యటనలు చేసి, పరిశీలన చేసి ఒక నివేదికను తయారుచేసి ప్రభుత్వానికి అందజేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే మూడుసార్లు పునర్విభజన జరిగిన ఉత్తరాంధ్ర ప్రాంతం ఇప్పుడు తాజాగా మూడోసారి సరిహద్దులు మార్చుకోబోతుంది. ఒకసారి సరిహద్దులు, మరోసారి పేరు మార్పు ద్వారా భౌగోళిక మార్పుకుంటే మార్పుకుంటే ఇప్పుడు ఏకంగా జిల్లా సరిహద్దులు చెరిపేసుకునేందుకు రెడీ అవుతుంది. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ఎస్.కోట విశాఖ జిల్లాలో విలీనం తప్పనిసరి కనిపిస్తుంది.అభివృద్ధి, భౌగోళిక ప్రయోజనాలు ఆధారంగా విలీన ప్రతిపాదన త్వరలోనే సాధ్యమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే విజయనగరం జిల్లా కలెక్టర్ దీనికి సంబంధించి ఒక నివేదిక ఇచ్చినట్లు సమాచారం. ఒకవేళ విలీన ప్రక్రియ జరిగితే విశాఖ పోలీస్ కమిషనరేట్ పరిధి కూడా పెరిగే అవకాశం ఉంది. కమిషనరేట్ పరిధిలోకి సబ్బవరం, కొత్తవలస, లక్కవరపుకోట, వేపాడ, శృంగవరపుకోట చేరనున్నట్లు తెలుస్తోంది.

ఎస్ కోట విలీనం అయితే రాష్ట్రంలోనే విశాఖ జిల్లా అతిపెద్ద ప్రాంతంగా మారనుంది.

**తెరపైకి వచ్చిన జిల్లాల పునర్విభజన అంశం..**

జిల్లాల పునర్విభజన అంశం మళ్లీ తెరపైకి వచ్చింది. జిల్లాల పేర్ల మార్పు, డివిజన్లు, మండలాలు, గ్రామాల సరిహద్దులపై ప్రజల నుంచి వచ్చిన విన్నపాలను పరిశీలించడానికి ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘాన్ని తాజాగా ఏర్పాటు చేసింది. దీనికి ఏడుగురు మంత్రులను నియమించింది. పరిపాలనా సౌలభ్యం, వాస్తవిక పరిస్థితులు, చారిత్రక, భౌగోళిక, ఆయా ప్రాంతాల మధ్య ఆర్థిక, సామాజిక సమతుల్యతను పెంపొందించేలా జిల్లాల పునర్విభజనపై నిర్ణయం తీసుకోవాలని మంత్రుల కమిటీకి ప్రభుత్వం సూచించింది. ఈ అంశాలను బట్టి శృంగవరపుకోట నియోజకవర్గాన్ని విశాఖపట్నం జిల్లాలో విలీనం చేస్తారన్న ఆశ స్థానిక ప్రజల్లో కనిపిస్తోంది.

**విశాఖ జిల్లాతో ఎస్.కోట ప్రజల అనుబంధం..**

విజయనగరం జిల్లా ఏర్పడక ముందు శృంగవరపుకోట నియోజకవర్గం విశాఖపట్నం జిల్లాలోనే ఉండేది. అయితే 1971లో శ్రీకాకుళంలోని కొన్ని ప్రాంతాలు, విశాఖ జిల్లాలోని మరికొన్ని ప్రాంతాలను కలిపి విజయనగరం జిల్లాగా అప్పట్లో ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దీంతో ఎస్.కోట విశాఖ జిల్లా నుంచి వేరైంది. అయినప్పటికీ ఆ జిల్లాతోనే ఇక్కడి ప్రజలకు అనుబంధం ఎక్కువ. ఉపాధి, ఉద్యోగాలు అక్కడే చేస్తున్నారు. ఎస్.కోట నియోజకవర్గ పరిధిలోని కొత్తవలస పట్టణం విశాఖకు ఐదు కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. విశాఖ నుంచి అరకుకు వెళ్లే ప్రధాన రహదారి కూడా ఎస్.కోట పరిధిలోనే ఉంటుంది. ఏ అవసరం వచ్చినా ఇక్కడి ప్రజలు విశాఖకే వెళుంటారు.

కేవలం ప్రభుత్వ పరమైన అవసరాలకు మాత్రమే విజయనగరం జిల్లాలోని కార్యాలయాలకు వెళ్తుంటారు.

**విలీనంపై స్థానికులు ఆశలు..**

గత వైసీపీ ప్రభుత్వం 2022లో జిల్లాల పునర్విభజన చేపట్టింది. పార్లమెంట్ నియోజకవర్గాల పరిధి మేరకు కొత్త జిల్లాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. దీంతో విశాఖ పార్లమెంటు పరిధిలో ఉన్న శృంగవరపుకోట

ఆ జిల్లాలో కలిసిపోతుందని ఇక్కడి ప్రజలు సంబరపడ్డారు. కానీ, ఎస్.కోటను విజయనగరం జిల్లాలోనే ఉంచేశారు. దీన్ని ఈ ప్రాంత వాసులు తీవ్రంగా వ్యతిరేకించినా వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదు. అయితే, తాము అధికారంలోకి వస్తే ఎస్.కోటను విశాఖలో కలిపేస్తామని 2024 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో టీడీపీ అధినేత చంద్రబాబు హామీ ఇచ్చారు. అనుకున్నట్లే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో జిల్లాల పునర్విభజనపై మంత్రులతో కమిటీని ఏర్పాటు చేసింది. దీంతో విశాఖపట్నం జిల్లాలో ఎస్.కోట నియోజకవర్గం విలీనంపై స్థానికులు ఆశలు పెట్టుకున్నారు.

**అభివృద్ధి వైపు అడుగులు..**

ఎస్.కోట నియోజకవర్గం ప్రస్తుతం అభివృద్ధి వైపు అడుగులు వేస్తోంది. ఇప్పటికే కొత్తవలస మండలంలో శారద స్టీల్, జిందాల్ ఫెర్రో, లక్కవరపుకోట మండలంలో సింహాద్రి స్టీల్, మంగళ్ టీఎంటీ వంటి పరిశ్రమలు ఉన్నాయి. కొత్తవలసలో కొత్తగా సిమెంట్ పరిశ్రమ ఏర్పాటవుతుంది. జామి మండలంలో ఇప్పటికే సిమెంట్ కంపెనీ ఉంది. ఎస్.కోట మండల పరిధిలోని జిందాల్ భూముల్లో ఇండస్ట్రియల్ పార్కులు, కొత్తవలస మండలంలో ఎంఎస్ఎంఈ పార్కులను నెలకొల్పే ప్రయత్నంలో ప్రభుత్వం ఉంది. విశాఖ–అరకు రోడ్డు, రాయపూర్ గ్రీన్‌ఫీల్డ్ హైవే వంటివి ఈ నియోజకవర్గంలో ఉన్నాయి. రైలు మార్గం కూడా దగ్గరలో ఉంది. నూతనంగా నిర్మిస్తున్న భోగాపురం విమానాశ్రయం సైతం దగ్గరే.

వీటికి తోడు విశాఖ జిల్లాలో ఎస్.కోటను కలిపేస్తే మరింత అభివృద్ధి చెందుతుందని స్థానికులు ఆశిస్తున్నారు.

**నెరవేరబోతున్న ఎస్ కోట ప్రాంత ప్రజల కలలు..**

దశాబ్దకాలంగా ఉన్న పబ్లిక్ డిమాండ్ ను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోగా, అభివృద్ధి., భౌగోళిక ప్రయోజనాలు ఆధారంగా విలీన ప్రతిపాదన త్వరలోనే సాధ్యం అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. తూర్పుకనుమలకు ముఖ ద్వారమైన శృంగవరపుకోట, విజయనగరం జిల్లాలో పారిశ్రామిక, రాజకీయ ప్రాధాన్యత కలిగిన ప్రాంతం. ఎస్.కోట., ఎల్.కోట, కొత్త వలస, వేపాడ, జామి మండలాలు ఈ అసెంబ్లీ స్థానం పరిధిలో ఉంటాయి. రైల్వే, రాయపూర్, కలకత్తా నేషనల్ హైవే కనెక్టివిటీ కారణంగా పారిశ్రామిక, రియల్ ఎస్టేట్ వ్యాపార రంగాల్లో పెట్టుబడులను ఆకర్షిస్తుంది. స్టీల్, ఫెర్రో అల్లాయిస్ ఇండస్ట్రీస్ కారణంగా ఉపాధి అవకాశాలు మెరుగుపడ్డాయి. దశాబ్దాలుగా ఇక్కడ ప్రజలు, రాజకీయ పక్షాలు కీలకమైన డిమాండ్ చేస్తుండగా ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఇప్పుడు దానిని అమలు చేసేందుకు వడివడిగా అడుగులు వేయడం చర్చనీయాంశంగా మారింది. అదే ఎస్.కోట నియోజకవర్గం మొత్తాన్ని విశాఖ జిల్లాలో విలీనం చేయడం. 2008లో నియోజకవర్గ పునర్వ్యవస్థీకరణ జరిగే వరకు కొన్ని మండలాలు ఉత్తరాపల్లి అసెంబ్లీ,ఆంధ్రా ఊటీ అరకు., అనంతగిరి మండలంతో సబ్ ప్లాన్ ఏరి యా కలిసి ఎస్. కోటగా ఉండేది. పునర్విభజన తర్వాత ఉత్తరాపల్లి రద్దైపోగా, శృంగవరపు కోటలో రాజకీయంగా అనేక మార్పులు చోటు చేసుకున్నాయి. పరిపాలన సౌలభ్యం, వాస్తవిక పరిస్థితులు, చారిత్రక, భౌగోళికంగా ఆధారంగా ఈ ప్రాంతం విశాఖకు ఆనుకునే వుంటుంది. విజయనగరం జిల్లా ఆవిర్భవించే వరకు ఈ ప్రాంతం అంతా విశాఖలో అంతర్భాగంగా ఉండేది. దశాబ్దకాలానికి పైగా ఎస్.కోటను విశాఖ జిల్లాలో విలీనం చేయాలనే డిమాండ్ పెరుగుతూ వచ్చింది. గత ఎన్నికల ముందు టీడీపీ హామీ ఇచ్చింది. పార్లమెంట్ నియోజవర్గం మొత్తం ఒకే జిల్లాగా ఏర్పాటు ఆలోచనలు వేగవంతం చేసింది. గత సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ దీన్నే ప్రధాన ప్రచార అస్త్రంగా వాడింది. ప్రస్తుత ప్రభుత్వం జిల్లాల పునర్విభజనలో జరిగిన లోటుపాట్లు సరిదిద్దేక్రమంలో ఎస్.కోటను విశాఖ జిల్లాలో కలిపేందుకు ప్రాతిపాదన చేసింది.

## 175 కోట్లతో మాస్టర్ ప్లాన్ రోడ్లు

( మొదటిపేజీ తరువాయి )

ఏడు ప్రధాన రహదారులు నిర్మించనున్నారు. ఇందులో చిప్పాడ నుంచి పోలిపల్లి రహదారిని 6.32 కిలోమీటర్లు పొడవున నిర్మించనున్నారు. అలాగే నేరెళ్ల వలస నుంచి తాళ్లవలస రహదారిని, బోయపాలెం నుంచి కాపులుప్పాడ రహదారిని, గంభీరం రహదారితోపాటు, గంభీరం నుంచి పరదేశి పాలవెల్లి రహదారిని, అడవివరం నుంచి గండిగుండం వెళ్లే రహదారి, శివశక్తి నగర్ రహదారి ని ఈ భారీ బడ్జెట్లో నిర్మించనున్నారు. ఈ సందర్భంగా వి ఎం ఆర్ డి ఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా విశాఖపట్నాన్ని అభివృద్ధి పదములో నడిపించడానికి బిఎమ్ఆర్డిఏ ప్రధాన భూమిక పోషిస్తుందన్నారు. ఇందులో భాగంగానే బృహత్తర ప్రణాళికలతో రహదారులను అభివృద్ధి చేయడం జరుగుతుందని చెప్పారు. 175 కోట్లతో నిర్మించనున్న ఈ రహదారులు త్వరలోనే ప్రారంభించబోయే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి అనుసంధానంగా ఉంటాయన్నారు. జాతీయ రహదారిపై ప్రయాణ ఒత్తిడిని తగ్గించి త్వరితగతిన విమానాశ్రయానికి చేరుకోవడానికి ఈ రహదారులు దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, పర్యవేక్షక ఇంజనీర్ మధుసూదన రావు, కార్యనిర్వాహక ఇంజనీర్ రామరాజు, ఉప కార్య నిర్వాహక ఇంజనీర్లు విశ్వనాథ్, రవిశంకర్ సహాయక ఇంజనీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గాదేవి నవరాత్రుల మహోత్సవం

**ముఖ్య అతిథిగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాథం (జగన్)**



**గాజువాక, సెప్టెంబర్ 28, మేజర్‌న్యూస్:** గాజువాక నియోజకవర్గం 87వ వార్డ్ పరిధి గవరవీధి మరియు మంగళపాలెంలో దుర్గాదేవి నవరాత్రులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, స్థానిక వార్డ్ కార్పొరేటర్ బొండా జగన్నాధం (జగన్) పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం కమిటీ ఏర్పాటు చేసిన అన్నసమ్మరాధన కార్యక్రమం లో పాల్గొని భక్తులకు ప్రసాదం పంచారు. ఈ కార్యక్రమం లో మాజీ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ రాజన్ రాజు, డి. వి అప్పారావు, పావాడ రమణమూర్తి,రాము, కాకి మధు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విజయ లక్ష్మి అలంకరణలో కనకమహాలక్ష్మి అమ్మవారు

( మొదటిపేజీ తరువాయి )

ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని గులాబీపూల తో ప్రత్యేక పూజలు జరిపారు. అమ్మవారి విజయలక్ష్మి అలంకరణకు విశాఖ నగరానికి చెందిన ఉదయ్ కుమార్ ధరణి 55 వేల రూపాయలు విరాళంగా అందజేశారు. అలాగే అమ్మవారి అలంకరణకు పట్టు చీరలను సౌత్ ఇండియా షాపింగ్ మాల్, లక్ష్మీ షాపింగ్ మాల్ వారు అందజేశారు. కాగా ధైర్యలక్ష్మి అలంకరణలో ఉన్న కనక మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకోవడానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగ కుండా దేవస్థాన ఈవో కె. శోభారాణి అని ఏర్పాట్లు చేశారు. ఉత్సవాల్లో భాగంగా కనకమహాలక్ష్మి అమ్మవారు సోమవారం విద్యాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శన మిస్తారని ఆలయ వర్గాలు తెలిపాయి.

## పర్యాటక శాఖ కు ఎక్స్‌లెన్స్ అవార్డు




**విశాఖ సిటీ, సెప్టెంబరు 28, మేజర్‌న్యూస్:** ప్రపంచ పర్యాటక దినోత్సవ సందర్భంగా విజయవాడ లో రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్ర పర్యాటక శాఖ ప్రతిష్టాత్మక టూరిజం ఎక్స్ లెన్సు అవార్డు విజేతలను శనివారం ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి సంస్థ మూడు విభాగాలలో అవార్డులను గెలుచుకుంది. బెస్ట్ యూనిక్ టూరిజం ప్రాజెక్ట్ , కెనోపీ వాక్ ఆన్ వుడెన్ బ్రిడ్జి కాఫీ ట్రైల్ లో సుంకరమెట్ట, బెస్ట్ లొకేషన్ ఫర్ ఫిలిమ్ షూటింగ్ లో కాఫీ ఎస్టేట్స్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి సంస్థ అరకు వ్యాలీ, బెస్ట్ కాంప్రహెన్సివ్ డెవలప్మెంట్ ఆఫ్ టూరిజం ప్రాజెక్ట్ బే స్టార్ గ్రీన్ రిసార్ట్, సూర్యలంక బీచ్ బాపట్ల ఏంపికయ్యాయి. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ చేతుల మీదగా ఎ పి ఎఫ్ డి సి అధికారులు చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ శ్రీధర్ ప్రిన్సిపల్ , చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్.. రీజనల్ మేనేజర్ డా. జ్యోతి తుల్లిమెల్లి, డా.నందిని సలారియా, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, గెమ్మెలి కృష్ణ బాబు, డివిజనల్ మేనేజర్, పాడేరు జి.గీతిక డివిజనల్ మేనేజర్ అవార్డులను అందుకున్నారు.




## శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్



**అచ్చుతాపురం, సెప్టెంబర్ 28, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా ఎలమంచిలి నియోజకవర్గంలో అచ్యుతాపురం మండలం అందాలపల్లి హరిపాలెం గ్రామంలో శ్రీశ్రీశ్రీ విజయ దుర్గ దసరా శరన్నవరాత్రుల మహోత్సవమునకు విచ్చేయుచున్న ఎమ్మెల్యే సోదరుడు సోదరుడు సతీష్ అనంతరం.అమ్మవారి దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు ఎలమంచిలి నియోజకవర్గం ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆలయ కమిటీ వారు ఆహ్వానించి దర్శించుకుని వేద పండితులతో ఆశీర్వాదం స్వీకరించిన అర్చకులుచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ జనసేన టిడిపి బిజెపి నాయకులు తదిరులు పాల్గొన్నారు.

## అరకు కాఫీకి చేంజ్ మేకర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు

**అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 28, మేజర్‌న్యూస్:** అరకు వ్యాలీ కాఫీ మరో ఘనత సాధించడం గిరిజన సమాజానికి గర్వకారణం అని హర్షం వ్యక్తం చేసిన అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ . ఈ అవార్డు ఫైనాన్షియల్ ట్రాన్స్‌ఫర్మేషన్ విభాగంలో లభించడం శుభపరిణామం అన్నారు. గిరిజన రైతుల కృషితో అరకు కాఫీ బలమైన సామాజిక స్థానం సాధించింది. జీసీసీ ఆధ్వర్యంలో గిరిజన రైతుల శ్రమ దేశవ్యాప్తంగా గుర్తింపు పొందడం ఆనందదాయకం. అరకు కాఫీ అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నాను అని అనకాపల్లి ఎంపీ సి.ఎం. రమేష్ తెలిపారు.

# కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ అందించాలి

**- శాసనసభలో ప్రభుత్వాన్ని కోరిన ఎమ్మెల్యే కొణతాల**



**అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 28, మేజర్‌న్యూస్:** వాస్తవ సాగుదారులతో పాటు కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేయాలని శాసనసభలో ప్రభుత్వాన్ని కోరారు అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు ఆత్మహత్య కుటుంబాల్లో ఎక్కువగా కౌలురైతులవేనని దానికి సంబంధించి మనం అధికారంలోకి రాకముందు సుమారు 4000 మంది కౌలు రైతుల ఆత్మహత్య బాధిత కుటుంబాలకు డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ 40 కోట్లతో వారిని ఆదుకునే ప్రయత్నం చేశారని అన్నారు .అంతేకాకుండా కౌలు రైతులకు భవిష్యత్తులో బ్యాంకు రుణాలు గానీ, ప్రభుత్వ రాయితీలు కలిపించే కార్యక్రమాలు చేయాలనే ఆలోచనతో ఏవైతే మాట ఇచ్చారో వాటి ప్రకారంగా కౌలు రైతులకు భూ యజమాని ప్రమేయంతో కాకుండా రెవెన్యూ డిపార్ట్మెంట్ అదేవిధంగా వ్యవసాయ డిపార్ట్మెంట్ కలిసి సంయుక్తంగా సర్టిఫికేషన్ చేసి వారికి అన్నదాత సుఖీభవ కూడా వర్తించే విధంగా కార్యక్రమం చేపట్టాలని అన్నారు. దీనికి స్పందిస్తూ మన వ్యవసాయశాఖ మంత్రి శ్రీ కింజరపు అచ్చెంనాయుడు సమాధానంగా అన్నదాత సుఖీభవ 46,80,000 మందికి ఇప్పటి వరకు ఇచ్చామని, ఇది కౌలు రైతులకు కూడా ఇవ్వడానికి ఈ ఖరీఫ్ సీజన్ లో నిధులు విడుదల చేస్తున్నామని, ఎవరైతే ఖరీఫ్ లో వ్యవసాయం చేస్తారో, ఏ రైతు కౌలు రైతుకి భూమి లీజుకి ఇస్తారో, సిసిఎస్ కార్డులు ఫస్ట్ విడతలో అందచేయడం జరుగుతుందని తెలిపారు. కాబట్టి, ఇది కేంద్ర ప్రభుత్వం ఇవ్వకపోయినా సరే, రేపు సెకండ్ ఫేస్ లో సపరేట్ గా 320 కోట్ల రూపాయలు ఎక్స్క్లూజివ్ గా ఏదైతే సిసిఆర్సీ కార్డులు కౌలు రైతులకి ఇస్తున్నామో, వారికి కూడా అన్నదాత సుఖీభవ ఇస్తామని అన్నారు. శాసనసభలో అడిగిన వెంటనే స్పందించిన వ్యవసాయశాఖ మంత్రి కింజరపు అచ్చెంనాయుడు కి ప్రభుత్వానికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ఎమ్మెల్యే కొణతాల అన్నారు.

## కూటమి ప్రభుత్వంలో సూపర్ సిక్స్ పథకాలు భేష్



**మునగపాక, సెప్టెంబర్ 28, మేజర్‌న్యూస్:** మండల తెలుగుదేశం పార్టీ ఆఫీసులో నాగవరం, మల్లవరం, కుంచువానిపాలెం, అప్పికొండవాని పాలెం,గొల్లల పాలెం,పంచాయతీ ల సమీక్షా సమావేశం ఆదివారం జరిగింది ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు పెంటకోట విజయ్ మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్త కూటమి ధర్మాన్ని పాటిస్తూ కష్టపడి పని చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కర్రీ సాయికృష్ణ మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ సంబంధించి సచివాలయంలో వర్క్ ఫ్రం హెూం కు సంబంధించి దరఖాస్తులు సచివాలయంలో నమోదు చేసుకోవాల్సిందిగా కోరారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను ప్రజలలోనికి విరివిగా తీసుకువెళ్లాలని కోరారు,ఈ కార్యక్రమంలోక్లస్టర్ ఇంచార్జ్ కాంద్రేగుల శంకర్ పాలిపిని అప్పారావు ఎందల రమణ బాబు మద్దాల కృష్ణ, పాలిపిని అప్పారావు, పాలిపిని అప్పలరాజు, అప్పికొండ కన్నయ్య, కర్ణం రామారావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు

## భారీ అన్న సమారాధన కార్యక్రమం



**అచ్చుతాపురం, సెప్టెంబర్ 28, మేజర్‌న్యూస్:** మండలంలో దుప్పు తూరు గ్రామంలో దసరా సందర్భంగా ఏర్పాటుచేసిన శ్రీ కనకదుర్గ అమ్మవారి ఉత్సవాలు దగ్గర ఆదివారం గ్రామ ప్రజలు ఆర్థిక సహాయముతో సుమారుగా 2000 మందికి అన్న సంబరాధన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ దేశం శెట్టి రమణ ప్రగడ జూనియర్ నాగేశ్వరరావు, దేశం శెట్టి ఎల్లయ్య నాయుడు దేశం శెట్టి కాసుబాబు గురు స్వామి నగిరెడ్డి నాగేశ్వరరావు జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు ప్రజల తాతబాబు దేశం శెట్టి ఈశ్వరరావు దేశం శెట్టి కాసుబాబు గురుస్వామి భవానీలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# దేవీ నవరాత్రుల సందర్భంగా నూకాంబిక ఆలయంలో ఎమ్మెల్యే కొణతాల ప్రత్యేక పూజలు



**అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబరు 28, మేజర్‌న్యూస్:** నూకాంబిక అమ్మవారి దేవస్థానం గవరపాలెం అనకాపల్లి దసరా శరన్నవరాత్రి మహోత్సవంలో భాగంగా ఆదివారం అమ్మవారి ఉత్సవమూర్తికి మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ పంచామృత అభిషేకం గావించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ దుర్గామాత శరన్నవరాత్రి మహోత్సవాలు నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో ఘనంగా నిర్వహిస్తున్నామని అందులో భాగంగా పంచామృత అభిషేకం జరగడం ఎంతో విశేషమైన ప్రక్రియ అని కొనియాడుతూ, దుర్గామాత దయవల్ల రాష్ట్రంలో ప్రజలందరూ సుభిక్షంగా ఆయురారోగ్యాలతో ఉండాలని, మంచి పాడిపంటలు పండాలని , పిల్లలు, రాష్ట్రమంతా సుభిక్షంగా ఉండాలని మరియు మన రాష్ట్రం దేశంలో నెంబర్ వన్ రాష్ట్రం గా ఎదగాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ చేస్తున్న కృషికి అమ్మవారు ఎల్లవేళలా అండదండలు ఉండాలని కోరారు. దుర్గామాత శరన్నవ్రత ఉత్సవాలు విజయవాడలో ఎంతో ఘనంగా జరుగుతున్నాయో అదే స్థాయిలో అనకాపల్లిలో నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో దేవాదాయ ధర్మాదాయ అధికారులు మరియు ఆలయ అభివృద్ధి కమిటీ వారి నిర్వహణలో ఘనంగా నిర్వహిస్తున్నారని అన్నారు.

## మల్లవరం నరేంద్రపురం గ్రామాల్లో శ్రీ కనకదుర్గమ్మ సారె ఊరేగింపు



**అచ్చుతాపురం, సెప్టెంబర్ 28, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం అచ్యుతాపురం మండలం మల్లవరం %ఽ% నరేంద్రపురం గ్రామాల్లో దేవీ నవరాత్రులు సందర్భముగా శ్రీశ్రీశ్రీ దుర్గాదేవి అమ్మవారి సారి ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు, అనంతరం అన్నసమారాధన కార్యక్రమానికి మల్లవరం గ్రామానికి 5000/- రూపాయలు మరియు నరేంద్రపురం గ్రామానికి 2000/- రూపాయలు విరాళంగా ఇచ్చిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి పిన్నమరాజు రవీంద్రరాజు,ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రావి నాగలక్ష్మి శోభన్ బాబు,చందగ శ్రీను,కశిరెడ్డి సూరిబాబు,బత్తిన అప్పలరాజు,ప్రగడ శ్రీను, గ్రామం ప్రజలు, భవానీ భక్తులు పాల్గొన్నారు...




## సీసీ కెమెరాల ఏర్పాటుతో నిఘా పటిష్టం



నెల్లిమర్ల, సెప్టెంబర్ 28, మేజర్ న్యూస్ : సీసీ కెమెరాల ఏర్పాటుతో నిఘా పటిష్టంగా ఉంటుందని ఎస్ ఐ బి గణేష్ వెల్లడించాడు. మండలంలోని కొండవెలగాడ ప్రధాన కూడళ్లలో టిడిపి నాయకులు డి అజేయ్ బాబు ఆధ్వర్యంలో ఆదివారం సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు మొయిద సత్యనారాయణ నిధులు సమకూర్చారు. ఎస్ఐ మాట్లాడుతూ గ్రామం విజయనగరం పట్టణానికి దగ్గరలో ఉన్న నేపథ్యంలో కొంతమంది ఆకతాయిలు వస్తున్నట్లు గమనించామని చెప్పారు. సీసీ కెమెరాలతో గ్రామంలో అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేయవచ్చున్నారు.

# ఆయన మాటే వేద వాక్కు

## – ధిక్కరిస్తే ఉద్యోగులకు చుక్కలే – నగర పాలక సంస్థలో ఓ కార్పొరేటర్ హవా




**విజయనగరం కార్పొరేషన్ సెప్టెంబర్ 28: మేజర్ న్యూస్ :** విజయనగరం నగర పాలక సంస్థలో ఆయనొక సీనియర్ కార్పొరేటర్. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఆయన మాటే చెల్లుబాటు. మాట వినని అధికారులను టార్గెట్ చేసి బెదిరించడం, హెచ్చరించడం, ముప్పు తిప్పలు పెట్టడం ఆయన నైజం. ఏసీబీ ట్రాఫ్ చేయిస్తానని బ్లాక్ మెయిల్ చేయడం ఆయనకు అలవాటు. అందుకే ఆయన అంటే అందరికీ హడల్. ఓ మాజీ ఎమ్మెల్యేకి ముఖ్య అనుచరుడిగా వ్యవహరిస్తున్న ఆ కార్పొరేటర్ నగర పాలక సంస్థ కార్యాలయంలో పటిష్టమైన ఇన్ ఫార్మ్ వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారు. అన్ని విభాగాల్లోనూ స్వంత మనుషులు ఉన్నారు. ఏ విభాగంలో ఏమి జరుగుతుందో.. ఏ అధికారిని ఎవరో కలిశారో.. ఎప్పటికప్పుడు తాజా సమాచారం ఆ నాయకుడికి అందుతుంది. చివరికి విలేఖరులపై కూడా నిఘా ఉంచారు. దీన్నిబట్టి ఆ నాయకుడు నగర పాలక సంస్థ కార్యాలయాన్ని ఏస్థాయిలో తన గుప్పిట్లో పెట్టుకున్నాడో అర్థం చేసుకోవచ్చు. మున్సిపల్ ఆఫీసుకు ఆయన వచ్చాడంటే ఆఫీసు అటెండర్ నుంచి సెక్షన్ హెడ్స్ వరకు గడగడలాడాల్సిందే. అందరూ లేచి నిలబడి నమస్కారం చేయాల్సిందే. ఆవిధంగా గౌరవించకపోతే చుక్కలు చూపిస్తారు. దీనికి ప్రధాన కారణం కార్యాలయానికి సంబంధించిన సమాచారం, పాలనాపరమైన వ్యవహారాలు ఎప్పటికప్పుడు ఆయనకు చేరడమే. చిన్నచిన్న లోపాలను ఎత్తిచూపి అధికారులను హెచ్చరించి తనకు అనుకూలంగా మార్చుకుంటారు. ప్రధానంగా జూనియర్ అసిస్టెంట్ స్థాయి ఉద్యోగులు ఆయనకు ఇన్ ఫార్మర్లుగా వ్యవహరిస్తున్నారు. టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్, రెవెన్యూ విభాగాలపై ఆయన మితిమీరిన పెత్తనం చెలాయిస్తున్నారు. ఇటీవల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓ మాజీ మంత్రి తీవ్ర స్థాయిలో హెచ్చరించినా ఆ కార్పొరేటర్ లో ఏమాత్రం మార్పు కనిపించకపోవడం కొసమెరుపు.

**ఎమ్మెల్యే దృష్టి పెట్టకపోతే ఇబ్బందే.. :** నగర పాలక సంస్థలో జరుగుతున్న వ్యవహారాలపై ఎమ్మెల్యే అదితి గజపతిరాజు ఏమాత్రం దృష్టి సారించడం లేదని సాక్షాత్తు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలే గగ్గోలు పెడుతున్నారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వైపు ఆమె కన్నెత్తి చూడటం లేదని వారు వాపోతున్నారు. ఎమ్మెల్యేగా విజయం సాధించిన తర్వాత ఏడాది క్రితం ఒకసారి మాత్రమే ఆఫీసుకు వచ్చారని, ఆ తర్వాత ఇటువైపు రాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా దృష్టి సారించకపోతే ఇబ్బందేనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**ఈ ఊరుకో దండం :** ఈ ఊరుకో దండం... ఇక్కడ నాయకులకో నమస్కారం అంటూ ఏడాది క్రితం ఇక్కడికి బదిలీపై వచ్చిన అధికారులు వాపోతున్నారు. టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ విభాగాలకు చెందిన కొంతమంది అధికారులు బదిలీ ప్రయత్నాల్లో ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే కమిషనర్ నల్లనయ్య కూడా ఇక్కడ పని చేయడానికి అయిష్టంగా ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది.

## కొత్తదనం లేని ఏఎంసీ పాలక వర్గ ప్రమాణ స్వీకారం



**పూసపాటిరేగ, సెప్టెంబర్ 28, మేజర్ న్యూస్ :** పూసపాటిరేగ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారం ఎమ్మెల్యే లోకం నాగ మాధవి ఆధ్వర్యంలో ఆదివారం జరిగింది. కమిటీకి గౌరవ అధ్యక్షురాలుగా వ్యవహరించిన ఎమ్మెల్యే లోకం నాగ మాధవి చైర్మన్ గాయత్రి, ఉపాధ్యక్షురాలు బాసి దుర్గ, మిగిలిన పాలకవర్గ సభ్యులతో కలిసి ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ నియోజకవర్గంలో మార్కెట్ కమిటీని అన్ని విధాల అభివృద్ధి జరిగే విధంగా తను వంతు కృషి చేయనున్నట్లు ఈ సందర్భంగా పాలకవర్గ సభ్యులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ముందుగా తెమ్మీ చైర్మన్ ను సన్మానించేందుకు కూటమికి చెందిన తెదేపా, జనసేన నాయకులు పోటీ పడ్డారు. సభను సజావుగా నడిపించడంలో కూటమి నాయకులు కూడా పూర్తిగా విఫలమయ్యారన్న అసహనో ఆయా పార్టీల నాయకుల్లో వ్యక్తం అయింది. కొత్తగా ప్రమాణ స్వీకారం చేసిన చైర్మన్ గాయత్రి మాత్రం కమిటీ అభివృద్ధి కానీ, ప్రక్షాళనగాని చేసేందుకు తీసుకుంటున్న చర్యలపై ఎటువంటి మాట్లాడకపోవడం గమనార్హం. తెదేపాక చెందిన టిఎన్టియుసి పార్లమెంటు నాయకుడితోపాటు మరి కొంతమంది నాయకులను సభా వేదిక మీదకి పిలవకపోవడంతో అలక భూని పాలకు వర్గాన్ని సన్మానించుకుంటేనే వాని వారు వెను తిరగడం పలు విమర్శలు చోటు చేసుకున్నాయి.

## స్వప్రయోజనాల కోసమే పార్టీ ఫిరాయింపు



**బాడంగి, సెప్టెంబర్ 28 (మేజర్ న్యూస్) :** స్వప్రయోజనాల కోసమే ఇద్దరు ఎంపీటీసీలు పార్టీ ఫిరాయించారని మండల వైకాపా అధ్యక్షులు యామల శివప్రసాద్ అన్నారు ఆదివారం ఆయన స్వగ్రుహంలో విలేఖరులతో మాట్లాడుతూ బాడంగి మండలంలోని గూడుపువలస ఎంపీటీసీ పూడి సింహాచలం వైఎస్సార్సీపీ తరఫున బీఫార్మ్‌పై గెలిచి, పార్టీ ద్వారా ఎన్నో లబ్ధులు పొందినప్పటికీ, తాజాగా కోటమ్మ ప్రభుత్వ ప్రలోభాలకు లోనై పార్టీ మారడం దారుణమని వైఎస్సార్సీపీ మండల నాయకులు విమర్శించారు. ఒక పార్టీ గుర్తు మీద గెలిచి మరొక పార్టీకి మారడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, ఇలాంటి నాయకులకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు.గతంలో కోడూరు ఎంపీటీసీ మరిపి శ్రీదేవి కూడా ఇలాగే వైఎస్సార్సీపీ తరఫున గెలిచి, అనంతరం స్వప్రయోజనాల కోసం పార్టీ మార్చడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని గుర్తు చేశారు. రాబోయే కాలంలో ఇటువంటి రాజకీయ నైతికత లేని నేతలకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని వైఎస్సార్సీపీ మండల నాయకులు అన్నారు.ఈ కార్యక్రమంలో బాడంగి మండల వైఎస్సార్సీపీ అధ్యక్షుడు యామల శివప్రసాద్, నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్ బేతనపల్లి శంకరరావు, ఎంపీపీ ప్రతినిధి తెంటు మధుసూదన్ రావు, బొబ్బిలి నియోజకవర్గ విద్యా విభాగ అధ్యక్షుడు తెంటు తిరుపతిరావు, తోట రాజశేఖర్, పూడి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటన లో అధికారులు శ్రద్ధగా పని చేయాలి

## – ఏర్పాట్లు పై సమీక్షించిన జిల్లా కలెక్టర్ ఎస్.రామ సుందర్ రెడ్డి



**విజయనగరం, సెప్టెంబర్ 28, మేజర్ న్యూస్ :** అక్టోబర్ 1న దత్తిరాజేరు మండలం దత్తి గ్రామం లో పింఛన్ల పంపిణీ కి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు వస్తున్న నేపథ్యం లో అధికారులంతా వారికి కేటాయించిన విధులను శ్రద్ధ తో, ఎటువంటి లోపాలు తలెత్తకుండా పని చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. రామ సుందర్ రెడ్డి తెలిపారు. క్షేత్ర స్థాయి పరిశీలన అనంతరం ఆదివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. పింఛన్ల పంపిణీ , పింఛనర్లతో ముఖా ముఖి , ప్రజా వేదిక, పార్టీ సమావేశం వంటి కార్యక్రమాలు ఉంటాయని, ప్రజా వేదిక వద్ద దత్తి గ్రామానికి చెందిన ప్రజలే హాజరవుతారని తెలిపారు. ముఖ్యమంత్రి నాలుగు గృహాల వద్ద కు వెళ్లి నలుగురు కి పింఛన్ పంపిణీ చేస్తారని, ఆ గృహాల వద్ద విద్యుత్ తనిఖీలు నిర్వహించాలని విద్యుత్ అధికారులకు ఆదేశించారు. మంచి కండిషన్ లో ఉన్న అంబులెన్సు లను ఏర్పాటు చేయాలనీ, అత్యవసరమగు మందుల తో పాటు హృద్రోగ నిపుణులు, ఆక్సిజన్, ఓ పోజిటివ్ రక్తం, అత్యవసర మందులతో సిద్ధంగా ఉండాలని డిఎంహెచ్ఓకు సూచించారు. తాగు నీటి సరఫరా ప్లాస్టిక్ రహితంగా ఏర్పాటు చేయాలనీ ఆర్.డబ్ల్యు.ఎస్ అధికారులకు, ఆహారం ఏర్పాటు చేయాలనీ పౌర సరఫరాల అధికారి, జిల్లా మనేజర్‌కు ఆదేశించారు. ముఖ్యమంత్రి పాల్గొనే ప్రతి చోటా హైస్పీడ్ ఇంటర్నెట్ ఏర్పాటు చేయాలనీ ఎన్.ఐ.సి అధికారులకు ఆదేశించారు. బందోబస్త్, సెక్యూరిటీ , రోప్ పార్టీ, పార్కింగ్ తదితర ఏర్పాట్లన్నీ పోలీస్ వారు జాగ్రత్తగా చూసుకోవాలని తెలిపారు. వన్ పాయింట్ కాంటాక్ట్ పర్సన్ గా సి.పి.ఓ బాలాజీ వ్యవహరిస్తారని, ముఖ్యమంత్రి గారికి అవసరమగు జిల్లా కు సంబంధించిన నోట్స్ ను సిద్ధం చేయడమే కాకుండా జిల్లా కలెక్టర్ వారికి ఎప్పటికప్పుడు అడిగిన సమాచారాన్ని అందజేయాలని సి.పి.ఓ బాలాజీకి ఆదేశించారు. ఈ సమావేశం లో సంయుక్త కలెక్టర్ సేదు మాధవన్, డి.ఆర్.ఓ శ్రీనివాస మూర్తి, ఆర్.డి.ఓ లు, వేదికల ఇంచార్ అధికారులు, ముఖ్యమంత్రి పర్యటన లో డ్యూటీ వేసిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


# నేడు ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదిక

**: జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వెల్లడి**



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 28, మేజర్‌న్యూస్:** నేడు సోమవారం ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక జిల్లా పరిషత్ లో నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఒక ప్రకటనలో ఆదివారం వెల్లడించారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అర్జీ దారుల అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం గూర్చి తెలుసుకోవాలంటే 1100 (డబల్ వన్ డబల్ జీరో)కి నేరుగా కాల్ చేయవచ్చని వివరించారు. అర్జీదారులు గమనించి నేడు నిర్వహించే ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# జిల్లా సమస్యలపై సీఎంతో ఎమ్మెల్యే గొండు శంకర్



శ్రీకాకుళం సెప్టెంబర్ 28 మేజర్ న్యూస్ : శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అమరావతిలో మర్యాదపూర్వకంగా కలిసి జిల్లాలోని పలు కీలక సమస్యలపై వినతిపత్రాన్ని సమర్పించారు. కోడి రామ్మూర్తి స్టేడియం అభివృద్ధి: గత కొన్నేళ్లుగా చారిత్రక ప్రసిద్ధి గాంచిన శ్రీకాకుళం జిల్లా కేంద్రంలోని కోడి రామ్మూర్తి స్టేడియం అభివృద్ధి పనులను వేగవంతం చేసేందుకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే శంకర్ ముఖ్యమంత్రిని కోరారు.

### అముదాలవలస – పాలకొండ రహదారి నిర్మాణం

ఆముదాలవలస రైల్వే స్టేషన్ నుంచి పాలకొండ రోడ్డు వరకు రహదారి పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రహదారి పనులకు తక్షణమే నిధులు మంజూరు చేసి, నిర్మాణం చేపడితే ప్రయాణికుల కష్టాలు తీరుతాయని విజ్ఞప్తి చేశారు.

### కళింగపట్నం ప్యాసింజర్ జెట్టీ నిర్మాణం

కళింగపట్నం ప్యాసింజర్ జెట్టీ నిర్మాణానికి సంబంధించి గత ప్రభుత్వం జాప్యం చేయడం వల్ల పనులు నిలిచిపోయాయని, ఈ విషయంలో గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహించిందని ఆయన తెలిపారు. ఈ జెట్టీ నిర్మాణానికి సంబంధించి కేంద్ర మత్స్య శాఖ మంత్రిని గతంలో కలిసినప్పుడు, రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం పొందిన తర్వాతే కేంద్రం నిధులు మంజూరు చేస్తుందని తెలియజేశారని పేర్కొన్నారు. అందువల్ల, జెట్టీ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించి, రాష్ట్ర ప్రభుత్వ ఆమోదం లభించే విధంగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిని కోరారు. ముఖ్యమంత్రి సానుకూల స్పందన: ఎమ్మెల్యే శంకర్ సమర్పించిన ఈ మూడు ప్రధాన సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారని, ఈ సమస్యలు త్వరలోనే పరిష్కారమవుతాయని ఎమ్మెల్యే గొండు శంకర్ అనంతరం మీడియాకు తెలిపారు.


# ద్విచక్ర వాహనం ఢీకొని ఒకరి మృతి..



**నరసన్నపేట, సెప్టెంబర్ 28, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం గాతలవలస గ్రామానికి చెందిన బమ్మిడి దామోదరరావు, నరసన్నపేటలో ఒక ప్రైవేటు హెూటల్ లో సెక్యూరిటీ గార్డ్ గా పని చేస్తున్నాడు. శనివారం సాయంత్రం డ్యూటీ ముగించుకొని స్వగ్రామానికి వెళ్లేందుకు జాతీయ రహదారిని దాటుతుండగా శ్రీకాకుళం నుండి టెక్కలి వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనం వేగవంతంగా ఢీకొనడంతో ప్రమాదం జరిగి తలకి, శరీరానికి బలమైన గాయాలయ్యాయి. వెంటనే నరసన్నపేట ప్రభుత్వ సామాజిక ఆసుపత్రికి 108 అంబులెన్స్ ద్వారా తరలించారు. నరసన్నపేట ప్రభుత్వాసుపత్రిలో ప్రధమ చికిత్స అందించి మెరుగైన చికిత్స కోసం శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అదే రోజు రాత్రి 9 గంటల 53 నిమిషాల సమయంలో దామోదరరావు మరణించాడు. ఈ మేరకు భార్య వీరమ్మ నరసన్నపేట పోలీసులకు ఫిర్యాదు చేయగా ఎస్ ఐ, సి హెచ్ .దుర్గాప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు. దామోదరావు కి బార్య వీరమ్మ, ముగ్గురు కుమార్తెలు ఉన్నట్లు, అందరికీ వివాహం అయినట్లు తెలియచేశారు,

# మొదటి విడతగా 50 లక్షలు మంజూరు చేయించిన ఎమ్మెల్యే ఎంజీఆర్

**పాతపట్నం, సెప్టెంబర్ 28, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలోని పలు దేవాలయాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని దేవాదాయ శాఖ మంత్రి కి వినతిపత్రం ఇచ్చిన ఎమ్మెల్యే ఎంజీఆర్. రౌతు లక్ష్మీపురం శ్రీ సీతారామాలయం కు శ్రీవాణి ట్రస్టు ద్వారా 18 లక్షలు రూపాయలకు ప్రతిపాదనలు. ఎమ్మెల్యే విజ్ఞప్తి మేరకు సానుకూలంగా స్పందించి త్వరలోనే నిధులు మంజూరు చేస్తామన్న దేవాదాయ శాఖ మంత్రివర్యులు ఉత్కలాంధ్రుల ఆరాధ్య దైవం పాతపట్టణం గ్రామ దేవత శ్రీ నీలమణి దుర్గ అమ్మవారి దేవస్థానం అభివృద్ధికి గాను మొదటి విడతగా 50 లక్షల రూపాయలను మంజూరు చేయించిన పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు, మామిడి గోవిందరావు,అలాగే పాతపట్నం నియోజకవర్గంలోని పలు దేవాలయాల నిర్మాణానికి,అభివృద్ధికి నిధులను మంజూరు చేయించాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు ఎమ్మెల్యే గారు వినతిపై సానుకూలంగా స్పందించిన మంత్రివర్యులు త్వరలోనే నిధులు మంజూరు చేసేందుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు..






# యస్ ఓ పై చర్యలకు తాత్సరమెందుకు?

**- బియ్యం తో పట్టుబడిన యస్ ఓ కు కూటమి పార్టీ అగ్రనేత అండ**

**- ఎట్టకేలకు చర్యలు కోసం సమగ్ర శిక్ష ఎపిసి కి తహసీల్దార్ సిఫార్స్**



**కొత్తూరు, సెప్టెంబర్ 28, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలం వసప కాస్తూరిభాగాంధీ విద్యాలయం (కేజీబివి)పాఠశాల పై ఈ నెల 25 న కొత్తూరు తహసీల్దార్ కోప్పల బాలకృష్ణ ఆకస్మిక తనికీ చేయగా 46 పేకట్లు పిల్లలు బియ్యం , స్టాక్ రిజిస్టర్ లో నమోదు కంటె అధికం గా ఉన్నాయని వాటి పట్టుకొని సీజ్

చేసినట్లు పత్రికలకు వెల్లడించారు. చర్యలు కోసం సమగ్ర శిక్ష ఎపిసి సిఫార్ చేస్తానని పత్రికా ముఖంగా వెల్లడించి, ఆరు రోజులు తర్వాత చర్యలు కోసం ఎపిసి నివేదిక పంపించారు. ఆ నివేదిక కూడ పాము చనిపోక కర్ర విరగకుండా అన్న చందంగా నివేదిక ఉండడం గమనార్హం. అయితే కేజీబివి ఎకౌంటెంట్ మాత్రం తహసీల్దార్ కు ఉన్నదిఉన్నట్లు స్టేట్మెంట్ ఇచ్చినట్లు తెలిసింది. ఆవేళ జరిగిన సంఘటన కు మొదటి తప్పుగా భావించి మన్నించాలని తహసీల్దార్ కు వ్రాతపూర్వకం గా ఇచ్చినట్లు విశ్వాసనీయ వర్గాల ద్వారా తెలిసింది. ఈ సంజాయితీ లెటర్ పరిశీలిస్తే పరోక్షంగా తప్పు చేసినట్లు తెలుస్తుంది. పిల్లలు బియ్యం భారీ ఎత్తున తహసీల్దార్ తనికీ లో వెళ్ళడైనా చర్యలు తీసుకోడానికి అధికార్లు మీనమేషాలు ఎందుకు లెక్కిస్తున్నారో అర్ధం కావడం లేదు. ఇది ఇలా ఉండగా పేద బడుగు వర్గాల ప్రజానీకానికి న్యాయం గా నీతివంతమైన పాలన అందిస్తామని బల్ల గుద్ది కూటమి నాయకులు చెబుతున్నారు. అదే కూటమి పార్టీకి చెందిన అగ్ర నేత స్పెషల్ ఆఫీసర్ పై చర్యలు తీసుకోకుండా అడ్డుకొంటున్నట్లు విమర్శలు విన్పిస్తున్నాయి. ఇందులోని భాగమే చర్యలు తీసుకోకుండా ఆ కూటమి అగ్రనేత సుదర్శన చక్రం వేసి అడ్డుకొంటున్నారని విమర్శలు విన్పిస్తున్నాయి ఇలా జరిగితే కస్తూరిభా గాంధీ విద్యాలయంలో చదువుకొంటున్న విద్యార్థినులకు ప్రభుత్వం అమలు చేస్తున్న మెనూ సక్రమంగా అమలు జరిగినే అన్న అనుమానాలు సర్వత్రా వ్యక్తమౌతు న్నాయి.

# మెళియాపుట్టిలో డాగ్ స్క్వాడ్తో తనిఖీలు



**మెళియాపుట్టి, సెప్టెంబర్ 28, మేజర్‌న్యూస్:** మెళియాపుట్టి మండలంలోని మెళియాపుట్టి,చాపర, జాడుపల్లి గ్రామాలలో ఎస్సై పి. రమేష్ బాబు ఆధ్వర్యంలో ఆదివారం పోలీసులు డాగ్ స్క్వాడ్తో విస్తృత తనిఖీలను పలు షాపుల్లో నిర్వహించారు. జిల్లా ఎస్పీ మహేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. గంజాయి, గుట్కామత్తు పదార్థాలను గుర్తించేందుకు ఈ సోదాలు చేపట్టారు. మాదకద్రవ్యాలు సేవించిన, రవాణా చేసిన సమాచారమివ్వాలని పోలీసులు చెప్పారు. నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని ఎస్సై రమేష్ బాబు హెచ్చరించారు.

# మహారాణి పేట పోలీస్ స్టేషన్ ను సీపీ ఆకస్మిక తనిఖీలు..

●పోలీస్ స్టేషన్ల పనితీరును పరిశీలించిన సిపి
● ఫిర్యాదులను పారదర్శకంగా విచారణ చేసి పరిష్కరించాలని సూచన
●స్టేషన్ చుట్టుపక్కల శుభ్రం గా ఉండాలని సూచన
● సిపి ఆకస్మిక తనిఖీలతో హడలెత్తుతున్న పోలీసులు
●ముందస్తు సమాచారం తెలియకపోవడం తో అధికారుల్లో టెన్షన్





(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

నగరంలో పోలీస్ స్టేషన్ల పనితీరును తెలుసుకునేందుకు అడిషనల్ డి.జి.పి, కమీషనర్ ఆఫ్ పోలీస్ అండ్ అడిషనల్ జిల్లా మేజిస్ట్రేట్ డాక్టర్.శంఖబ్రత బాగ్చీ చేపడుతున్న ఆకస్మిక తనిఖీలతో పోలీసుల హడలెత్తిపోతున్నారు. ఎవరికి ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని ఆందోళన చెందుతున్నారు. విశాఖకు వచ్చినప్పటి నుంచి ఆయన విధి నిర్వహణలో క్రమశిక్షణను పాటిస్తూ నిబద్ధతతో పని చేస్తూ పోలీసు శాఖ గౌరవాన్ని పెంచే విధంగా వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలోనే ఆదివారం నాడు విశాఖ నగరంలో గల మహారాణి పేట పోలీస్ స్టేషన్ ను ఆయన సందర్శించారు. ఆయా స్టేషన్ ల కు వస్తున్న ఫిర్యాదుదారులతో సిబ్బంది ప్రవర్తిస్తున్న తీరు, ఫిర్యాదులను పరిష్కరిస్తున్న విధానం క్షుణ్ణముగా తెలుసుకుని, ఫిర్యాదుదారుల సమస్యలను పారదర్శకముగా విచారణ చేసి త్వరితగతిన పరిష్కారించాలని తెలిపారు.సువిశాల ప్రాంగణంలో గల స్టేషన్ మొత్తం నిశితంగా పరిశీలించారు. స్టేషన్ మొత్తం ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, క్రైమ్ పోలీస్ స్టేషన్ అవరణలో గల సీజ్ చేయబడిన, వినియోగం లో లేని వాహనాలను పాడవకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అధికారులు, సిబ్బందితో వారి విధులు నిర్వహిస్తున్న తీరు పరిశీలించి పలు సూచనలు చేశారు.ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సందర్శించి స్టేషన్ నందు, సిబ్బంది స్విప్ట్, జనరల్ డైరీ, స్టేషన్ అధికారులు, సిబ్బంది పని తీరు సమీక్షనతో పాటుగా ఇతర అంశాలను తనిఖీ చేశారు. స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ రద్దీ ఉన్న ప్రాంతాలపై ఎక్కువ దృష్టి సారించాలనీ, రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖానికి తీసుకోవలసిన చర్యలపై చర్చించి, తగు చర్యలను ప్రారంభించుటకు నిర్ణయం తీసుకున్నారు.స్టేషన్ పరిధిలలో పోలీసింగ్ కనబడేలా చర్యలు తీసుకోవాలన్నారు. బీచ్ శాండ్ పెట్రోలింగ్ ద్వారా తీర ప్రాంతంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని తెలిపారు.రౌడీ షీటర్స్, సస్పెక్ట్ షీటర్స్ యొక్క ప్రతి కదలిక ఎల్లవేళలా పరిశీలించాలని, గంజాయి రవాణాదారులను అరెస్టు చేయాలని, స్టేషన్ల పరిధిలో ఒక్క గంజాయి పెడ్లర్ కూడా ఉండరాదని స్పష్టమైన అదేశాలు జారీ చేశారు, విధులలో ఎటువంటి అధికార దుర్వినియోగానికి పాల్పడినా కఠిన చర్యలు తీసుకోబడతాయనీ కావునా ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని ఈ సందర్భముగా తెలియజేశారు.

# శ్రీ మహా చండీ దేవి అలంకారంలో శ్రీదుర్గాలమ్మ



**విశాఖపట్నం, సెప్టెంబర్ 28, మేజర్‌న్యూస్:** దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా పూర్ణామార్కెట్ సమీపంలోని శ్రీ దుర్గాలమ్మ అమ్మవారు ఆదివారం శ్రీ మహా చండీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉదయం నుండి శ్రీ దుర్గాలమ భక్తులు పెద్ద సంఖ్యలో దేవస్థానంకు విచ్చేసి పూజల్లో పాల్గొన్నారు.భవానీ మాలలు ధరించిన భక్తులు శ్రీ అమ్మవారిని దర్శించుకుని విశేష పూజల్లో పాల్గొన్నారు. ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పైలా శేఖర్ బాబు పర్యవేక్షణలో శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. అక్టోబర్ 2 విజయదశమి పర్వదినం సందర్భంగా భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని దేవస్థానం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది.

# దుర్గాదేవి అమ్మవారి సారే...

## కన్నుల పండగగా ఊరేగింపు



**ఆనందపురం, సెప్టెంబర్ 28, మేజర్‌న్యూస్:** దుర్గాదేవి నవరాత్రుల్లో భాగంగా ఆనందపురం మండలం బంటుపల్లి వారి గ్రామపంచాయతీ అయ్యప్ప స్వామి సేవ పీఠం వద్ద దుర్గాదేవి అమ్మవారు భవానీ మాల ధారణ తీసుకున్న భక్తులు అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పీఠం వద్ద నుంచి స్థానిక రామాలయం , భక్తి పాటలు, వాయిద్యాలతో భక్తి శ్రద్ధలతో అమ్మవారికి సారి కార్యక్రమం నిర్వహించారు. భవాని భక్తులు ఈ కార్యక్రమానికి నలుమూలల నుంచి హాజరై అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక అలంకరణతో చీరసారే కానుకలు అందించారు. ఈ సందర్భంగా గురుభవానిలు శ్రీనివాసు పాపారావు మాట్లాడుతూ నవరాత్రుల్లో అమ్మవారికి ఈ కార్యక్రమం నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని ప్రతి ఏడాది ఇలా నిర్వహించడం జరుగుతుందని భక్తిశ్రద్ధలతో పండగ వాతావరణం లాగా కార్యక్రమం నిర్వహించబడుతుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బంటుపల్లి శ్రీనివాసరావు, భవాని భక్తులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ బుక్ ఈజ్ గుడ్ బుక్...

## - రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు వి ఖాదర్ బాషా



**మర్రిపాలెం, సెప్టెంబర్ 28, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 53 వ వార్డు కార్పొరేటర్ బర్కత్ అలి ఆధ్వర్యంలో ఆదివారం మర్రిపాలెం వైసీపీ కార్యాలయం లో డిజిటల్ బుక్ ఈజ్ గుడ్ బుక్ ను లాంచనంగా విడుదల చేశారు. కార్యక్రమం లో వైసీపీ మైనార్టీ సెల్ అధ్యక్షులు వి ఖాదర్ బాషా ముఖ్య అతిధిగా పాల్గొని డిజిటల్ బుక్ ఈజ్ గుడ్ బుక్ ను విడుదల చెశారు. ఈ సందర్బంగా ఖాదర్ బాషా మాట్లాడుతు రాష్ట్రం లో జరుగుతున్న కూటమి ప్రభుత్వం యొక్క అన్యాయలను నిరసిస్తూ ప్రశ్నిస్తున్న వైసీపీ కార్యకర్తలను, అలాగే సామాజిక సామాజిక కార్యకర్తలకు అండగా వైసీపీ అధినేత వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతిఒక్కరికి అండగా వుంటమాని హామీ ఇచ్చారాని తెలిపారు. ఏదైతే రాష్ట్రం లో రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారో దానికి పూర్తి వ్యతిరేకంగా గుడ్ బుక్ ఉండనుందని, అన్యాయం జరిగిన వారికి అండగా ఉండబోతోందని ఖాదర్ బాషా పేర్కొన్నారు. ముఖ్యంగా మైనార్టీ సోదరులు ప్రజల కోసం పోరాడుతున్న ప్రతీ ఒక్క కార్యకర్తకి మేము అండగా ఉన్నామని, పార్టీ మీ పోరాటాన్ని గుర్తిస్తుందని ఆయన ఈ సందర్బంగా అన్నారు. ఈ కార్యక్రమం లో జోనల్ ప్రెసిడెంట్ అబ్దుల్ బసిరుద్దీన్, ప్రధాన కార్యదర్శి హాసన్, మైనార్టీ నాయకులు ఐ హెచ్ ఫరూకి, 73 వ వార్డు అధ్యక్షులు షాకత్ అలి, 39 వ వార్డు అధ్యక్షులు ముజీబ్ ఖాన్, సౌత్ మైనార్టీ అధ్యక్షులు బాబ్జి, తూర్పు మైనారిటీ అధ్యక్షులు ఎం డి మకబూల్, సీనియర్ నాయకులు అన్సార్ వలి, ఇబ్రహీం, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ తూర్పు డాక్టర్స్ వింగ్ అధ్యక్షులుగా డా. ఆర్ఎస్ నాయుడు



**ఆరిలోవ, సెప్టెంబర్ 28, మేజర్‌న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్సీపి జాతీయ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు విశాఖ తూర్పు నియోజకవర్గం లో పార్టీ అనుబంధ విభాగాల పదవులలో ఆరిలోవ ప్రాంతానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్. రాపేటి సన్యాసినాయుడు కి విశాఖ తూర్పు డాక్టర్స్ వింగ్ అధ్యక్షులుగా నియమించారు. ఆయన పేదలకు ఎన్నో ఏళ్లగా వైద్యం చేస్తూ అందరు ఆధార అభిమానుల పొందుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి సీనియర్ నాయకులు గా పనిచేస్తూ పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడుతున్న రాపేటి సన్యాసినాయుడు కి విశాఖ తూర్పు డాక్టర్స్ వింగ్ అధ్యక్షులుగా నియమించినందుకు నాయకులు, అభిమానులు హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఇటువంటి పదవులు మరెన్నో పొందాలని పలువురు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆర్ఎస్ నాయుడు మాట్లాడుతూ పార్టీ కోసం నేను చేసిన సేవలను అధిష్టానం గుర్తించి ఎంతటి మంచి పదవిని అప్పగించినందుకు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి రుణపడి ఉంటానని అన్నారు. పార్టీ బలోపేతం కోసం కష్టపడి. అందరినీ కలుపుకుంటూ పార్టీ అభివృద్ధికి తోర్పడతానని పేర్కొన్నారు. తనకు ఈ పదవి రావడానికి కృషిచేసిన జిల్లా, నగర నాయకులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# హనుమంతువాకలో రోడ్డు ప్రమాదం వ్యక్తి మృతి



**ఆరిలోవ, సెప్టెంబర్ 28, మేజర్‌న్యూస్:** హనుమంతువాక నుండి డైరీ ఫాం వెళ్ళే జాతియ రహదారిలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందిన చద ఘటన చోటుచేసుకుంది. దీనికి సంబంధించి దీనికి ఆరిలోవ ఎస్సై శంకర్ యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం అర్ధరాత్రి హనుమంతు వాక జంక్షన్ దాటిన తర్వాత బస్టాప్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో పెదరుషికొండ కు చెందిన అంబటి చైతన్య(29) డివైడర్ను ఢీకొట్టడంతో మృతి చెందినట్లు పేర్కొన్నారు. చైతన్య అతని స్నేహితుడు మధు తో కలిసి బైక్ పై కైలాసపురం లో ఉంటున్న బంధువులు ఇంటికి వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగిందన్నారు. చైతన్య ప్రాణాల కోల్పోగా మధు స్వల్ప గాయాలతో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని పేర్కొన్నారు. సీఐ మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో ఎస్ఐ శంకర్ యాదవ్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ఏనుగులపాలెంలో భారీ అన్నసంతర్పణ కార్యక్రమం



**పద్మనాభం, సెప్టెంబర్ 28, మేజర్‌న్యూస్:** మండలంలోని పాండ్రంగి పంచాయతీ మధుర గ్రామమైన ఏనుగులపాలెంలో ఆదివారం భారీ ఎత్తున అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించినట్లు ఆ గ్రామ దుర్గాదేవి ఉత్సవ కమిటీ సభ్యులు తెలియజేశారు. గ్రామ పెద్దల సమక్షంలో ముందుగానే నిర్ణయించిన సెప్టెంబర్ 28వ తారీకు న ఈ అన్నసంతర్పణకు ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. దుర్గాదేవి అమ్మవారు మండపంలో ఉదయం నుంచి విశేష పూజలు, ప్రత్యేక పూజలు, కుంకుమ పూజలు నిర్వహించి అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుంచి అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ అన్న సంతర్పణ కార్యక్రమానికి దాతలు, స్థానిక గ్రామస్తులు ఇతరుల సహాయ సహకారాలతో నిర్వహించినట్లు దుర్గాదేవి ఉత్సవ కమిటీ తెలియజేశారు. సుమారు 1500 మంది భక్తులకు ప్రసాదం అందించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దుర్గాదేవి ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక గ్రామ పెద్దలు, నాయకులు,యువత తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ ముమ్మన



**పెందుర్తి, సెప్టెంబర్ 28, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 95వ వార్డు చీమలాపల్లి నియర్ ఎంఈఎస్ లే అవుట్లో జీవీఎంసీ నిధులు సుమారుగా 39.30 లక్షలు రూపాయలుతో నూతనంగా జరుగుతున్న సిమెంట్ రోడ్డు పనులను శనివారం నాడు పరిశీలించిన పెందుర్తి బిజెపి నాయకులు,స్థానిక జీవీఎంసీ 95వ వార్డు కార్పొరేటర్ శ్రీ ముమ్మన దేముడు గారు,ఈ సందర్భంగా కార్పొరేటర్ ముమ్మన మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బంది లేకుండా,నాణ్యతా ప్రమాణాలు పాటించి పనులు వేగవంతం చెయ్యాలని,వాటరింగ్ తప్పనిసరని,కాంట్రాక్టరుకు సూచించారు,రోడ్డు సమస్యను పరిష్కరించి నందుకు స్థానిక కోలని ప్రజలు కార్పొరేటర్ ముమ్మన దేముడు గారికి కృతజ్ఞతలు తెలియజేశారు,కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ భద్ర,టిడిపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దుర్గా నవరాత్రులలో మహా అన్నదానం

### - టిడిపి ఇంచార్జ్ బుడుమూరి గోవింద్



**ఆరిలోవ, సెప్టెంబర్ 28, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 9,12 వార్డు లో దసరా దేవి నవరాత్రులు సందర్భంగా ప్రశాంతి నగర్, సింహగిరి కాలనీలో అమ్మవారిని దర్శించుకున్న 9వ వార్డ్ ఇంచార్జ్ బుడుమూరి గోవింద్, 12వ వార్డు ఇంచార్జ్ ఒమ్మి అప్పలరాజు. అనంతరం భక్తులకు అన్నప్రాశాదాన్ని అందించారు.. ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు ఒమ్మి రాజు, మోహన్ ,శ్రీను, లీల, చాగంటి లక్ష్మి, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# ఆక్రమణంలో రోడ్డు వైండింగ్ ప్రాంతాలు పట్టించుకోని అధికారులు

**● కమిషనర్ స్పందించాలి సహకరించిన వారిని సస్పెండ్ చేయాలి అక్రమాలను అడ్డుకోవాలి**





**గోపాలపట్నం, సెప్టెంబర్ 28, మేజర్‌న్యూస్:** రోడ్డు వైనింగ్ ఆక్రమిస్తుంది నిర్మిస్తున్న నిర్మాణాలు పై చర్యలు తీసుకోవాలని స్థానికులు ప్రజా సంఘాల డిమాండ్ చేస్తున్నారు యదేచ్ఛగా నియమ నిబంధనకు విరుద్ధంగా బిఆర్టిసి రోడ్డు వైండింగ్ ప్రాంతాలను ఆక్రమిస్తూ బహులంతస్తులు నిర్మాణాల్లో చేపడుతున్న సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి బిఆర్టిసి రోడ్ ఇరుప్రక్కల 25 అడుగుల రోడ్డు వైండింగ్లో ఎటువంటి గిఫ్ట్ డిడ్ చేయకుండా కమర్షియల్ నిర్మాణాలను లాడ్జిలు వాణిజ్య సముదాయాలు నిర్మిస్తూ అధికారులకు సవాలు విసురుతూ అక్రమ నిర్మాణాలు నిర్మిస్తున్నారు జీవీఎంసీ జోన్8 పరిధిలోగల 90,91వ వార్డు ప్రాంతంలో బిఆర్టిసి రోడ్డుకు ఏర్పాటు చేసిన మిగిలిన 25 అడుగుల రోడ్డు వైండింగ్ను ఆక్రమిస్తూ బహులంతస్తులు లాడ్జిలు వాణిజ్య సముదాయాలు నిర్మిస్తున్నారు వీటిపై సంబంధిత పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు స్పందించకపోవడం గమనార్హం 25 అడుగుల రోడ్లో గిఫ్ట్ డీడ్ చేయకుండా నిర్మిస్తే ఆ నిర్మాణానికి అప్రూవల్ చేసిన అధికారులు యొక్క పరిజ్ఞానం చూసి స్థానికులు ఆశ్చర్యానికి గురవుతున్నారు ప్లాన్ లో ఉన్న స్క్వేర్ మీటర్స్ కన్నా అధికముగా నిర్మాణం చేసుకుంటూ ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొడుతూ నిర్మాణం చేపట్టినప్పటికీ ప్లానింగ్ అధికారులు నిమ్మకు నీరెటువంటి వ్యవహరించిన పట్ల స్థానికులు అధికారులపై మండిపడుతున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు బిఆర్టిసి నియమ నిబంధనలకు 25 అడుగుల రోడ్డు వైనింగ్ విరుద్ధంగా జరుగుతూ గిఫ్ట్ డేట్ లేకుండా ఆక్రమించి నిర్మాణం చేపడుతున్న నిర్మాణదారులపై చట్టపరిమల చర్యలు తీసుకుని సహకరించిన సంబంధిత అధికారులను జోన్ 2లో బాధ్యతారహత్యంగా విధులు నిర్వహించిన వారిని సస్పెండ్ చేసినట్లు జోన్8లో నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్న వారిపై సస్పెండ్ చేసి రోడ్డు వైండింగ్ ఆక్రమించిన ప్రాంతం జీవీఎంసీ వారు స్వాధీనపరుచుకోవాలని స్థానిక ప్రజలు కమిషనర్ను డిమాండ్.

# టూరిజం ఎక్స్ లేన్స్ అవార్డు విజేతల ప్రకటన

**విశాఖ సిటీ, సెప్టెంబరు 28, మేజర్‌న్యూస్:** ప్రపంచ పర్యాటక దినోత్సవ సందర్భంగా విజయవాడ లో రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్ర పర్యాటక శాఖ ప్రతిష్టాత్మక టూరిజం ఎక్స్ లేన్సు అవార్డు విజేతలను శనివారం ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి సంస్థ మూడు విభాగాలలో అవార్డులను గెలుచుకుంది. బెస్ట్ యూనిక్ టూరిజం ప్రాజెక్ట్ , కెనోపీ వాక్ ఆన్ వుడెన్ బ్రిడ్జి కాఫీ ట్రైల్ లో సుంకరమెట్ట, బెస్ట్ లొకేషన్ ఫర్ ఫిలిమ్ షూటింగ్ లో కాఫీ ఎస్టేట్స్ అఫ్ ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి సంస్థ అరకు వ్యాలీ, బెస్ట్ కాంప్రహెన్సివ్ డెవలప్మెంట్ అఫ్ టూరిజం ప్రాజెక్ట్ బె స్టార్ గ్రీన్ రిసార్ట్, సూర్యలంక బీచ్ బాపట్ల ఏంపికయ్యాయి. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ చేతుల మీదగా ఎ పి ఎఫ్ డి సి అధికారులు చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ .శ్రీదర్ ప్రిన్సిపల్ , చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ & రీజనల్ మేనేజర్ డా. జ్యోతి తుల్లిమెల్లి, డా.నందిని సలారియా, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, గెమ్మెలి కృష్ణ బాబు,

# డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ ఆవిష్కరించిన అదీప్ రాజ్

**- అందరికీ అందని సంక్షేమం**

**- సూపర్ సిక్స్ సూపర్ హిట్ కాదు అట్టర్ ప్లాప్.. అదీప్ రాజ్**



**పెందుర్తి, సెప్టెంబర్ 28, మేజర్‌న్యూస్:** వైయస్సార్సీపీ కార్యకర్తలపై జరుగుతున్న దాడులపై వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ని ఆదివారం పెందుర్తి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే అన్నం రెడ్డి అదీప్ రాజ్ కార్యాలయంలో ఆవిష్కరించారు.. క్యూఆర్ కోడ్ ఓపెన్ చేసి ఎలా ఫిర్యాదు చేయాలో తెలియపరిచారు అనంతరం కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు అందడం లేదని ఆయన తెలియపరిచారు. సూపర్ సెక్స్ ఇచ్చిన హామీలు సరిగ్గా అమలు కావడం లేదని తెలిపారు తల్లికి వందనం అర్హులందరికీ ఇవ్వలేకపోతున్నారని జగన్మోహన్ రెడ్డి అర్హులందరికీ ఇచ్చారు ఇచ్చారని తెలియపరిచారు రైతు బందు రెండు సంవత్సరాలకి 40000 ఇవ్వాల్సి ఉండగా ఐదు,ఏడు వేలు వరకు ఇచ్చి చేతులు దులిపేసుకున్నారని ఉచిత సిలిండర్లు రెండు సంవత్సరాలలో ఆరు సిలిండర్లో ఇవ్వవలసి ఉండగా ఒక సిలిండర్ ఇచ్చి పథకం పూర్తి అయిపోయిందని,ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు పథకం జాడ లేకుండా పోయింది ప్రతి నెల యువతకు నెలకి మూడు వేల రూపాయలు ఇవ్వాల్సి ఉండగా ఒక్కొక్క వ్యక్తికి నేటికీ 72,000 బాకీ ఉన్నారని తెలియపరిచారు 50 సంవత్సరాల దాటిన ఎస్సీ బీసీ మహిళలకు ఫంక్షన్లో ఇంతవరకు అందలేదని తెలియపరిచారు భర్త చనిపోయిన వారికి భార్యకు వితంతు పెన్షన్ సరిగ్గా అమలు కావడం లేదని తెలిపారు కొత్త ఫంక్షన్ ఇవ్వటం లేదు అని తెలియపరిచారు సూపర్ సిక్స్ సూపర్ హిట్ కాదని అట్టర్ ప్లాప్ అని తెలిపారు అసెంబ్లీలో జరిగిన బాలయ్య వ్యాఖ్యలపై స్పందించిన అదీప్ రాజ్ సినీ నటుడు బాలకృష్ణ చిరంజీవిపై అక్కసు తో అసెంబ్లీలోనే మాట్లాడకూడని పదజాలలు మాట్లాడాడు.సినీ నటుడు బాలకృష్ణ పబ్లిక్ మీటింగ్ ఆడవాళ్ళ కోసం చాలా హీనంగా మాట్లాడాడు ఆడవాళ్లు కనిపిస్తే ముద్దు నే పెట్టాలి కడుపు అయినా చేయాలని అన్నారు. అలాగే జివిఎంసి కార్పొరేటర్లు నగర మేయర్ విహారయాత్ర పై స్పందించారు ఎమ్మెల్యే అదీప్ రాజ్ విశాఖలో చిరు వ్యాపారస్తులు రోడ్లు పడితే రాజస్థాన్ వెళ్లి డాన్సులు చేసి ఎంజాయ్ చేసి వచ్చారు మనకన్నా బాగా అభివృద్ధి చెందిన ప్రదేశానికి వెళ్లి పరిశీలించాలి అలాంటిది జోజిపూర్ వెళ్లి ఏం పరిశీలించారు అని వ్యాఖ్యానించారు ఈ కార్యక్రమంలో పెందుర్తి నియోజకవర్గం రాంపురం కార్యాలయంలో సీనియర్ నాయకులు అనకాపల్లి పార్లమెంట్ సమన్వయకర్త బొడ్డెడ ప్రసాద్ పెందుర్తి మాజీ శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్,నియోజకవర్గ పరిశీలకులు దంతులూరు దిలీప్ కుమార్ సమక్షంలో డిజిటల్ బుక్ క్యూ ఆర్ కోడ్ ఆవిష్కరణలో పాల్గొన్నారు.

## నేడు గాజువాకలోని పలు వార్డులలో నీటి సరఫరాకు అంతరాయం

**గాజువాక, సెప్టెంబర్ 28, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ జోన్ 6 లోని పలు వార్డులలో సోమవారం నీటి సరఫరాకు అంతరాయం కలగనున్నది. గాజువాక పరిధి సుందరయ్యకాలనీ నందు గల 10 ఎం.జి. డి మంచినీటి శుద్ధి కర్మాగారం నకు వచ్చు 1000 యం . యం డయా రా వాటర్ పైప్ లైన్ రైల్వే ట్రాక్ వద్ద అత్యవసర మరమ్మత్తులు, ఇతర చిన్నచిన్న పనులు, సిద్ధార్థ నగర్ 12 యం.ఎల్.డి. నీటి శుద్ధి కర్మాగారం నందు మోటార్లు మరమత్తులు, నాన్ రిటర్న్ వాల్స్ పనులు జరుగుతున్నాయి. అందువలన గాజువాక జోన్ నందు గల వార్డు నెంబర్లు:70, 71,72,73, 74, 76 మరియు 64,65,86,87వ వార్డుల నందు సోమవారం నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడునని జీవిఎంసీ అధికారులు తెలిపారు. ప్రత్యామ్నాయంగా వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తామన్నారు. ప్రజలు తాగునీటికి కలుగు అసౌకర్యానికి చింతిస్తున్నామని మంచినీటి సరఫరా విభాగం జీ.వీ.ఎం.సీకి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.




## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు సమ్మె బాట



**గరుగుబిల్లి, సెప్టెంబర్ 28, మేజర్ న్యూస్ :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేస్తున్న వైద్యులు న్యాయమైన హక్కుల కోసం ఈనెల 26వ తేదీ నుంచి ఆందోళన బాట పట్టారు. ఈ నేపథ్యంలో ఆదివారం అధికారిక వాట్సప్ గ్రూపును బహిష్కరించారు. అదే విధంగా సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఓపీ సేవలు బంద్ కానున్నాయి. ఈనెల 30వ తేదీన జిల్లా కేంద్రాల్లో తమ డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు. అక్టోబర్ 1వ తేదీన జిల్లా కేంద్రం లో నిరసన ర్యాలీ ప్రదర్శనలు జరగ నున్నాయి. అక్టోబర్ మూడవ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న వైద్యాధికారులు విజయవాడలో నిరసన కార్యక్రమంతో పాటు నిరవధిక నిరాహార దీక్షలు చేపట్టనున్నారు. ఈ మేరకు మద్దతుతో పాటు సహకారం అందించాలని వైద్యులు కోరుతున్నారు.

## ముఖ్యమంత్రి దృష్టికి కురుపాం నియోజకవర్గ సమస్యలు



**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 28 (మేజర్ న్యూస్) :** కురుపాం నియోజకవర్గంలోని పలు సమస్యలను ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లారు. అసెంబ్లీ సమావేశాలు చివరి రోజున అమరావతిలో ఉన్న ఎమ్మెల్యే శనివారం ప్రత్యేకంగా ముఖ్యమంత్రిని కలిసి నియోజకవర్గ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందించారు. నియోజకవర్గంలో ప్రధానంగా: 1. నియోజకవర్గంలోని రహదారులకు, వంతెనలకు నిధులు మంజూరు చేయాలని కోరారు. 2. మా కురుపాం నియోజకవర్గంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయాలు నిర్మించాలని కోరినట్లు తెలిపారు. 3. దేవాదాయ శాఖ అర్చకులకు ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ పథకాలు నిలుపుదల చేయడం వలన వారు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు. కావున అర్చకులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు పునరుద్ధరణ చేయాలని కోరారు. 4. నాన్ షెడ్యూల్ ఏరియాలో ఉన్న దుడ్డుఖలు, టి.కె.జమ్ము, పీ.టి.మండ, కొండచిలకం, గుమ్మిడిగూడ పంచాయతీలకు చెందిన పలు గ్రామాలను షెడ్యూల్ ఏరియాలోకి మార్చాలని అన్నారు. 5. కొత్త మండలాలు ఏర్పాట్లో భాగంగా కురుపాం మండలంలో నీలకంఠాపురంను కొత్త మండలంగా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# హామీలు నెరవేరేదెన్నడో..?

### - సీఎం హామీలే నీటిమూటలు - తాగు నీరు లేక పార్వతీపురం మునిపాలిటీ ఇబ్బందులు ఇప్పటికి ఎటు తేలని డంపింగ్ యార్డ్ సమస్య, దుర్గంధం లో ప్రజలు





**పార్వతీపురం, సెప్టెంబర్ 28, మేజర్ న్యూస్ :** పార్వతీపురం, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయి మూడో ఏడాదిలోకి అడుగు పెట్టినా అభివృద్ధి ప్రకటనలకే పరిమితం అయింది. రోడ్ల గుంతలు పూడ్చడం,మండలం హెడ్ క్వార్టర్ అంతా ఆడారు వరకు ఉండి మండలానికి వచ్చే లబ్ధిదారులు ఎంత ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారో వర్ణతీతం మైనర్,మేజర్ మరమ్మత్తులు నేటికీ పూర్తి కాలేదు.

సాక్షాత్తు సీఎం చంద్రబాబు నాయుడు 2025 సంక్రాంతిలోగా రోడ్లు రిపేర్లు పూర్తి చేస్తామని,నిధులు మంజూరు చేశామని ప్రకటించినా నేటికీ అవి అలానే ఉండిపోయాయి. గతం లో రాష్ట మంత్రి నారా లోకేష్ ప్రయాణించే వెంకం పేట, చిన బొండపల్లి, ఎం ఆర్ నగరం రోడ్డుకి మోక్షం కలగలేదు. అలాగే పార్వతీపురం మున్సిపాలిటీలో స్వచ్ఛమైన తాగు నీరు అందించలేకపోతున్నారు. గతి లేక స్థానిక ప్రజలు కలుషిత, బురద నీరే తాగుతున్నారు.

అలాగే ఏళ్ళ సమస్య పార్వతీపురం డంపింగ్ యార్డ్ స్టేట్ హైవే రోడ్ ప్రక్కనే స్థానికులు, పాదాచారులు, వాహనదారులు, దుర్గందం భరించలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్థానికుల ఇబ్బందులను ప్రభుత్వం,అధికారులు ఎలాగూ పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ప్రధాన ప్రతిపక్షం చేస్తున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోంది. వీటితో పాటు ఈ ప్రాంతం లో బెల్ట్ షాపులు,ఇసుక అక్రమ రవాణా, నాటు సారా తయారీ,ఎరువులు అక్రమ తరలింపు తదితర సమస్యలు పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. మరో వైపు స్థానిక ఎమ్మెల్యే తీరు పై అధికార పక్షం తో పాటు అధికారులు,ప్రతి పక్షాలు గుర్రుగా ఉన్నాయి. ఉపాధ్యాయుల అసంతృప్తి మరో వైపు, విద్యారంగ సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. వీటిని ఏ మేరకు అధికారులు పరిష్కరిస్తారో వేచి చూడాల్సి ఉంది.



# మహా చండీ దేవి అవతారములో శ్రీ పోలమాంబ అమ్మవారు









**పార్వతీపురం, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లా మక్కువ మండలం శంబర గ్రామం లో వేంచేసి ఉన్న ప్రముఖ ఇలవేల్పు ఉత్తరాంధ్ర గిరిజన ఆరాధ్య దేవత కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ పోలమాంబ అమ్మవారి దేవస్థానంలో శరన్నవరాత్రి మహోత్సవములు 7 రోజు తే 28/9/2025 షష్టి ఆదివారం సందర్భంగా మండప పునః పూజలు, విశేష హోమంలు సప్త ప్రాకార సేవ అత్యంత వైభవోపేతంగా జరిగినది. ముందుగా శ్రీ అమ్మవారి పల్లకిని పచ్చని తోరణాలు పుష్పాలతో సుందరంగా అలంకరించిన పల్లకీపై శ్రీ పోలమాంబ అమ్మవారి ఉత్సవ మూర్తిని వేంచేసిరి. తదుపరి చదురుగుడి నుండి ఊరేగింపుగా వేదమంత్రోచ్ఛారణ, మంగళ వాయిద్యాలు భక్తుల హర్షధ్వానాలు మధ్య ఊరేగింపుగా వనంగుడి వద్దకు తీసుకొనివెళ్లి శ్రీ పోలమాంబ అమ్మవారి ఉత్సవ మూర్తిని జన్ని వంశీయులు, ఆశాది అయిన శ్రీ జన్ని పేకాపు భాస్కరరావు శ్రీ అమ్మవారి ఉత్సవ మూర్తిని వనం గుడి చుట్టూ ఏడు పర్యాయములు ప్రదక్షిణలు చేసి ఆలయంలో వేంచేసిరి. తదుపరి భక్తులు తెచ్చిన వివిధ రకాల పిండి వంటలు వివిధ రకాల ఫలరసాలు వివిధ రకాల స్వీట్లు, పంచామృతాలు వగైరాలును వనంగుడి వద్దకు తరలివచ్చి అమ్మవారి ఆలయం చుట్టూ ఏడు పర్యాయాలు ప్రదక్షిణలు చేసి అమ్మవారికి నైవేద్యంగా ప్రసాదాలు చెల్లించడమైనది. అనంతరం భక్తులకు ప్రసాద%శీ%లు, పంచామృతాలు వితరణ జరిగినది. సాయింత్రం ఆవా హిత సర్వ దేవత హెూమం లు జరిగినవి. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ లు శ్రీ నైదాన తిరుపతిరావు శ్రీ పూడి దాలి నాయుడు, శ్రీ గంజి కాశి నాయుడు,గ్రామ సేవకులు శ్రీ గ్రంధి గున్నరాజు, శ్రీ వడగల్ల వేణు గోపాల్, టి. శ్రీరాములు నాయుడు గ్రామ పెద్దలు, వందలాది మంది భక్తులు, సాయిభక్తులు పాల్గొనిరి. భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా ఆలయ కార్య నిర్వహణ అధికారి శ్రీ బి. శ్రీనివాస్ గారు భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా తగు ఏర్పాట్లు చేయడమైనది. ఇలాంటి కార్యక్రమాలు జరుగుతున్నందుకు భక్తులు చాలా ఆనందం వ్యక్తం చేశారు. పై శరన్నవరాత్రి ఉత్సవములు కార్యక్రమంలను విజయనగరం వాస్తవ్యులు బ్రహ్మశ్రీ కప్పగంతుల శ్రీనివాస్ శర్మ గారి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమంలు అత్యంత వైభవంగా నిర్వహించడం అయినది. ఆలయ ఆశాదీలు చౌక్కాపు ఈశ్వర్ రావు, జన్నీపేకాపు రామారావు మరియు వారి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంనకు సహాయ సహకారాలు అందించిరి . ఆలయ కార్య నిర్వహణఅధికారి ఆదేశంలు మేరకు సిబ్బంది మార్కొండ మురళీకృష్ణమూర్తి నాయుడు భక్తులకు త్రాగునీరు వగైరా ఏర్పాటు కల్పించడమైనది.

# యువతకు బంగారు భవిష్యత్తు ఇవ్వడమే కూటమి లక్ష్యం

## – నాపై చేస్తున్న అసత్య ఆరోపణలు సరికాదు – ఐదేళ్ల కాలంలో అవినీతికి మారుపేరు వైసిపి
## – విలేకరుల సమావేశంలో మాట్లాడిన నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే లోకం నాగ మాధవి



**భోగాపురం/నెల్లిమర్ల, సెప్టెంబర్ 28 : మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ప్రధాన లక్ష్యం యువతకు బంగారు బాట వేయాలని, ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పన ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే లోకం నాగమాధవి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆదివారం భోగాపురం పార్టీ కార్యాలయంలో చేపట్టిన సమావేశంలో ఆమె పలు అంశాలను వివరించారు. ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసమే నిరంతరం పనిచేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కలసి స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణానికి కంకణం కట్టుకున్నారని వారి అడుగుజాడల్లోనే తమ ప్రయాణం సాగుతుందని వివరించారు. ఇలాంటి సమయంలో వ్యక్తిగత క్యారెక్టర్ ను దెబ్బతీసేలా వైసిపి చేస్తున్న తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టారు. గత ఐదేళ్ల పాలన చూస్తే విధ్వంసకరంగా సాగబట్టే ప్రజలే తీర్పు ఇచ్చారన్న సంగతి మరచిపోవద్దన్నారు. రాజకీయాలన్నవి వ్యక్తిగత ప్రయోజనాల కోసమో, ఎదుగుదల కోసమో దీంట్లోకి రాలేదని ప్రజల శ్రేయస్సు కోసమే నిరంతరం పనిచేసేందుకు బాధ్యతతో ముందుకెళ్తున్నామని గుర్తుచేశారు. నెల్లిమర్ల నియోజకవర్గంలో 30 ఏళ్ల కలగా ఉన్న అగ్నిమాపక కేంద్రం ఏడాదిలోనే పనులు ప్రారంభించడం గుర్తెరగాలన్నారు.

నాపై బురద జల్లాలనే ఆక్కసుతో కొన్ని పత్రికల్లో భూ కబ్జాలు చేస్తున్నామంటూ రాయడం సబబు కాదన్నారు. నాకున్న సుమారు 800 ఎకరాల్లో వాగులు, గెడ్డలు కొంతమేర ఉన్న మాట వాస్తవమేనని, దేనిని డిస్టర్బ్ చేయకుండా ఇరిగేషన్ శాఖ అనుమతులతో పైప్ లైన్లు వేయడం జరిగిందన్నారు. ఒక్క సెంటు ప్రభుత్వ భూమి కబ్జా చేసినట్లు రుజువు చేస్తే నేను ఇచ్చేస్తానని వాగ్దానం చేశారు. అవినీతి సొమ్ము నాకొద్దని భూ కబ్జాలకు పాల్పడడం మా కుటుంబం సైతం ఒప్పుకోదన్నారు. ఈ కార్యక్రమంలో భోగాపురం, పూసపాటిరేగ జనసేన మండల పార్టీ అధ్యక్షులు వందనాల రమణ, జలపారి అప్పుడుదొర, పార్టీ సీనియర్ నాయకులు చనముల.వెంకటరమణ, కోట్ల రఘు, పల్లంట్ల జగదీష్, పడాల శ్రీనివాసరావు, పల్లంట్ల రాంబాబు, బాల అప్పలరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

# అంగన్వాడిలకు "అప్ గ్రేడ్" వరం

### ప్రభుత్వ నిర్ణయంపై మినీలన్ని మెయిన్లుగా : భోగాపురం సీడీపీఓ లావణ్య



**భోగాపురం, సెప్టెంబర్ 28: మేజర్ న్యూస్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శిశు సంక్షేమ శాఖలో పనిచేస్తున్న అంగన్వాడి ఉద్యోగులకు తీపి కబురు చెప్పింది. భోగాపురం ప్రాజెక్టు పరిధిలో ఉన్న 43 మినీ అంగన్వాడీ కేంద్రాలను అప్ గ్రేడ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రాజెక్టు పరిధిలో 272 కేంద్రాలు ఉండగా వాటిలో 210 మెయిన్ కేంద్రాలు కాగా మిగిలిన 62లో మొదటి విడత భోగాపురం డెంకాడ పూసపాటిరేగ మండలాల్లో ఉన్న 43 కేంద్రాలు అప్ గ్రేడ్ అవ్వనున్నాయి. కేవలం పదో తరగతి విద్యార్హతతో పాటు, కేంద్రంలో పది మంది బెనిఫిషియర్స్ ఉండాలన్న నిబంధన ఉంది. దీనివలన ఇప్పటివరకు రూ. 7వేల వేతనం తీసుకున్న మినీ కేంద్రం అప్ గ్రేడ్ తో రూ. 11,500 వేతనం లభిస్తుందని, మరో హెల్పర్ పోస్ట్ కూడా మంజూరు అవుతుందని సిడిపిఓ లావణ్య తెలిపారు. ఈ నాలుగేళ్లలో మిగిలిన మినీ కేంద్రాలు అప్ గ్రేడ్ చేసేలా ఉత్తర్వులలో ఉందని ఇది ఎంతో శుభ పరిణామమన్నారు.

# సీఎం రాక కోసం చకచకా పనులు, పక్కాగా ఏర్పాట్లు



**దత్తిరాజేరు (మేజర్ న్యూస్) :** ప్రతి నెల పండగ వాతావరణం లో చేపడుతున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పథకం పంపిణీ కోసం నేరుగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జిల్లాకు రానున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రివర్యులు కొండపల్లి శ్రీనివాస్ అభ్యర్థన మేరకు విజయనగరం జిల్లాలో తొలిసారి దత్తిరాజేరు మండలం దత్తి గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగింది. దీంతో అధికారికంగా అధికారులకు ఆదేశాలు రావడం జరిగింది. ఈ నేపథ్యంలో ఆదివారం కలెక్టర్ రామసుందర్ రెడ్డి జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్ అధికారులతో కలిసి దత్తి గ్రామంలో ఏర్పాటును పరిశీలించారు. జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రాంగణం ప్రక్కన హెలిపాడ్ నిర్మాణం, అలాగే కాలనీ వెనుక సభాస్థలి ఏర్పాట్లును పరిశీలించారు. జెసి వెంట ఆర్డీవో రామ్మోహన రావు, ఆర్ అండ్ బి ఎస్ఈ కాంతిమతి, చీపురుపల్లి డీఎస్పీ రాఘువులు, తాసిల్దార్ విజయభాస్కర్,టిడిపి మండల అధ్యక్షుడు చప్ప చంద్రశేఖర్, పలువురు టిడిపి నాయుకులు పాల్గొన్నారు.

# ఘనంగా భగత్ సింగ్ 118వ జయంతి వేడుకలు



**తెర్లాం సెప్టెంబర్ 28 (మేజర్ న్యూస్) :** స్థానిక గ్రంథాలయంలో భగత్ సింగ్ 118 వ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యాలయంలో భగత్ సింగ్ ఫోటోకి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి సి హెచ్. కృష్ణ మూర్తి మాట్లాడుతూ ఈయన 1902 లో ఖత్కర్ కలాన్ అనే గ్రామంలో జన్మించారని అన్నారు. తండ్రి సర్దార్ కిషన్ సింగ్ తల్లి విద్యావతి దంపతులకు ముద్దు బిడ్డగా పుట్టారని గ్రామానికి సమీపంలో ఉన్న స్కూల్ లో కొన్ని సవంత్సరా లుగా చదువు కొనసాగించారు అని పేర్కొన్నారు. ఈయన స్వాతంత్ర ఉద్యమ పోరాట యోధుడు గా పేరుగాంచిన మహనీయుడిని అని కొనియాడారు..ఢిల్లీ పురవీధుల్లో ఎర్ర రంగు కాగితాలు విరజిల్లి పలు రకాల నినాదాలు చేసి పోరాటానికి ప్రజలను ప్రేరేపించి న మహానుభావుడు అని అన్నారు. విప్లం వర్ధిల్లాలి .. విప్లం వర్ధిల్లాలి..అంటూ కేకలు వేసి ఉత్తేజ పరిచారు. జీవితాన్ని ప్రేమిస్తాం..మరణాన్ని ప్రేమిస్తాం..అంటూ తమ వీరత్వాన్ని చూపించి న వీరుడని శ్లాఘించారు. మేమూ మరణించి ఎర్ర పూల వనంలో జన్మిస్తామని నినాదాలు చేశారని ఆయన వివరించారు.

# అగ్ని అస్త్రం తయారీపై రైతులకు అవగాహన



**బాడంగి, సెప్టెంబర్ 28 (మేజర్ న్యూస్) :** బాడంగి గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు రైతులు సామూహికంగా ఆదివారం 30 లీటర్ల అగ్ని అస్త్రం తయారు చేశారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో తయారైన ఈ అగ్ని అస్త్రం కాయతులసి పురుగులు, కత్తెర పురుగుల నివారణకు అత్యంత ఉపయోగకరమని వ్యవసాయ సిబ్బంది ఎల్ టు వై. సత్యనారాయణ తెలిపారు. 30 లీటర్ల అగ్ని అస్త్రం తయారీకి ఐదు కిలోల వేపాకు ముద్ద, అర కిలో వెల్లుల్లిపాయలు, అర కిలో పచ్చిమిరపకాయలు, రెండు కిలోల పొగాకు కాడలు కలిపి మిశ్రమాన్ని మరిగించడం జరుగుతుంది. మిశ్రమం మూడు పొంగులు వచ్చిన తర్వాత అగ్ని అస్త్రం సిద్ధమవుతుందని రైతులకు అవగాహన కల్పించారుఒక ఎకరా పొలంలో 100 లీటర్ల నీటికి నాలుగు లీటర్ల అగ్ని అస్త్రం కలిపి పిచికారీ చేస్తే పురుగులను సమర్ధవంతంగా నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు ఐసిఆర్పి టి.రామలక్ష్మి, బొబ్బిలి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గుణుపూరు అప్పల నరసమ్మతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# పెట్రోల్ బంక్ దినదినాభివృద్ధి చెందాలి : ఎమ్మెల్యే బేబీ నాయన






**బాడంగి, సెప్టెంబర్ 28 (మేజర్ న్యూస్) :** మండలంలోని ఎరుకులపాకల గ్రామానికి చెందిన టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రటరీ, గజరాయిని వలస ఎంపీటీసీ పాలవలస గౌరు, లక్ష్మీపురం సర్పంచ్ పాలవలస పార్వతి కుటుంబం ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకు ప్రారంభోత్సవం శనివారం నిర్వహించారు అయితే ఎమ్మెల్యే బేబీ నాయనా ఆ సమయంలో అసెంబ్లీ సమావేశాల్లో అమరావతిలో ఉండటం వలన రాలేకపోయారు కావున ఇచ్చిన మాట ప్రకారం గౌరవార్థం ఆదివారం గౌరు నివాసాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్తగా ప్రారంభించిన పెట్రోల్ బంక్ ను పరిశీలించారు, గౌరు కుటుంబ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికి, సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "పెట్రోల్ బంకు దినదినాభివృద్ధి చెందాలి. పార్టీ బలోపేతానికి గౌరు కుటుంబం సహా టిడిపి కార్యకర్తలందరూ కృషి చేయాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు టిడిపి మండల అధ్యక్షులు తెంటు రవిబాబు, పాల్తేరు బాడంగి పిఎసిఎస్ చైర్మన్లు బొంతు త్రినాధ నాయుడు ఎల్ సత్యం ఎల్ ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# దేవి నవరాత్రి ఉత్సవాల్లో అంగ రంగ వైభవంగా దీపారాధన



**తెర్లాం సెప్టెంబర్ 28 మేజర్ న్యూస్ :** స్థానిక పాత బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన దేవి విగ్రహ మండం దగ్గర ఆదివారం మహిళలు దీపారాధన అంగ రంగ వైభవంగా నిర్వహించారు. గత వారం రోజులుగా దుర్గా దేవి విగ్రహ ప్రతిష్ట సందర్భంగా భవానీ భక్తులు గ్రామ పురజనులు ఆ దుర్గా మాతకు అష్టోత్తర శతనామావళి పురాణ కథనాలు రోజూ చేస్తూ అమ్మవారి కరుణ కటాక్షాలు కలగాలని ఆమె దీవెనలు ఆశీర్వాదాలు పొందాలనీ ఆకాంక్షిస్తూ పూజలు చేసి పునీతులు కావాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా మహిళలు ఆబాల గోపాలం సైతం దేవి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని ఆ దుర్గా మాతకు నీరాజనాలు పలికారు. రోజు రోజుకూ ఆ దుర్గా మాత సేవలు అధిక సంఖ్యలో భక్తులు హాజరు కావడం విశేషం. ఏది ఎలా ఆ దుర్గా మాత ఆశ్శీస్సులు ఆభక్తులకు నిండుగా మెండుగా అందివ్వాలని కోరకుందామా..మరి..!

## బాడంగి గ్రంథాలయంలో కంప్యూటర్ బేసిక్స్ శిక్షణ



**బాడంగి, సెప్టెంబర్ 28 (మేజర్ న్యూస్) :** చదవడం మాకిష్టం కార్యక్రమం కింద బాడంగి గ్రంథాలయంలో ఆదివారం హైస్కూల్ విద్యార్థులకు కంప్యూటర్ బేసిక్స్ శిక్షణ గ్రంథాలయాధికారి ఆర్. దుర్గాప్రసాద్ ఇచ్చారు ఆయన మాట్లాడుతూ, పుస్తకాల ద్వారా జ్ఞానం సంపాదించడం ఎంత ముఖ్యమో, నేటి ఆధునిక ప్రపంచంలో సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకోవడం కూడా అంతే అవసరమని పేర్కొన్నారు. విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంతో ముందుకు సాగితే భవిష్యత్తులో ఉన్నత స్థానాలను సాధించగలరని తెలిపారు.అలాగే బాడంగి గ్రంథాలయంలో విద్యార్థులకు పుస్తకాలతో పాటు పోటీ పరీక్షలకు అవసరమైన గ్రంథాలు, సాంకేతిక విద్యకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పించినట్టు తెలిపారు. అందరూ ఈ అవకాశాలను వినియోగించుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని కోరారు.

## కొట్యాడ లో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు



**లక్క వరపు కోట, సెప్టెంబర్ 28 (మేజర్ న్యూస్) :** మండలం లోని కొట్యాడ గ్రామం లో గ్రామ యువత ఆధ్వర్యంలో శివాలయం ప్రాంగణంలో శ్రీ దుర్గ దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుంది ఈ నెల 22 నుంచి ఈ ఉత్సవాలు ప్రారంభం కాగా ప్రతి రోజు అమ్మ వారికీ కుంకుమ పూజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించడం జరుగుతుంది అని కమిటీ సభ్యులు తెలిపారు కాగా అదివారం అమ్మవారు మహా చండీ దేవి అవతారం లో భక్తులకు దర్శనం ఇచ్చారు ఈ ఉత్సవాలు అక్టోబర్ 2 వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుంది అని కమిటీ సభ్యులు తెలిపారు. మంగళవారం అన్నసమారాధన ఏర్పాటు చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

## అమ్మవారికి 1001 దీపాలతో దీపారాధన



**భోగాపురం, సెప్టెంబర్ 28: మేజర్ న్యూస్ :** అమ్మలు గన్న అమ్మ దుర్గమ్మ శరన్నవరాత్రుల సందర్భంగా మండలంలో దల్లిపేట పంచాయతీ బొల్లింకలపాలెం ఎయిర్పోర్ట్ నిర్వాసిత కాలనీలో దీపారాధన మహోత్సవం ఘనంగా జరిగింది. కనకదుర్గమ్మ మండపం వద్ద భవానీలు ఆధ్వర్యంలో 6వ రోజు లలిత త్రిపుర సుందరి అవతారంలో అమ్మవారిని అలంకరించారు. అనంతరం చేపట్టిన దీపరాధనలో స్థానిక మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతీ ఆదివారం చదవడం మాకు ఇష్టం



**తెర్లాం, సెప్టెంబరు 28 మేజర్ న్యూస్ :** ప్రతీ రోజు స్థానిక గ్రంథాలయంలో చదవడం మాకు ఇష్టం అన్న కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నట్టు ఆ శాఖా గ్రంథాలయ అధికారి సిహెచ్ కృష్ణ మూర్తి పిలుపు నిచ్చారు. గ్రంథాలయానికి వచ్చి పుస్తక పఠనం చేయాలని ఎప్పుడూ పిలుపు నిస్తున్నానని అందుకు పాఠకులకు పిలుపు ఇచ్చారు. గ్రంథాలయాలు దేవాలయాల నీ అక్కడకు వచ్చి మానసిక ఉల్లాసం ఉత్సాహం పొందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పిల్లలకు చిల్డ్రన్ క్లబ్ ఏర్పాటు చేసి వివిధ రకాల పోటీలను నిర్వహించారు. కార్య క్రమంలో ఆయన తో పాటు పాఠకులు విద్యార్థులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# పైడితల్లి అమ్మవారి జాతరకు నగరం ముస్తాబు





**విజయనగరం కార్పొరేషన్ సెప్టెంబర్ 28: మేజర్ న్యూస్ :** విజయనగరం పైడితల్లి అమ్మవారి పండుగకు సర్వాంగ సుందరంగా నగరం ముస్తాబైంది. విద్యుత్ కాంతులతో నగరం దేదీప్యమానంగా వెలుగొందు తోంది. ఒకవైపు విజయనగరం ఉత్సవాలు, మరోవైపు పైడితల్లి అమ్మ వారి జాతర ఉత్సవాలను గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ సారి నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. నగర పాలక సంస్థ పాలకవర్గ సభ్యులు, ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ రామ సుందర్ రెడ్డి సలహాలు, సూచనలతో కమిషనర్ పల్లి నల్లనయ్య స్వీయ పర్యవేక్షణలో నగరం కొత్తశోభ సంతరించుకుంది. రంగురంగుల విద్యుత్ దీపాలతో, దగదగ మెరిసే కాంతులతో నగరాన్ని శోభాయమానంగా అలంకరించారు.

ప్రాశస్త్యం ఉన్న చారిత్రాత్మక కట్టడాలతోపాటు నగర పాలక సంస్థ కార్యాలయం, ప్రధాన కూడళ్లు, ఫౌంటెన్లు, డివైడర్లను , ప్రధానజంక్షన్లను విద్యుత్ కాంతులతో ఆకర్షణీయంగా తయారు చేశారు. ఇదిలా ఉండగా అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. హుకుంపేట నుంచి అమ్మవారి ఆలయానికి సిరిమాను తరలించే రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేశారు. రోడ్ల తాత్కాలిక మరమ్మతు పనులు కూడా చేపట్టారు. 89.60 లక్షల రూపాయలతో గతం కంటే మెరుగ్గా ఈసారి రోడ్డు నిర్మాణ పనులను, తాత్కాలిక మరమ్మతు పనులు జరిగాయి. అదేవిధంగా అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తుల కోసం 20 ప్రాంతాల్లో మంచినీటి సరఫరా కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అలాగే 100 తాత్కాలిక మరుగు దొడ్లను కూడా ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టారు. ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, ప్రజారోగ్య విభాగం తోపాటు వార్డు సచివాలయాల కార్యదర్శులకు కూడా పండుగ రోజుల్లో ప్రత్యేకంగా బాధ్యతలు అప్పగిస్తారు.





# పేద ప్రజలకు అందుబాటులో మెరుగైన వైద్యసేవలు

**సంస్థలో బదిలీలు నిరంతర ప్రక్రియ - నైపుణ్యం గల సిబ్బందిని నియమించాలనే ఆయా గౌరి బొబ్బిలికి బదిలీ - మిమ్స్ డీన్ లక్ష్మీ కుమార్**



**నెల్లిమర్ల, సెప్టెంబర్ 28, మేజర్ న్యూస్ :** పేద ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందుబాటులోకి తీసుకురావడానికి మిమ్స్ యాజమాన్యం బొబ్బిలి, రామతీర్థం, విజయనగరం, విజయనగరం రైల్వేస్టేషన్ ప్రాంతాలలో హెల్త్ సెంటర్లు ఏర్పాటు చేసిందని డీన్ లక్ష్మీ కుమార్ తెలిపారు. ఈమేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ హెల్త్ సెంటర్ల నిర్వహణ కోసం వైద్యులు, నర్సింగ్ స్టాఫ్, పారామెడికల్ స్టాఫ్ నియమిస్తున్నట్లు చెప్పారు. ఈ సంస్థలో సుమారుగా 700 మందికి పైగా పనిచేస్తున్నారని వెల్లడించారు. అయితే ఆసుపత్రి, హెల్త్ సెంటర్ల నిర్వహణ కోసం వైద్యులు, హెల్త్ ఆఫీసర్లు, ఇతర ఉద్యోగులను బదిలీ చేయడం నిరంతర ప్రక్రియ అని చెప్పారు. ఈ క్రమంలోనే మహిళా రోగులకు మెరుగైన వైద్యసేవలందించే నిమిత్తం నైపుణ్యం గల ఆయాను బదిలీ చేసే క్రమంలో విజయనగరం హెల్త్ సెంటర్ నుంచి బొబ్బిలి హెల్త్ సెంటర్ కి యడ్ల గౌరి అలియాస్ బెల్లాన గౌరిని పంపించామని వెల్లడించారు. ఆమె ఈ బదిలీ ఉత్తర్వులు తీసుకోవడానికి నిరాకరించి బయట వ్యక్తుల ప్రోద్బలంతో బెదిరింపు చర్యల్లో భాగంగా పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని చెప్పారు.

పేద రోగులకు మెరుగైన వైద్య సేవలందిస్తూ ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా ప్రశాంతంగా పనిచేస్తున్న మిమ్స్‌లో యాజ మాన్యానికి సిబ్బంది మధ్య విభేధాలు సృష్టించడానికి బయట వ్యక్తులు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. కరోనా సమయంలో అప్పటి జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు ధిక్కరించి ఉద్యోగులతో బలవంతంగా ధర్నాలు చేయించి వారి ఉద్యోగాలను పోవడానికి సిఐటియు నాయకులు టివి రమణ కారకులయ్యారని గుర్తుచేశారు. బి సూర్యనారాయణ అనే డ్రైవర్ మద్యానికి బానిసై అప్పుల బాధ తాళలేక ఆత్మహత్య చేసుకుంటే దాన్ని మిమ్స్ యాజమాన్యానికి ఆపాదించడం తగదన్నారు. ఆయా గౌరికి వైద్య ఖర్చులు చెల్లించడానికి వెళ్లిన సిబ్బందిని సదరు వ్యక్తులు బయటకు గెంటివేయడం హేయమైన చర్య అన్నారు. సంస్థను సంస్థపై ఆధారపడి ఉన్న ఉద్యోగులను కాపాడుకునే ప్రయత్నంలో యాజమాన్యం చట్టపరమైన చర్యలు తీసుకుంటుం దని హెచ్చరించారు.

# గెస్ట్ హౌస్ కాలనీ లో మహాకవి గుర్రం జాషువా జయంతి వేడుకలు



**బొబ్బిలి, సెప్టెంబర్ 28: మేజర్ న్యూస్ :** మధుర శ్రీనాథ, పద్మభూషణ్, మహాకవి గుర్రం జాషువా 130వ జయంతి ఉత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. అంబేద్కర్ సాహిత్య పీఠం ఆధ్వర్యంలో బొబ్బిలి పట్టణంలో గల గెస్ట్ హౌస్ కాలనీలో సాహిత్య సభ, ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. తొలుత వైద్య శిబిరాన్ని పట్టణ సి.ఐ. కె. సతీష్ కుమార్ ప్రారంభించారు. ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు మరికొన్ని సంస్థలకు ప్రేరణ కలిగిస్తాయని సి.ఐ. సతీష్ కుమార్ ప్రశంసించారు. మహారాజా వైద్య విజ్ఞాన సంస్థకు చెందిన పలు విభాగాల అధిపతులు, నిపుణులు, రోగులను పరీక్షించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. శస్త్ర చికిత్సలు, ప్రత్యేక అవసరం గలవారికి మిమ్స్‌లో మెరుగయిన వైద్యం అందించనున్నట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో పలు విభాగాలకు చెందిన 30 మందికి మెరుగయిన వైద్య సేవలు అవసరమని గుర్తించారు. అంబేద్కర్ సాహిత్య పీఠం అధ్యక్ష కార్యదర్శిలు సోరు సాంబయ్య, బొడ్డాన అప్పారావుల తో పాటు తెలుగు దేశం పార్టీ సీనియర్ నేతలు గెంబలి శ్రీనివాస రావు, సుంకరి సాయి రమేష్, స్థానిక కౌన్సిలర్ శ్రీమతి తెంటు పార్వతి, మదర్ థెరిసా ట్రస్ట్ అధ్యక్షులు క్లైవ్ కూపర్ , ఆదినారాయణ, మిరియాల సురేష్ కుమార్, మరడ లక్ష్మా నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్తుకు అంతరాయం : ఏఈ రఘు

**బొబ్బిలి, సెప్టెంబర్ 28: మేజర్ న్యూస్ :** బొబ్బిలి డివిజన్ పరిధిలో 33 కెవి పారాది సబ్ స్టేషన్ నుండి వచ్చే 11 కెవి నారాయణప్పవలస ఫీడర్ సోమవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 4గంటల వరకు కొత్త లైన్ యొక్క నిర్వహణ పనులు చేయుటకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని ఏఈ బి. రఘు తెలిపారు. అందువలన పై ఫీడర్ పరిధిలో గ్రామాలకు విద్యుత్ సరఫరా అంతరాయం కలుగుతుంది. ఇతర ప్రాంతాల నుండి అవకాశం ఉన్న ఏరియాలకు విద్యుత్ సరఫరా ఇవ్వబడును. అందుకు విద్యుత్ సరఫరా ఆగిన ప్రాంతాలలో వినియోగదారులు అందరూ సహకరించవలసినదిగా బొబ్బిలి ఎక్జిక్యూటివ్ ఇంజినీర్ బి. రఘు తెలిపారు.

## విద్యా సంస్థల అధినేత తూములకు జన్మదిన శుభాకాంక్షలు



**బొబ్బిలి, సెప్టెంబర్ 28: మేజర్ న్యూస్ :** లోకబందు సంస్థల అధినేత, మాజీ రాష్ట్ర ఫైనాన్స్ కమిటీ సభ్యులు తూముల భాస్కర రావు జన్మదినాన్ని ఆయన గృహంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణ ప్రముఖులు, వైఎస్ అర్ సి పి నాయకులు, కౌన్సిలర్లు పాత్రికేయులు వివిద విద్యాసంస్థల సిబ్బంది ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియ చేశారు. ఈ నేపథ్యంలో ప్రముఖ సామాజిక వేత్త, కారుణ్య ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్, రోటరీ జిల్లా చైర్మన్ జె సి రాజు తూముల భాస్కర రావు కు దుస్సాలువాతో సత్కరించి పుష్ప గుచ్చాలను అందించి జన్మదిన శు భాకాంక్షలు తెలియచేశారు. ఆరోగ్యంతో ఉండాలని ప్రజాసేవలో ఉండాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. వీరితో పాటు సభ్యులు చిన్నా రావు సోమేశ్వర రావు, కృష్ణ మోహన్, రామకృష్ణ పాల్గొన్నారు.

**గురువు గారికి జన్మదిన శుభాకాంక్షలు:** గ్రీన్ బెల్ట్ అధ్యక్షులు మూర్తి మాస్టారు విద్యా సంస్థలు అధినేత, వైఎస్సార్ సీపీ నాయకులు తూముల భాస్కరరావు కు పలువురు అభిమానులు, శ్రేయోభిలాషులు పుట్టిన రోజు శు భాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు గ్రీన్ బెల్ట్ అధ్యక్షులు రమణ మూర్తి మాస్టారు ఆయనకు జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు.

## బాలకృష్ణ వ్యాఖ్యలు హేయమైనవి : బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శంబంగి



**రామభద్రపురం, సెప్టెంబరు 28 (మేజర్ న్యూస్) :** అసెంబ్లీ సమావేశాల్లో హింధూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యాఖ్యలు హేయమైనవని బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడు విమర్శించారు. మండల వైసీపీ కార్యాలయంలో ఆదివారం ఆయన విలేఖర్లతో మాట్లాడారు. దేవాలయం లాంటి అసెంబ్లీలో బాలకృష్ణ అధికార మదంతో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి, చిరంజీవిపై దిగజారుతుగా మాట్లాడారని అన్నారు. చిరంజీవిపై బాలకృష్ణ దారుణంగా మాట్లాడుతున్నా సభలో ఉన్న డిప్యూటీ సీఎం పవన్కళ్యాణ్ ఖండించకపోవడం సిగ చేటన్నారు. ఈ కూటమి ప్రభుత్వం పవిత్రమైన అసెంబ్లీని టీడీపీ ఆఫీసుగా మార్చుకొని ఇష్టమొచ్చినట్లు పరుష పదజాలాన్ని వాడడం విచారకరమని అన్నారు. అసంబ్లీ సాక్షిగా బాలకృష్ణ అహంకారం ప్రదర్శిస్తూ తనతండ్రి దివంగనేత ఎన్టీ. రామారావుకు చెడ్డ పేరు తెస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చొక్కాపు లక్ష్మణరావు, రామభద్రపురం విశాఖ డెయిరీ చైర్మన్ చొక్కావు చిన్నంనాయుడు, బొబ్బిలి మాజీ మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణ, వైసీపీ నాయకులు దర్రు పైడిరాజు, కనిమెరక అప్పారావులు పాల్గొన్నారు.

# సుపరిపాలనలో చంద్రబాబుతోనే సాధ్యం

### – మండల టీడీపీ అధ్యక్షుడు కరణం విజయభాస్కరరావు




**రామభద్రపురం, సెప్టెంబరు 28 (మేజర్ న్యూస్) :** రాష్ట్రంలో సుపరిపాలన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కరణం విజయ భాస్కరరావు అన్నారు. ఇట్లా మామిడిపల్లి గ్రామంలో ఆదివారం ఆయన విలేఖర్లతో మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చి ప్రజల మనసుల్లో బాబు ఎనలేని స్థానం సంపాదించారన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ధ్యేయంగా పనిచేస్తున్న చంద్రబాబుకు ప్రతీ ఒక్కరూ మద్దతు తెలపాలన్నారు. ఎన్నో ఏళ్లుగా ఉపాధ్యాయ పోస్టుల కోసం ఎదురుచూస్తున్న వారి కలలను నెరవేర్చిన ఘనత ఈ కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ తల్లికి వందనం, అన్నదాతా సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు, డీఎస్సీ నోటిఫికేషన్ ద్వారా ఉపాధ్యాయ పోస్టుల భర్తీ, దీపం పథకం కింద నగదు బదిలీ చేశారని అన్నారు. ముఖ్యంగా ఉచిత బస్సు పథకం వలన వ హిళలు ఆర్థికంగా ఎంతో లాభపడ్డారని, ఇప్పుడు వారి సంతోషానికి అవధులు లేవన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి వినూత్నంగా రూపొందిస్తున్నారన్నారు.

రాష్ట్రంలో పేదరికాన్ని సమూలంగా నిర్మూలించడానికి 3–4 పథకం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అంతే కాకుండా రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పరిష్కరించడానికి ఎన్నో కంపెనీలు రాష్ట్రానికి తెప్పించడం, ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేయడం చేస్తున్నారని అన్నారు. విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చి ప్రతీ ఒక్కరికి నాణ్యమైన విద్యను అందించడానికి విద్యాశాఖామంత్రి లోకేష్ కృషి మరువలేనిదన్నారు. ఆంధ్రప్రదేశ్ను దేశంలోనే అగ్రగామిగా తీర్చిద్దిదడానికి నిరంతరం కృషి చేస్తున్నా చంద్రబాబుకు అందరూ రుణపడి ఉంటారన్నారు. పోలవరం ప్రాజెక్టు ద్వారా విజయనగరం జిల్లాకు కూడా సాగునీరు అందించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. గడచిన వైసీపీ ప్రభుత్వ హయాంలో మూలపడిన ఎన్నో ప థకాలను ప్రజలకు అందించడంలో కృషి చేస్తున్నారని అన్నారు. అలాగే బొబ్బిలి నియోజకవర్గంలో కూడా శాసన సభ్యులు బేబీనాయన విద్యా, వైద్యంకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని కొ నియాడారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే రోడ్లు, కాలువల నిర్మాణంతోపాటు ఎన్నో పథకాలు మంజూరు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ విధులతోపాటు సొంత నిధులు వెచ్చించి ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ఎమ్మెల్యే బేబీనాయనకు సాటిలేరని అన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో కూడా ఈ ప్రాంత ప్రజలు ఎదుర్కుంటున్న వివిధ సమస్యలపై గళమెత్తి పరిష్కరించాలని ప్రభుత్వం దృష్టికి తెచ్చారన్నారు. ముఖ్యంగా గ్రోత్ సెంటర్, సాగునీటి పథకాలు, రహదారుల అభివృద్ధి, పాడిపశువుల సమస్యలు కూడా ప్రభుత్వం దృష్టికి తీస ఎకువెళ్లారన్నారు. అంతే కాకుండా అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే బేబీనాయన పని తీరుకు 4వ స్థానం పొందడం ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం కార్యకర్త పోలినాయుడు కూడా పాల్గొన్నారు.

## మహా చండీ దేవిగా పూజలు అందుకున్న దుర్గమ్మ





**లక్క వరపు కోట సెప్టెంబర్ 28 (మేజర్ న్యూస్) :** మండలం లో పలు గ్రామాలలో జరుగుతున్న దేవి నవ రాత్రి ఉత్సవాలలో భాగంగా అదివారం అమ్మ వారు మహా చండీ దేవి అవతారం లో పూజలు అందుకున్నారు కొట్యాడ తలారి జమ్మదేవీపేట చందులూరు రంగరాయపురం గ్రామాలలో అధివారం జరిగిన పూజలలో భక్తులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు ఎల్ కోట మండల కేంద్రం లోని శ్రీ సీతారామ ఆలయ ప్రాంగణం లో జరుగురున్న దేవి నవరాత్రి వెంకటేశ్వర దివ్యోత్సవాలలో భాగంగా శనివారం అమ్మ వారు శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి గా పూజలు అందుకుంది ఆలాగే వెంకటేశ్వర స్వామి పద్మమ్మ మంగమ్మ లకు ఉయ్యాల సేవా శ్రీ హరి శర్మ ఆధ్వర్యంలో భక్తులు చేయగా వెంకటేశ్వర స్వామి మహిమలను భక్తులకు శ్రీ హరి శర్మ తెలియజేసారు అది వారం మహా చండీ దేవి గా అమ్మ వారికీ పూజలు శ్రీ నాదు పెదబాబు పద్మావతి దంపతులు కుటుంబ సబ్యులు నిర్వహించడం జరిగింది అలాగేసౌర పాసు పత హెూమం నిర్వహించారు సాయంత్రంజరిగిన సామూహిక కుంకుమ పూజలో మహిళలు అధిక సంఖ్య లో పాల్గొన్నారు ఈ సందర్భంగా శ్రీ హరి శర్మ మాట్లాడుతూ మనం అమ్మ వారికీ లేదా ఏ దైవం కీ ఎంతగా పూజలు చేసినా ఏకగ్రత లేని పూజలు వ్యర్థం అని అలాగే మనసులో మానవత్వం పేదలు నిర్భగ్యులకు సహాయం చేసేదయా గుణం లేక పోతే అలాంటి వారికి దైవ కృప తో పాటు మన:శాంతి లభించదు అనిఇతరుల పై ఈర్ష్య ద్వేషం తో వుంటూ ఇతరుల నాశనం కోరుకునే వారు ఎప్పుడూ బాగుపడరు అని మన శ్రేయస్సు కోరుకునే వారిని ఎప్పుడు భాధ పెట్టకూడదు అని శ్రీ హరి శర్మ తెలిపారు.

## సీఎం పర్యటన విజయవంతం చేయాలి

### రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు రంధి అర్జున్ మహేశ్వరరావు



**దత్తిరాజేరు (మేజర్ న్యూస్) :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన విజయవంతం చేయాలని రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు రంధి అర్జున్ మహేశ్వర సూచించారు. మండలంలో దత్తి గ్రామంలో ఆదివారం స్థానిక మండల నాయకులు తో కలిసి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఈయన మాట్లాడారు. రాష్ట్ర మంత్రివర్యులు కొండపల్లి శ్రీనివాస్ అభ్యర్థన మేరకు గజపతినగరం నియోజకవర్గం దత్తిరాజేరు మండలంలో తొలిసారి సీఎం పర్యటను ఖరారు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మండలంలో దత్తి గ్రామంలో సీఎం చేతుల మీదగా పింఛన్లు పంపిణీ కార్యక్రమం, అనంతరం సమావేశము నిర్వహించడం జరుగుతుందని, ఈకార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల పార్టీ అధ్యక్షుడు చప్ప చంద్రశేఖర రావు, గంట్యాడ మండల పార్టీ అధ్యక్షుడు, కొండపల్లి భాస్కరరావు, రాష్ట్ర కొప్పల వెలమ సంఘ డైరెక్టర్ అల్లు విజయ్ కుమార్, తాటిపూడి రిజర్వాయర్ చైర్మన్ జగన్నాథం, గంట్యాడ మండల పార్టీ ఉపాధ్యక్షులు శ్రీనివాసరావు, మాజీ వైస్ ఎంపీపీ పెద్దింటి మోహన్ రావు, స్థానిక నాయకులు బోడ సింగి సత్తిబాబు, బెజవాడ బంగారు నాయుడు, మిత్తి రెడ్డి ఈశ్వరరావు, వంగపండు కృష్ణమూర్తి నాయుడు మజ్జి మహేష్, చెల్లూరు అప్పలనాయుడు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంట వెంకటలక్ష్మి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# నేడు మండల కేంద్రంలో డిజిటల్ బుక్ ఆవిష్కరణ

**- జడ్పీ వైస్ చైర్మన్ బాపూజీ నాయుడు,వైకాపా కన్వీనర్ అచ్యుతరావులు**

**- వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కార్యక్రమం**

**- వైకాపా నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలి**

**- మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అచ్యుతరావు**

**గరుగుబిల్లి, సెప్టెంబర్ 28, మేజర్‌న్యూస్:** అన్యాయానికి గురవుతున్న వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కోసం మాజీ ముఖ్యమంత్రివర్యులు మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం గరుగుబిల్లి మండల కేంద్రంలో డిజిటల్ రెడ్ బుక్ ను ఆవిష్కరించడం జరుగుతోందని మండల వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతిరెడ్డి అచ్యుతరావు తెలిపారు. ఈమేరకు మండల పరిధిలోని నాగూరు గ్రామంలో ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. పార్వతీపురం మన్యం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శత్రు చర్ల పరీక్షిత్ రాజు, మాజీ ఉప ముఖ్యమంత్రి వర్యులు పాముల పుష్పశ్రీవాణి పిలుపు మేరకు డిజిటల్ బుక్ ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్



చైర్మన్ మరిశర్ల బాపూ జీనాయుడు హాజరుకానున్నారని మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేతిరెడ్డి అచ్యుతరావు వెల్లడించారు. డిజిటల్ బుక్ ఆవి ష్కరణ కార్యక్రమంకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చెందిన ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు ,నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని వైకాపా కన్వీ నర్ అచ్యుతరావు కోరారు.

# విద్యార్థులు గ్రంథాలయాలను వినియోగించుకోవాలి

**గరుగుబిల్లి, సెప్టెంబర్ 28, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదేశాల మేరకు ఆదివారం చదవడం మాకిష్టం కార్య క్రమంను నిర్వహించారు. ఈ సంద ర్భంగా చదవడం మాకిష్టం కార్యక్ర మంతో పాటు విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించారు. అనంత రం శాఖా గ్రంథాలయం నిర్వాహ కులు నల్ల మధుసూదనరావు మాట్లాడుతూ గ్రంథాలయాల్లో విద్యార్థులకు ఉపయోగపడే పలురకాల పుస్తకాలు ఉన్నా యని వీటిని చదువుకోవాలని కోరారు. పోటీ పరీక్షలకు ఉపయోగ పడే పుస్తకాలు సిద్ధంగా ఉన్నాయ న్నారు. గ్రంథాలయములో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదేశాలు మేరకు నిర్వహిస్తున్న చదవడం మాకిష్టం కార్యక్రమమును విజయవంతంగా నిర్వహించడంతో పాటు విద్యా ర్థులకు ఆటలపోటీలు తోపాటు చదువుపై ఆసక్తి కలిగిం చేలా పలు కార్యక్రమాలు నిర్వహిం చడం జరిగిందన్నారు. చదవడం మాకిష్టం కార్యక్రమంలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని గ్రంథా లయం నిర్వాహకులు మధుసూద నరావు తెలిపారు. ఈకార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొ న్నారు.



# మహా చండీ అలంకారంలో శ్రీ కోటదుర్గమ్మవారు

**పాలకొండ, సెప్టెంబర్ 28, మేజర్ న్యూస్:** పాలకొండ శ్రీ కోట దుర్గ అమ్మవారు మహా చండీ అలంకారంలో ఆదివారం భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి మహాదివ్య రూపాన్ని దర్శించుకోవాలని ఉదయం నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. అమ్మవారి చండీగ రూపాన్ని చూసిన భక్తులు పులకరించి పోయారు. ఓపక్క భక్తులు బిందె దీపాలు సమర్పించి తమ కోరికల సాధనకు పూజలు చేశారు. మరోవైపు భక్తులు సంబరాలు జరుపుకుంటూ "జై కోటదుర్గమ్మ" నినాదాలతో ఆలయ ప్రాంగణం మార్మోగిపోయింది.



**అమ్మవారి ప్రాధాన్యత:**

చండీ రూపంలో దర్శనమిచ్చే శ్రీ కోట దుర్గ అమ్మవారు దుష్టశక్తులను సంహరించి భక్తులకు శాంతి, ఐశ్వర్యం, ఆరోగ్యం ప్రసాదిస్తారని పురాణాలు చెబుతున్నాయి. అమ్మవారిని నమ్మి దీపారాధన, బిందె దీపాలు సమర్పించే వారికి శుభకార్యాలు సాఫల్యం చేకూరుతాయని విశ్వాసం ఉంది. కోట దుర్గ అమ్మవారికి భక్తులు ఘటాలు సమర్పిస్తూ ఘనంగా సంబరాలు జరుపుకుంటున్నారు. అమ్మవారి ఆలయం ప్రాంగణం భక్తుల నినాదాలతో మార్మోగిపోతోంది. సంప్రదాయబద్ధంగా అలంకరించిన ఘటాలను భక్తులు మేళ తాళాలతో అమ్మవారి రూపంలో గల అలంకరింపబడిన వేషగాళ్ల నృత్యాలతో మంగళ వాయిద్యాల మధ్య ఆలయానికి తీసుకువెళ్తూ భక్తిశ్రద్ధలతో సమర్పించారు. అమ్మవారికి ఘటాలు సమర్పించడం ద్వారా ఇంటింటా శాంతి, సౌభాగ్యం, ఆరోగ్యం కలుగుతాయని నమ్మకం. ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహిస్తూ భక్తులు ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కార్యనిర్వాహణాధికారి వివి సూర్యనారాయణ పర్యవేక్షించారు.

# కార్యకర్తలకు అండగా డిజిటల్ బుక్

**: ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్**



**పాలకొండ, సెప్టెంబర్ 28, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు పాలవలస విక్రాంత్ స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి డిజిటల్ బుక్ ను పాలకొండలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వంలో అన్యాయానికి గురవుతున్న కార్యకర్తలకు ఈ డిజిటల్ బుక్ ద్వారా అండగా నిలుస్తున్నట్టు తెలిపారు. ప్రజాప్రభుత్వం అంటే సంక్షేమం, అభివృద్ధిని పరిగణలోకి తీసుకోవాలి. అయితే, ఏపీలో కక్షాసాధింపు రాజకీయాలు జరుగుతున్నాయని, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వానికి వచ్చినప్పటి నుండి అరాచక పాలన కొనసాగుతోందని ఎమ్మెల్సీ విక్రాంత్ అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పెద్దపీట ఉండేలా, కష్టపడి పనిచేసే వారికి పార్టీ అండగా నిలుస్తుందని తెలిపారు. ఎవరికైనా అన్యాయం జరిగితే డిజిటల్ బుక్ లో నమోదు చేయమని తెలిపారు. ఈ కార్యక్రమం లో పట్టణ వైసీపీ అధ్యక్షులు వెలమల మన్మధ రావు, మండల పార్టీ అధ్యక్షులు కనపాక సూర్యప్రకాశరావు,వీరఘట్టం ఎంపిపి దమలపాటి వెంకట రమణ, పాలవలస దవాళేశ్వర రావు, లిలీ పుష్పనాదం,పొట్నూరు లక్ష్మణ రావు, పాపినాయుడు, తూముల లక్ష్మణ, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## ఇరిగేషన్, ఆర్ అండ్ బి శాఖ భవనాలు నిర్మించాలి

**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 28, మేజర్‌న్యూస్:** గుమ్మలక్ష్మీపురంలో ఆర్ అండ్ బి, ఇరిగేషన్, అటవీశాఖ భవనాలు నిర్మించి ఆయా శాఖ అధికారులు స్థానికంగా ఉండి విధులు నిర్వహించేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. గతంలో నిర్మించిన భవనాలు పూర్తిగా శిథిలం అవడంతో అధికారుల స్థానికంగా విధులు నిర్వహించలేకపోతున్నారని పేర్కొన్నారు. దీంతో వీరుజిల్లా, డివిజన్ కేంద్రాల్లో ఉంటూ విధులు నిర్వహించడంతో ప్రజలకు అందుబాటులో లేకుండా పోతున్నారని అంటున్నారు. ఈ మేరకు ఆయా శాఖల భవనాలను నిర్మించి అధికారులు స్థానిక ఉండేలా చూడాలని గిరిజన ప్రాంత అభివృద్ధికి సహకరించాలని కోరుతున్నారు.

# జిల్లేడు కషాయం తయారీపై రైతులకు అవగాహన



**పాచిపెంట, సెప్టెంబర్ 28, మేజర్ న్యూస్:** అనేక పోషకాలతో కూడిన జిల్లేడు కషాయం పిచికారి ద్వారా పంటలలో పోషక లోపాలను సరిదిద్దవచ్చుని అంతేకాకుండా తొలి దశలో ఉన్న పురుగులు తెగుళ్లను కూడా నివారించవచ్చని మండల వ్యవసాయ శాఖ అధికారి కే తిరుపతిరావు అన్నారు. మండలంలో ఆదివారం సిఆర్పి తిరుపతి నాయుడు ఆధ్వర్యంలో పాంచాలి గ్రామంలో రైతు నడిపూరి బోడి నాయుడు 150 లీటర్ల జిల్లేడు ద్రావణాన్ని తయారు చేశారు. అలాగే మాతుమూరు గ్రామంలో రైతు అల్లు గోవిందా తయారుచేసిన 200 లీటర్ల జిల్లేడు ద్రావణాన్ని వరి పంటకు పిచికారి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ శాఖ అధికారి తిరుపతిరావు మాట్లాడుతూ జిల్లేడు ద్రావణం తయారీ చేయడం అతి సులువని ఒక్క రూపాయి కూడా ఖర్చు లేకుండానే కేవలం 20 కిలోల జిల్లేడు ఆకులను 200 లీటర్ల నీటిలో వేసి పది లీటర్ల ఆవు మూత్రం వేసి మూడు రోజులు మురగబట్టి వడగట్టి పిచికారీ చేసుకుంటే సరిపోతుందని తెలిపారు. అలాగే ప్రస్తుతం సాంబా మసూరి వరి రకానికి సుడిదోమ ఆశించిందని అక్కడక్కడ పిల్ల పురుగులు కనిపిస్తున్నాయని ఈ దశలో తూటి కాడ కషాయం పిచికారీ చేసుకుంటే సుడిదోమ ను పూర్తిగా నివారించుకోవచ్చని తెలిపారు. కషాయాలు తయారీ కోసం గ్రామ వ్యవసాయ సహాయకులను గాని గ్రామంలో ఉన్న ప్రకృతి వ్యవసాయ సిబ్బందిని గాని మండల వ్యవసాయ కార్యాలయాన్ని గానీ సంప్రదిస్తే దగ్గరుండి తయారు చేయించడం జరుగుతుందని అన్నారు. ఎలాంటి ఖర్చులు లేని కషాయాల ద్వారా నివారణ చర్యలు చేపడితే డబ్బు ఆదాతో పాటుగా ఆరోగ్యవంతమైన పంట పండించవచ్చని తెలిపారు.

# నేడు ఎంపీడీవో కార్యాలయంలో పి జి ఆర్ ఎస్ కార్యక్రమం

**: ఎంపీడీవో జి పైడితల్లి వెల్లడి**



**గరుగుబిల్లి, సెప్టెంబర్ 28, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్య లు పరిష్కారం నిమిత్తం మండల పరిషత్తు అభివృద్ధి కార్యాలయంలో సోమవారం నిర్వహించనున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమమును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి వెల్లడించారు. ఈమేరకు ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. ప్రతి సోమవారం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమమును నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మేరకు ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోరుతూ అర్జీలను అందజేయాలని తెలిపారు ప్రజల సమస్యలు తెలియజేసిన సమస్యలను ఆయా శాఖలకు సంబంధించిన ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు తగు చర్యలు చేపట్టనున్నామని ఎంపీడీవో పైడితల్లి పేర్కొన్నారు.

# దసరా నవరాత్రులు...సర్వం శక్తిమయం



**గరుగుబిల్లి, సెప్టెంబర్ 28, మేజర్‌న్యూస్:** యా దేవి సర్వభూతేషు శక్తి రూపేణ, శాంతి రూపేణ సంస్థితా నమస్తస్యై నమస్తస్యై నమస్తస్యై నమో నమః...దసరా నవరాత్రులలో భాగంగా అమ్మవారిని శక్తిస్వరూపం గా తలచి స్తోత్ర పాఠాలతో వేడుకగా పూజలు జరుపుతారని వేమకోటి వాస్తు జ్యోతిషాలయంకు చెందిన ప్రముఖ జ్యోతిష్య ప్రవీణ, వాస్తు ఆచార్య, సంఖ్యాశాస్త్ర విశారద మరియు సువర్ణ ఘంటా కంకణ ధారణ సన్మాన గ్రహీత వేమకోటి సుబ్బలక్ష్మీనరసింహశర్మ తెలియ జేశారు. ఈసందర్భంగా జ్యోతిష్య ప్రవీణ వేమకోటి సుబ్బలక్ష్మీనరసిం హశర్మ భక్తులు మరియు సూర్య దినపత్రిక పాఠకులకు దసరా పండు గ విశిష్టతను,దుర్గా నవరాత్రుల ప్రాముఖ్యతను వివరించారు. దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగముగా ఏడవ రోజు సరస్వతీ పూజ చేయ డం జరుగుతుందని సంఖ్యా శాస్త్ర ము ప్రకారం సంఖ్యకు అధిపతి కేతువు అని సరస్వతి దేవిని పూజిస్తే జ్ఞానముతో పాటు మోక్షం సిద్ధిస్తుం దన్నారు. మహాష్టమి, దుర్గాష్టమి అస్తమాతృకలు రూపముతో అష్ట భుజి దుర్గ దర్శనం ఇస్తుందన్నారు. నవరాత్రులు, నవదుర్గలు దుర్గ సప్తశతితో అక్షరాల సంఖ్య (9531) సంఖ్యా శాస్త్రం ప్రకారం 9 నవమి వస్తుందన్నారు. దసరా నవరాత్రులు ప్రతి సంవత్సరం శరదృతువులో ఆశ్వీయుజ శుద్ధ పాడ్యమి నుంచి దశమి వరకు జరుగుతాయని అందుకె వీటిని శరన్నవరాత్రులని అంటారని తెలి పారు. భక్తుల కొంగు బంగారమై కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పూజలు అందుకుంటు న్న దుర్గాదేవి పద కొండు అలంకా రాలలో భక్తులకు దర్శనము ఇవ్వను న్నారు. దుర్గాదేవిని ఆదిశక్తి స్వరూ పంగా భక్తులు కొలుస్తారని సమస్త చరాచర జగత్తుకు ఆధార భూత మైనది శక్తి మాత్రమేనని నమ్ముతా రని తెలిపారు. నవ రాత్రులలో అమ్మవారిని శక్తి స్వరూపముగా తలచి స్తోత్ర పాఠాలతో వేడుకగా పూజలు జరుపుతారు...హరిహర బ్రహ్మేంద్రాది దేవతల చేత పూజలు అందుకునే దుర్గాదేవి మహిషాసుర సంహారం కోసం అవతరించిందని మహిషాసురునితో తొమ్మిది రోజులు హోరాహోరీ యుద్ధం తరువాత మహిషాసురుడిని సంహరించడం జరిగిందన్నారు. లోకానికి మహిషాసు రుని పీడ విరగడైనందుకు ఆశ్వీయు జ శుద్ధ దశమిని విజయదశమిగా పాటించడం ఆనవాయితీగా వస్తోం దని పురాణాలు చెబుతున్నాయని ఎస్ వి ఎల్ ఎన్ శర్మ వెల్లడించారు. దుర్గా దుర్గా అంటే చాలు జీవన్ముక్తి కలుగుతుందని తెలిపారు. అదే విధముగా దుర్గతులను నాశనం చేస్తుంది, ఐశ్వర్యము సిరిసంప దలను ఇస్తుందని చండీ సప్తశత (దుర్గా సప్తశతి)లో చెప్పబడిందని జ్యోతిష్య ప్రవీణ వేమకోటి సుబ్బ లక్ష్మీనరసింహశర్మ భక్తులకు వివ రించారు.

# ఆదివాసీ మహిళ మర్రి నవ్యకు ఏరువాక ఫౌండేషన్ అవార్డు ప్రధానం

**- గుంటూరు కేఎల్ యూనివర్సిటీలో కిసాన్**



**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 28, మేజర్‌న్యూస్:** ఏరువాక ఫౌండేషన్ వారు నిర్వహించిన కిసాన్ మహోత్సవం 2025 ఎక్సలెన్స్ అవార్డ్స్ ఉత్సవాలలో భాగంగా గుమ్మలక్ష్మీపురం మండలం, వంజరాపు గూడ గ్రామానికి చెందిన మర్రి నవ్యకు ఏరువాక ఫౌండేషన్ అవార్డును ప్రధానం చేశారు. ఎటువంటి రసాయనాలు కలపకుండా సేంద్రీయ ఎరువులతో పండించే స్వచ్ఛమైన చిరుధాన్యాలతో వివిధ రకాల రుచికరమైన ఉత్పత్తుల తయారీకి గాను నవ్యకు ఈ అవార్డు ప్రధానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. పార్వతీపురం మన్యం జిల్లా,గుమ్మలక్ష్మీపురం మండలం,పి.ఆమిటి పంచాయతీ, వంజరపుగూడ గ్రామానికి చెందిన ఎస్టీ(గదబ)పీవీటీజి మహిళ మర్రి నవ్యకు ఉత్తమ అవార్డు లభించడం ఎంతో గర్వకారణం అని అన్నారు. ఈ సందర్భంగా ఏరువాక ఫౌండేషన్ వారు మర్రి నవ్య ను అభినందిస్తూ మెమొంటోను బహుకరించి దుస్సాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ అవార్డు అందుకున్న నవ్య ను గ్రామస్తులు,స్నేహితులు,బంధువులు, గిరిజనులు అభినందనలు తెలుపుతూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# మన్యం జిల్లాకు రెగ్యులర్ డిఈఓ ను నియమించాలి

**గుమ్మలక్ష్మీ పురం, సెప్టెంబర్ 28, మేజర్‌న్యూస్:** పార్వతీపురం మన్యం జిల్లాకు రెగ్యులర్ డీఈవో ను నియమించాలని, డీఈవో కార్యాలయంలో పనిచేస్తున్న శంకర్రావు డెప్యుటేషన్ రద్దు చేసి విద్యా శాఖపై వస్తున్న అనేక ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బాధ్యత లేని విద్యా శాఖ, జిల్లా మంత్రి, జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి, జిల్లా కు చెందిన ఎమ్మెల్యేలు బాధ్యత లేకుండా ఉండడం వల్లే ఈ పరిస్థితి అని రంజిత్ కుమార్ అన్నారు. కలిసి వచ్చే అన్ని విద్యార్థి, గిరిజన, ప్రజా సంఘాలను కలుపుకొని అక్టోబర్ 6 న పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తామని రంజిత్ కుమార్ తెలిపారు. గత నాలుగు రోజుల్లో ఇద్దరు విద్యార్థినుల మృతి పై సమగ్ర విచారణ జరిపించాలని రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు.

# కొండోమ్స్ వాడి సుఖ వ్యాధులకు దూరంగా ఉండాలి

**: వై డి వో నెట్వర్క్ ఔట్రిచ్ వర్కర్ గీతారాణి.**



**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 28, మేజర్‌న్యూస్:** యువత సుఖ వ్యాధులకు దూరంగా ఉండాలంటే కండోమ్స్ ను వాడాలని వై డి వోస్ నెట్వర్క్ అవుట్ రీచ్ వర్కర్ గీతారాణి అన్నారు. ఆదివారం గీతారాణి ఆధ్వర్యంలో కురుపాం బస్టాండ్ ఆవరణ లోను, బుడ్డెంఖర్జ, రావాడ రోడ్డు జంక్షన్ తదితర గ్రామాల్లో ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజషన్ (ఏపీ శాక్స్) ఆదేశాలు మేరకు ఐఇసి డిజిటల్ స్క్రీన్ వాహనం ద్వారా అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. వివిధ పబ్లిక్ ప్రదేశాలు మరియు జన సమూహం వున్న ప్రదేశాలు లలో ఐ ఇ సీ డిజిటల్ స్క్రీన్ ద్వారా ( ప్రసార రథం) ద్వారా హె ఐ వి /ఎయిడ్స్ ఎలా వస్తుంది, ఎన్ని మార్గాలు ద్వారా వస్తుంది అని వివరించారు. కండోమ్ వాడకం పైన మరియు సుఖ వ్యాధులు కోసం మరియు టీబీ వ్యాధి రాకుండా సినిమా రూపంలో ప్రదర్శన చేపట్టారు. నేటి యువత సక్రమ మార్గాల్లో పయనించి సుఖ వ్యాధులకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమం లో వై డి ఓ నెట్వర్క్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# నాగూరులో పూర్వ విద్యార్థుల అపూర్వకలయిక



**గరుగుబిల్లి, సెప్టెంబర్ 28, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని నాగూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2006- 2007 సంవత్సరం మధ్యలో పదవతరగతి చదువుకున్న "పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక" కార్యక్రమంను ఆదివారం ఘనంగా నిర్వ హించా రు. ఈసందర్భంగా నాగూరు గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో చదువుకున్న నాగూరు, తురకనాయుడువలస, చిలకాం, దత్తివలస, సాంబన్నవలస, ఖడ్గ వలస పిట్టలమెట్ట, సంతోషపురం గ్రామాలకు చెందిన పూర్వ విద్యా ర్థుల అపూర్వకలయిక నిర్వహించిన సందర్భంగా చదువుకున్న రోజులలో తమ పాత జ్ఞాపకాలను గుర్తు చేసు కున్నారు. అదే విధంగా విద్యార్థులు ఒకరి నొకరు కలుసుకుని వారి వారి కుటుంబ పరిస్థితులు మరియు , యోగ క్షేమాలను అడిగి తెలుసుకు న్నారు. పాఠశాలలో విద్య నభ్య సించిన రోజులలో గత స్మృతులను నెమరు వేసుకున్నారు. పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక సంద ర్భముగా పాఠశాలలో చదువుకున్న విద్యార్థులందరము ఒకే చోట కల వడం తమకెంతో ఆనందంగా ఉందని ఈసందర్భంగా పేర్కొన్నారు. పూర్వ విద్యార్థులు అక్కేన నారా యణరావు, వైకుంఠరావు, వాసు, అచ్యుతరావు, ఇందుమతి ,మీనా, సుధారాణి, సింహాచలమమ్మ తది తరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పథంలో రావుపల్లి గ్రామ పంచాయతీ



గరుగుబిల్లి, సెప్టెంబర్ 28, మేజర్ న్యూస్:గ్రామ పంచాయతీ సర్పంచ్ గా ఎన్నికైన నాటి నుంచి ప్రజా సంక్షే మమే ధ్యేయంగా పని చేస్తూ ప్రభుత్వం నుంచి మంజూరు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడంతో పాటు...పెద్ద ఎత్తున గ్రామాభివృద్ధికి తన వంతు కృషి చేయడం...తనకు ఎన్ని పనులు ఉన్నా వాటిని పక్కన పెట్టి ఆధ్యా త్మిక కార్యక్రమాల్లో తాను పాల్గొంటూ ప్రజలు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో పాల్గొనేలా తన వంతు కృషి చేయడం...ప్రజా సహ కారముతో సేవా కార్యక్రమాలను చేపట్టడంలో తనకు తానే సాటి అని నిరూపించుకున్నారు మండల పరిధి లోని రావుపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్). గ్రామాభివృద్ధితో పాటు ఆధ్యాత్మిక మరియు సేవా కార్యక్ర మాలను చేపడుతూ ప్రజాభిమాన ము ను చూర గొన్నారనడంలో అతి శయోక్తి లేదు. గ్రామ పంచాయతీ సర్పంచ్ గా బొంతాడ మహేశ్వర రావు (మహేష్)ను ప్రజలు ఎన్ను కున్న అనంతరము ముందుగా గ్రామంలోని సమస్యలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పరిష్కారానికి తన వంతు కృషి చేశారు. ప్రజా సమ స్యలను ఎప్పటికప్పుడు తెలుసు కుంటూ ప్రజా ప్రతినిధులు మరియు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తూ ప్రజల నుండి ప్రశంసలు అందుకున్నారు. గ్రామ పంచాయతీ పరిధిలో అవసరమైన చోట కల్వ ర్టులు నిర్మాణం, సిమెంట్ రహ దారులు నిర్మాణం చేపట్టడంతో పాటు సీజనల్ వ్యాధులు ప్రబల కుండా ఉండేలా ఎప్పటి కప్పుడు పారిశుధ్యం మెరుగుపరిచేందుకు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారు గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్). అదే విధంగా గ్రామ పంచాయతీ పరిధిలో పచ్చదనం ఫరిడవిల్లేలా ప్రజల సహ కారంతో మొక్కలు నాటే కార్యక్ర మమును చేపట్టారు. మొక్కలు పాడవ్వకుండా ఉండేలా చుట్టూ కంచెను ఏర్పాటు చేయించారు. ముఖ్యంగా రైతులు గత కొన్నేళ్లుగా దేసూరి గెడ్డ వరద ఉధృతికి వరి పంటలు నీటి ముంపునకు గురవ్వ డంతో ఈసమస్యను పరిష్కరిం చేందుకు సర్పంచ్ బొంతాడ మహేశ్వ రరావు (మహేష్) ప్రత్యేక దృష్టి సారించారు. ఈసమస్య పరిష్కారంకై ఇటీవల ప్రజా ప్రతినిధులుతోపాటు జిల్లా అధికారులు దృష్టికి తీసుకు వెళ్లారు. ఈసందర్భంగా గ్రామ పంచా యతీ సర్పంచ్ బొంతాడ మహేష్ మాట్లాడుతూ ప్రజల సహకారంతో గ్రామ పంచాయితీ అభివృద్ధికి ఎంతో కృషి చేయడం జరిగిందని పేర్కొన్నా రు. పంచాయతీలో అవసరమైన చోట స్లాబ్ కల్వర్టులు నిర్మాణం చేప ట్టడంతో పాటు సిమెంట్ రహదారు లు నిర్మాణం చేపట్టడం జరిగింద న్నారు. గత కొన్నేళ్లుగా దేసూరి గెడ్డ సమస్యతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈసమస్యను పరిష్కరించడమే తన ప్రధాన కర్తవ్య మని తెలిపారు.

## డిజిటల్ బుక్ కార్యకర్తలకు శ్రీరామ రక్ష

**– 'నరసన్నపేట'లో డిజిటల్ బుక్ ఆవిష్కరణలి**



**నరసన్నపేట, సెప్టెంబర్ 28, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వంలో అన్యాయానికి గురవుతున్న కార్యకర్తలకు అండగా నిలవడానికే ' మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి డిజిటల్ బుక్' ఓపెన్ చేశారని... అన్యాయం జరిగిన కార్యకర్తలందరూ ఈ డిజిటల్ బుక్ లో నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆదివారం నరసన్నపేట వైఎస్ఆర్సిపి కార్యాలయంలో డిజిటల్ బుక్ ను ఎంపీపీలు ఆరంగి మురళీధర్, ముద్దాడ బైరాగినాయుడు , పార్టీ అధ్యక్షులు కసుసు సీతారాం, కణతి కృష్ణారావు లు ఆవిష్కరించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 15 నెలలుగా అరాచక పాలన సాగుతోందన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులును, కార్యకర్తలను, వైసీపీ హయాంలో పనిచేసిన అధికారులపై అక్రమ కేసులు పెడుతూ అనాగరికంగా వ్యవహరిస్తున్నారు. ఎవరికి అన్యాయం జరిగినా 'డిజిటల్ బుక్'లో నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు గురుగుపల్లి రమణి, పొందర కూరుకుల విభాగం అదక్షులు రాజాపు అప్పన్న, డి ఎల్ డి ఏ అధ్యక్షులు నక్క తులసి రావు, జిల్లా పార్టీ కార్యదర్శి మొజ్జాడ శ్యామలరావు, వైస్ ఎంపీపీ పాగొటి రాజారావు, పతివాడ గిరీశ్వరరావు, కె సి హెచ్ బి గుప్తా, జుత్తు నేతాజీ, ధర్మాన జగన్ ,ధర్మాన రమణ, పొన్నాన ముసలినాయుడు, కల్లేపల్లి లక్ష్మణరావు, బబ్బోది ఈశ్వరరావు ,కోటిపల్లి శ్రీనివాసరావు, పట్ట ఠాగూర్, మూకళ్ళ సత్యం, తదితరులు పాల్గొన్నారు

# మహిళా ట్రైనీ పోస్టులకు ఇంటర్వ్యూలు

**– ఉద్యోగం, ఉన్నత విద్యకు ప్రోత్సాహం**

**శ్రీకాకుళం, సెప్టెంబర్ 28, మేజర్‌న్యూస్:** నగరంలోని బలగలో ఉన్న ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ కేంద్రం బలగలో సెప్టెంబరు 27న టాటా అడ్వాన్స్డ్ సిస్టమ్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో మహిళా విభాగంలో ట్రైనీ పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహించారు. డూల్ వెట్, టాటా స్ట్రైవ్ బృందాల సహకారంతో, బలగ ఐటీఐ ప్రిన్సిపాల్ గొండు శంకర్ పర్యవేక్షణలో ఈ ఇంటర్వ్యూలు విజయవంతంగా జరిగాయి. మహిళల కోసం పర్మినెంట్ విభాగంలో టాటా అడ్వాన్స్డ్ సిస్టమ్స్ లిమిటెడ్ ఇంటర్వ్యూలు నిర్వహించడం ఇదే మొదటిసారి కావడం విశేషం.

**ఎమ్మెల్యే చొరవతో ప్రోత్సాహం:**

శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ ప్రత్యేక చొరవతో, ఇంటర్వ్యూలలో ఎంపికైన అభ్యర్థులకు ఉద్యోగంతో పాటు ఉన్నత విద్యలకు కూడా టాటా కంపెనీ ప్రోత్సహిస్తుందని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. పర్మినెంట్ ఉద్యోగాలతో పాటు ఉన్నత చదువులను ప్రోత్సహిస్తున్నట్లు కంపెనీ ప్రతినిధులు ప్రకటించడంపై హాజరైన మహిళా అభ్యర్థులు తీవ్ర సంతోషం వ్యక్తం చేశారు. ఈ ఇంటర్వ్యూలకు మొత్తం 55 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో టాటా అడ్వాన్స్డ్ సిస్టమ్స్ లిమిటెడ్, హెచ్.ఆర్.బృందం ప్రతినిధులు, టాటా స్ట్రైవ్, డూల్ వీట్ బృందం సభ్యులు, టీడీపీ నాయకురాలు అంబటి లక్ష్మీ రాజ్యం, ఏడీ డీఎల్టీసీ రామ్ మోహన్, టీపీవో డీఎల్టీసీ రఘురామ్, తదితరులు పాల్గొన్నారు. మహిళా సాధికారతకు, నైపుణ్యాభివృద్ధికి ఈ ప్రయత్నం ఒక కీలకమైన ముందడుగుగా పరిగణించనుంది.



## ప్రకృతి వ్యవసాయం పిలుస్తుంది

**నరసన్నపేట, సెప్టెంబర్ 28, మేజర్‌న్యూస్:** ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ పూజారి. సత్యనారాయణ సాం ం ద ్య ం లో నరసన్నపేట మండలం దేవాది గ్రామంలో గొండు. సూర్యారావు, గొండు. లక్ష్మణరావు బాగిరెడ్డి. రామారావు, యాల్ల. రాజ్యలక్ష్మి, సిమ్మ .శ్రీనివాసరావు, ధర్మాన. నరసింహులు, గంగరాపు. వెంకటరమణ, ధర్మాన శ్రీరాములు ప్రకృతి వ్యవసాయ రైతులతో వరి పొలాల్లో సామూహికంగా 35 ఎకరాలుకు జిల్లేడు ద్రావణం డ్రోన్ తో స్ప్రేయింగ్ చేయడం జరిగింది. జిల్లేడు ద్రావణం పిచికారి చేయడం వల్లన వరి పంటలో రసం పిలిచే పురుగుల నివారిస్తాయి. అలాగే పంట గ్రోత్ పెరిగి, చేను నల్లగామారి ,గింజ నాణ్యత పెరిగి మొక్కకి నత్రజని, భాస్వరం పొటాషియం అందిస్తుంది. ముఖ్యంగా రసాయన ఎరువుల లేని లోటు తీరుస్తుంది. అలాగే డ్రోన్ వల్ల రైతుకు ఖర్చు తగ్గుతుంది. తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో డ్రోన్ సహాయంతో స్ప్రేయింగ్ చేయవచ్చుఅని ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ తోట. రమణ రైతుకు ప్రకృతి వ్యవసాయంపై సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కే రాజేశ్వరమ్మ, కమలమ్మ, గ్రామ రైతులు పాల్గొన్నారు.



## శక్తి యాప్ మహిళలకు సంపూర్ణ రక్షణ



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 28, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం పట్టణంలోని అరసవల్లి సూర్యనారాయణ స్వామి దేవాలయంలో శక్తి యాప్ అవగాహన కార్యక్రమాన్ని శక్తి టీం ఏ ఎస్ ఐ అరుణ కుమారి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. శక్తి యాప్ ఉపయోగాలు, సాంకేతిక పరిజ్ఞానం, యాప్లో టోల్ ఫ్రీ నెంబర్లు వివరాలు మహిళలకు తెలియజేశారు. మహిళలచే శక్తి యాప్ డౌన్లోడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళా రక్షణకు శక్తి యాప్ తోడుగా ఉంటుందని, ప్రతి మహిళా తన చరవాణిలో శక్తి యాప్ను తప్పనిసరిగా కలిగి ఉండాలని, ఆపద సమయంలో ఆసరాగా ఉంటుందని టీం సభ్యులు వివరించారు. మహిళా అక్రమ రవాణా, బాలికా సంరక్షణ చట్టాలు, పోక్సో చట్టం, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టీం సభ్యులు పాల్గొన్నారు.

# ఎర్రన్న విద్యా సంకల్పం ఆర్.ఆర్.బి, గ్రూప్ డి మాక్ టెస్ట్ కు విశేష స్పందన

**శ్రీకాకుళం, సెప్టెంబర్ 28, మేజర్‌న్యూస్:** కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు చేపట్టిన ప్రతిష్టాత్మక కార్యక్రమం ఎర్రన్న విద్యా సంకల్పం లో భాగంగా ఆర్.ఆర్.బి, గ్రూప్ డి అభ్యర్థుల కోసం ఏర్పాటు చేసిన కంప్యూటర్ బేస్డ్ మాక్ టెస్ట్ కు విశేష స్పందన లభిస్తోంది. ఆదివారం నాడు శ్రీకాకుళం నగరంలోని కాకినాడ ఆదిత్య కళాశాలలో జరిగిన మాక్ టెస్ట్ ను రాసిన విద్యార్థులు పరీక్ష నిర్వహణ తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఆర్.ఆర్.బి, గ్రూప్ డి ప్రధాన పరీక్షకు సన్నద్ధం చేసే దిశగా మాక్ టెస్ట్ ను నిర్వహిస్తున్నామని, ఇందుకు రిజిస్ట్రేషన్లు చేసుకోవాలని కొద్ది రోజుల క్రితం నిర్వాహకులు ప్రకటన విడుదల చేశారు. ప్రకటన వేలువడటమే తరువాయి.. వెల్లువలా రిజిస్ట్రేషన్లు పోటెత్తాయి.. ఇందుకోసం పూర్తి స్థాయి ఏర్పాట్లు చేసిన నిర్వాహకులు అత్యంత పకడ్బందిగా ఆదివారం రోజున ఈ కంప్యూటర్ ఆధారిత పరీక్షను నిర్వహించారు. ఎర్రన్న విద్యా సంకల్పంలో భాగంగా జిల్లాలో నిరుద్యోగు లకు ఉపాధి చేరువ చేసే మార్గాలను దగ్గర చేస్తున్నారు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, డిఎస్సి, గ్రూప్స్, కానిస్టేబుల్, ఆర్.ఆర్.బి ఇలా పోటీ పరీక్షలు అన్నింటికీ సమాయత్తం అయ్యేలా యువతను సన్నద్ధం చేస్తున్నారు. ఇందుకోసం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి సైతం యువత తరలివస్తున్నారు. మాక్ టెస్టు నిర్వహించడం, అందులో ఉత్తీర్ణత సాధించిన వారికి అవసరమైన మెటీరియల్ అందివ్వడం, నిష్ణాతులచే తరగతులు చెప్పించడం, పరీక్షకు సన్నద్ధమయ్యేలా వారిని తీర్చిదిద్దే భాధ్యత ఎర్రన్న సంకల్పం చేపట్టింది. సత్ఫలితాల సాధన దిశగా కార్యక్రమం దిగ్విజయంగా సాగుతోంది. ఇప్పటికే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే వివిధ పోటీ పరీక్షల్లో ఎర్రన్న విద్యా సంకల్పం విద్యార్థులు స్పష్టమైన ఫలితాలు సాధించడం ఇందుకు నిదర్శనంగా మారుతోంది. తాజాగా ఆదివారం రోజున జరిగిన కంప్యూటర్ బేస్డ్ మాక్ టెస్ట్ లో మొత్తంగా



244 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఆర్.ఆర్.బి కి తీసిపోని స్థాయిలో పరీక్షను నిర్వహించారని, ప్రశ్నాపత్రం కూడా ఆర్.ఆర్.బి స్థాయి విలువలతో ఉందని తెలిపారు. ప్రధాన పరీక్షలలో మంచి మార్కులు సాధించడానికి ఈ మాక్ టెస్టులు ఉపయుక్తంగా ఉన్నాయని స్పష్టం చేశారు. ఇలాంటి పరీక్షను ఏర్పాటు చేసిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# క్రీడలు శారీంక ఆనందాన్ని కలిగిస్తాయి

**- ఎన్ ఎఫ్ ఐ ఆర్ వర్కింగ్ కమిటీ మెంబర్ రాజశేఖర్**

**- పలాస రైల్వే గ్రౌండ్ లో ఇంటర్ స్టేట్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం**



**పలాస, సెప్టెంబర్ 28, మేజర్‌న్యూస్:** క్రీడలు శారీరక మానసిక ఆనందాన్ని కలిగిస్తాయని ఎన్ ఎఫ్ ఐ ఆర్ వర్కింగ్ కమిటీ మెంబర్ సిర్ల రాజశేఖర్ అన్నారు. ఆదివారం పలాస రైల్వే గ్రౌండ్ లో ఇంటర్ స్టేట్ అండర్ 12 ఇయర్స్ క్రికెట్ ప్రారంభమైంది.ఇందులో 10 క్రికెట్ టీమ్ లు తలపడనున్నాయి.ఆంధ్ర,ఒరిస్సా క్రికెట్ అభిమానులు మరియు రైల్వే శ్రామిక్ కాంగ్రెస్ యూనియన్ నాయకులు పాల్గొని.. నరసన్నపేట యంగ్ క్రికెట్ అసోసియేషన్ వెర్సెస్ ఆర్ జే క్రికెట్ క్లబ్ పలాస మధ్య మ్యాచ్ ప్రారంభించారు.ఈ సిర్ల రాజశేఖర్ మాట్లాడుతూ ఆటలు మనిషికి మానసిక, శారీరికంగా ఆనందాన్నిస్తాయని తెలియజేశారు.గ్రీన్ ఆర్మీ అధ్యక్షులు బోనెల.గోపాల్ మాట్లాడుతూ క్రీడలు గెలుపు, ఓటమిలు మనుషుల ఎలా స్పందించాలి అనే విషయాన్ని తెలియజేస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఈస్ట్ కోస్ట్ రైల్వే శ్రామిక్ కాంగ్రెస్ యూనియన్ నాయకులు పి వి వి రావు,విక్రమ్ రామారావు,ఆర్ భీమారావు,బి వై బి ఎం నాయుడు,రవి చౌదరి దువ్వాడ, ఆర్ భాస్కర్ రావు,సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇలియాస్ అహ్మద్ డిస్ట్రిక్ట్ మెంటర్,క్రికెట్ కోచ్ లు జగదీష్, శ్రీనివాస్,ఇంటర్ స్టేట్ క్రికెట్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మో చేతి పంపులు మాయం...!

**- కళాశాల రహదారిలో పనిచేయని చేతి పంపు**



నరసన్నపేట సెప్టెంబర్ 28 మేజర్ న్యూస్: నరసన్నపేట కళాశాల రహదారిలోని చేతిపంపు గత వారం రోజులుగా పనిచేయడం లేదని స్థానికులు తెలియజేశారు. స్థానికులతో పాటు క్రీడాకారులు, వ్యాపారులకు కనీస అవసరమైన త్రాగునీరు అందించే ఈ చేతిపంపు పనిచేయకపోవడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో మారుతీ నగర్ జంక్షన్ వద్ద ఉన్న చేతి పంపు ఇలా కొన్ని రోజులు పని చేయకుండా చేసి పూర్తిగా కనుమరుగు చేశారని ఇక్కడ కూడా అలా జరుగుతుందేమో అని స్థానికులు ఆందోళనకు గురవుతున్నారు. కళాశాల రహదారి ప్రయాణికులకు వర్తకులకు, కళాశాల మైదానం క్రీడాకారులకు వాకర్స్కు ప్రధాన నీటి వనరు అయిన ఈ చేతిపంపు మరమ్మతులు నిర్వహించాలని వీరు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి చేతిపంపు మరమ్మత్తులు నిర్వహించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. నరసన్నపేట పట్టణంలో మారుతి నగర్ జంక్షన్, వైయస్సార్ విగ్రహం వద్ద ఉన్న గ్రామపంచాయతీ చేతిపంపు అధికారులు రాజకీయ నాయకుల సహకారంతో కనుమరుగు చేసినట్లే ఈ చేతిపంపు కూడా చేస్తారేమో అని స్థానికులు భయపడుతున్నారు. ప్రజా అవసరాలకు ఉపయోగపడే చేతిపంపులను అధికారుల నిర్లక్ష్యంతో కనుమరుగు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని క్రీడాకారులు, వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేశారు.

# శక్తి యాప్ అవగాహన కార్యక్రమం




**పోలాకి, సెప్టెంబర్ 28, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం పిన్నింటిపేట బస్టాండ్ సమీపంలో శక్తి యాప్ అవగాహన కార్యక్రమాన్ని శక్తి టీం టెక్కలి డివిజన్ ఇన్చార్జ్ ఎం గిరిధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మహిళా సంరక్షణ చట్టాలు, బాలికా సంరక్షణ చట్టాల గురించి వివరించారు. శక్తి యాప్ ఉపయోగాలు టోల్ ఫ్రీ నెంబర్ల పనితీరు సాంకేతిక పరిజ్ఞానం తెలియజేశారు. మానవ అక్రమ రవాణా, మత్తు పానీయాల అనర్థాలు, గంజాయి వినియోగము రవాణా పై ఉన్న నిషేధము వివరించారు. నేరం జరిగిన వెంటనే సమీపంలోని పోలీసులకు విషయాన్ని తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. మహిళలు తప్పనిసరిగా చరవాణిలో శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. టీం సభ్యులు నారాయణరావు, సీతమ్మ, జనా, జి ఎం ఎస్ కే పాల్గొన్నారు.

# పాలపోలమ్మ తల్లిని దర్శించుకున్న మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం దంపతులు



**ఆమదాలవలస, సెప్టెంబర్ 28, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస పట్టణంలో వెలసిన శ్రీ పాలపోలమ్మ తల్లి అమ్మవారిని మాజీ స్పీకర్, వైకాపా రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం కుటుంబ సభ్యులు ఆదివారం దర్శించుకున్నారు. శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రుల్లో భాగంగా ఏడవ రోజు చండిక దేవి అవతారంలో ఉన్న అమ్మవారిని తమ్మినేని సీతారాం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి కుటుంబం సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం చేసుకున్న అనంతరం తమ్మినేని సీతారాం దంపతులకు వేద ఆశీర్వచనం అందజేశారు .అనంతరం ఆలయ కమిటీ తీర్థ ప్రసాదాలు అందజేసి తమ్మినేని కుటుంబ సభ్యులకు ప్రత్యేక వస్త్రాలతో సత్కరించారు.

# కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి కొత్తమ్మతల్లి



పలాస, సెప్టెంబర్ 28, మేజర్ న్యూస్: కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి కొత్తమ్మతల్లి అని పలాస కాశీబుగ్గ పురపాలక సంఘం 19 వార్డు కౌన్సిల్ ప్రతినిధి శిష్టు గోపి అన్నారు.దుర్గా దేవి శరన్నవరాత్రులు సందర్భంగా పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ 19 వ వార్డు,సూదికొండ,శ్రీ కొత్తమ్మతల్లి ఆలయం వద్ద శ్రీ దుర్గా భవాని అమ్మవారి మండపాన్ని ఏర్పాటు చేసారు.కాలనీ వాసులు శరన్నవరాత్రులు పురస్కరించుకుని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రతి రోజూ కుంకుమ పూజలు నిర్వహించారు. పూజకమిటి వారి ఆధ్వర్యంలో ప్రజల సహకారం తో ఆదివారం అన్నప్రసాదం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు తో పాటు పరిసర ప్రాంతం ప్రజలు విరివిగా పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించి ఆ దుర్గాదేవి ఆశీస్సులు పొందారు.ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ పలాస-కాశీబుగ్గ పట్టణ అధ్యక్షులు,19 వ వార్డు కౌన్సిలర్ ప్రతినిధి శిష్టు.గోపీ, కాలనీ వాసులు సీపాన.ఈశ్వరరావు,బగాది.సింహాచలం, కొనారి.అది భవాని, బోనెల.శ్రీకాంత్ భవానీ, జోగి.పవన్ భవానీ, పినమింటి. ఎర్రన్నాయుడు భవానీ, లండ.నారాయణ భవానీ, సీపాన.శ్రీకాంత్, బోనెల.ప్రకాష్, కొనారి.శివ, దశి, డంబురు, పొట్టి.రామారావు, నిమ్మరావు తో పాటు స్థానిక యువకులు,మహిళలు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం




**టెక్కలి, సెప్టెంబర్ 28, మేజర్‌న్యూస్:** ప్రధాని నరేంద్ర మోదీ 75వ జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న కార్యక్రమాలలో భాగంగా బిజెపి మండల అధ్యక్షులు మరియు కోటబొమ్మాలి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జర్జన రాంజీ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అట్టాడ రవి బాబ్జి పాల్గొని జ్యోతి ప్రజ్వాల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత స్వచ్ఛందంగా ముందుకు రావడం నరేంద్ర మోదీని స్మరిస్తూ రక్తదానం చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రపంచానికి భారతదేశ గొప్పదనాన్ని చాటి చెప్పిన ఘనత మోడీకే దక్కిందన్నారు. ఆయన పాలనలో దేశ ప్రజలు సుభిక్షంగా వర్ధిల్లుతున్నారన్నారు. రాబోయే ఎన్నికలలో సైతం కేంద్రం,రాష్ట్రంలో బిజెపి జెండా ఎగరవేయడం ఖాయమన్నారు.అనంతరం మండల అధ్యక్షులు రాంజీ మాట్లాడుతూ ఈ రక్తదాన శిబిరంలో సుమారుగా స్వచ్ఛందంగా 15 యూనిట్లు రక్తాన్ని ఆసుపత్రికి అందజేసినట్లు తెలిపారు.ఈ రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నడుపురి లక్ష్మీనారాయణ,పోగ్రం ఇంచార్జ కొర్ర బాలకృష్ణ, జన్ని కుమారి,జిల్లా కార్యవర్గ సభ్యులు గుణ మీనా కుమార్, యువ మోర్చా రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్ ధూపాన రాజ కుమార్ రెడ్డి,స్టేట్ కౌన్సిల్ మెంబర్ జన్ని పరమేశ్వరరావు,జిల్లా స్వచ్ఛభారత్ కన్వీనర్ లింగరాజు,నందిగాం, కోటబొమ్మాలి,సంతబొమ్మాలి మండల అధ్యక్షులు జయ జోగారావు,రెడ్డిరాజు,మెట్ట తిరుమలరావు,నియోజవర్గ నాయకులు అన్నెపు ఉమామహేశ్వరరావు, చిన్నారావు,జనరల్ సెక్రెటరీలు నేతింటి రాజారావు, శాసన పూరి శ్రీను, ఉపాధ్యక్షులు సంపత్ రావు రమేష్,వడిస బాబురావు (ఆర్మీ), పినిమెంటు ఉమా బాబు,నాగేంద్ర,మహేష్, ఏబీవీపీ మదన్,కిషోర్, నీలయ్య,జనార్ధన, దుర్యోధన,ముకుందరావు, డాక్టర్ సుకన్య,బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్ విజయ్,సుధీర్, శ్రీను,పద్మ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సై దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు



**నరసన్నపేట, సెప్టెంబర్ 28, మేజర్‌న్యూస్:** నరసన్నపేట ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఎస్సై దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు. లైసెన్స్ పత్రాలు, వాహన పత్రాలు లేని వారిని గుర్తించి అపరాధ రుసుములు విధించారు. హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని వాహనదారులకు సూచించారు. మైనర్ రైడింగ్ పై ప్రత్యేక దృష్టి సారించామని, మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు చేపడతామని ఎస్సై హెచ్చరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు వాహనాలు ఇచ్చి రోడ్లమీదకి పంపవద్దని సూచించారు. ర్యాస్ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్ చేస్తే కఠిన చర్యలు చేపడతామని, వాహనదారులు అందరూ తప్పనిసరిగా వాహన పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. ఈ తనిఖిలలో పోలీసులు పాల్గొన్నారు.

# శిష్టకరణ సంఘ నూతన కార్యవర

**- అధ్యక్షులుగా సదాశివుని రాంబాబు**



**నరసన్నపేట, సెప్టెంబర్ 28, మేజర్‌న్యూస్:** నరసన్నపేట శిష్టకరణ సంఘ భవనంలో ఆదివారం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నరసన్నపేట శిష్ట కరణ సంఘం కార్యవర్గం అధ్యక్షులుగా సదాశివుని రాంబాబు, ప్రధానకార్యదర్శి రాజమహంతి గోవిందరావు,కోశాదికారి : బలివాడ కృష్ణారావు,ఉపాధ్యక్షులు : ఆర్. శ్రీధర్, ఎ.పి.వి రమణమూర్తి, ఆర్.వి రమణయ్య అసోసియేట్ ప్రెసిడెంట్ : కుప్పిలి వైకుంఠరావు

కార్యదర్శులు: 1)ఉరిటి.శేఖర్ రావు2) ఆర్.కాళీదాసు 3)సదాశివుని. సింహాచలం 4) ఎస్.ఎం ప్రసాద్‌కార్యనిర్వాహక కార్యదర్శి : చౌదరి రవి కుమార్ జాయింట్ సెక్రటరీ : 1. చౌదరి కాంతారావు 2. బెహర మోహన రావు 3. డబ్బిరు రవి కుమార్ 4. రఘుపాత్రుని సుజాత 5. ఉరిటి జగన్నాధం ముఖ్య సలహాదారుడు : సదాశివుని కృష్ణ సలహాదారులు : 1.బురవెల్లి భాస్కరరావు 2. కస్పా ప్రసాద్ 3. S.శ్రీనివాసరావు 4. ఉరిటి రాధాకృష్ణ 5. కుప్పిలి శ్రీనివాసరావు 6. ఎన్. రాజ గోపాల్ 7. యు.ఎన్.వి ప్రసాద్ లను సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరము సంఘ అధ్యక్షులు సదాశివుని రాంబాబు మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి సభ్యులంతా తోడ్పాటున అందించాలని, శిష్టకరణ సంఘంలోని పేద కుటుంబాలను ఆదుకునేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. నూతన కార్యవర్గం శిష్టకరణ సంఘ అభివృద్ధికి నిరంతరము కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# నూతన ఎస్ఐ ను మర్యాదపూర్వకంగా కలిసిన టీడీపీ నాయకులు



**పాతపట్నం, సెప్టెంబర్ 28, మేజర్‌న్యూస్:** ఇటీవల పాతపట్నం నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన కె. మధుసూదనరావు ను పాతపట్నం టీడీపీ నాయకులు సైలాడ సతీష్, అక్కంద్ర సన్యాసి,కె.మన్మధ, సంతోష్,కుమార్,చెందు, సరాలి శంకర్, కిల్లంపల్లి రమేష్,నట్టు,చంటి తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని బందోబస్తుకు సహకరించాలని కోరారు.

# రట్టిని గ్రామంలో పారిశుద్ధ్య పనులు

**మెలియాపుట్టి, సెప్టెంబర్ 28, మేజర్ న్యూస్:** గ్రామ పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని ఏఎంసీ డైరెక్టర్ చింతల ప్రశాంత్ అన్నారు. ఆదివారం మెలియాపుట్టి మండలంలోని రట్టిని గ్రామములో ముమ్మరముగా పారిశుధ్య పనులు చేపట్టారు.గ్రామములో అన్ని



వీధులు లో కాలువలలో పూడికలు తొలగించి ,బ్లీచింగ్ పౌడర్ వేశారు.అలాగే మహేంద్ర తనయ నదికి వెళ్లే త్రోవా, పంచాయతీ భవనం, వాటర్ ట్యాంక్ శుభ్రపరిచారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రట్టిని సర్పంచ్ ప్రతినిధి హరిచంద్ర సామ్యూల్ , ఏఎంసి డైరెక్టర్ చింతల ప్రశాంత్,మీలా సింహాచలం, నరేష్, తరుణ్, చరణ్,మనోజ్, చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నిర్వహించిన దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల ఊరేగింపు

**చింతపల్లి, సెప్టెంబర్ 28, మేజర్‌న్యూస్:** దుర్గాదేవి శరన్నవ రాత్రి ఉత్సవాలను పురస్క రించుకొని చౌడుపల్లి పంచా యతీ బయలు కించంగి గ్రామంలో భవానీ మాల ధారణ భక్తులు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించా రు. ఈ మేరకు చౌడుపల్లి మాజీ సర్పంచ్ లు సాగిన క్రిష్ణ పడాల్, అప్పులమ్మ దంపతుల ఆధ్వర్యంలో బయలు కించం గి గ్రామంలో ఆదివారం దుర్గా దేవి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నెల 22 నుండి అక్టోబర్ రెండు వరకు



బయలు కించంగి గ్రామంలో దుర్గా దేవి శరన్న వరాత్రి ఉత్సవాలు నిర్వ హిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా వివిధ గ్రామాలకు చెందిన దుర్గాదేవి భక్తులు దుర్గా మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించడమే కాకుండా గ్రామంలోని వీధు ల్లోనూ, గడప గడపకు భక్తులు ఊరేగింపు నిర్వ హించారు..ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుంచి తరలి వచ్చిన భవాని మాల ధారణ భక్తులు శ్రీ శ్రీ శ్రీ దుర్గ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొని, కనక దుర్గమ్మ తల్లి ఆశీస్సులు పొందాలని ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ కోరింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎం పి టి సి సభ్యుడు అరడా వీరబాబు, లకే వెంకట రమణ, గ్రామ మునసవబు సాగిన వీరన్న పడాల్, గ్రామ పెద్దలు సాగిన అప్పన్నపడాల్, సర్వేయర్ అరడా మురళి కృష్ణ, కోరాబు కొత్తన్న పడాల్, కిముడు సంతోష్, పీతాది పతి గబ్బాడి కిషోర్, పసుపులేటి మత్స్య లింగం,శివ ప్రసాద్, సాగిన సత్యవతి, రాంబాబు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అనాధలుగా మిగిలిన పిల్లలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది

**- పిల్లలకువస్త్రాలు, నగదు అందజేసిన కూటమి నాయకులు**



**చింతపల్లి, సెప్టెంబర్ 28, మేజర్‌న్యూస్:** తల్లి దండ్రులను కోల్పోయి అనాధ లుగా మిగిలిన చౌడుపల్లి పంచా యతీ గర్రెల గెడ్డ గ్రామానికి చెందిన ముగ్గురు చిన్నారు లకు కూటమి పార్టీలకు చెంది న నాయకులు వస్త్రాలతో పాటు కొంత ఆర్థిక సహాయా న్ని అందించారు. చౌడుపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు మధు ఆధ్వర్యంలో నిర్వ హించిన ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులను కోల్పోయిన ముగ్గురు పిల్లలకు మండల ప్రధాన కార్యదర్శి శెట్టి నాగే శ్వరరావు, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు నాగమ నాయుడు, ప్రధాన కార్యదర్శి బాలు, పీసా ఉపాధ్యక్ష, కార్య దర్శులు కృష్ణ, అప్పలస్వామి, గణపతి, సీతారాం లతో కలసి ఆదివారం సాయంత్రం గర్రెల గెడ్డ గ్రామాన్ని సందర్శించిన కూటమి పార్టీలకు చెందిన నాయకులు తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు వస్త్రా లతో పాటు ఆర్థిక సహాయాన్ని అందించా రు. ఈ సందర్భంగా కూటమి పార్టీలకు చెందిన నాయకులు మాట్లాడుతూ చిన్న వయసు లోనే తల్లి దండ్రులను కోల్పోవడం దురదృష్టకర మన్నారు. వారికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. తమవంతు గా ఆ చిన్నారులకు వస్త్రాలు, కొంత నగదును అందించడం జరిగిందన్నారు. ఇదేవిధంగా ఆ పిల్లలకు అవసరమైన విద్యా అవకాశాలను ప్రభుత్వ పరంగా ఉచితంగా కల్పించేం దుకు కృషి చేస్తామన్నారు. పిల్లలకు ప్రభుత్వపరంగా అన్ని అవ కాశాలు కల్పించేందుకు తమ వంతు కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# కూటమి పార్టీల నేతలకు బుద్ధి చెప్పేందుకే "డిజిటల్ బుక్"

**: ఎమ్మెల్యే మత్స్యలింగం స్పష్టం**



**అరకులోయ, సెప్టెంబర్ 28, మేజర్‌న్యూస్:** కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తల అరాచకాలకు బుద్ధి చెప్పేందుకే తమ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి "డిజిటల్ బుక్"ను తీసుకు వచ్చినట్టు అరకులోయ ఎమ్మెల్యే రేగం.మత్స్యలింగం స్పష్టం చేశారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపుమేరకు స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రాంగణంలో పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే "డిజిటల్ బుక్" ను ఆదివారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగాఎమ్మెల్యే రేగం మత్స్యలింగం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అభివృద్ధి,సంక్షేమాన్ని పక్కన పెట్టి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు,కార్యకర్తలపై కక్షసాధింపు చర్యకు తెగబడి అక్రమ కేసులు పెట్టి జైళ్లకు పంపించి తీవ్రంగా వేధిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార మతంతో తమ పార్టీ నాయకులు,కార్యకర్తలకు కూటమి ప్రభుత్వం వేధిస్తున్న కారణంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తర్వాత ఈ డిజిటల్ బుక్ కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలకు చట్టబద్ధంగా శిక్షిస్తుందని ఆయన హెచ్చరించారు. అక్రమంగా,అన్యాయంగా పెట్టిన ప్రతి కేసుకు ఈ డిజిటల్ బుక్ సమాధానం చెబుతుందన్నారు.అయితే దీనికి ముందుగా ప్రతి నాయకుడు,కార్యకర్త కూటమి ప్రభుత్వ పాలనలో ఎదుర్కొన్న సమస్యలను డిజిటల్ బుక్కులో పొందుపరచాలని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో అక్రమంగా పెట్టిన ప్రతి కేసుకు ఈ డిజిటల్ బుక్కు సమాధానంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.తెలుగుదేశం, బిజెపి,జనసేన పార్టీలు కలిసి అధికారం చేపట్టిన నాటి నుంచి రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుందని,ఈ మేరకు దీన్ని తిప్పికొట్టేందుకు సమాయత్తం కావాలని కార్యకర్తలకు ఎమ్మెల్యే రేగం. మత్స్యలింగం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రేగం.చాణిక్య, అరకులోయ,డుంబ్రిగుడ జెడ్పీటీసీలు శెట్టి.రోషిణి, చటారి.జానకమ్మ,అనంతగిరి ఎంపీపీ శెట్టి.నీలవేణి, ఎంపీటీసీలు రామన్న, దురియా.ఆనంద్ కుమార్, శత్రుఘన్,సర్పంచులు కె. రాధిక,గుమ్మ.నగేష్, భాస్కరరావు,వెంకటరావు, పార్టీ అధ్యక్షులు కె. సూర్యనారాయణ,స్వాబి రామ్మూర్తి,పాంగి.పరశురాం, వైయస్సార్సిపి నాయకులు శెట్టి.అప్పాలు,కమ్మిడి.అశోక్, పల్టసింగి.విజయ్ కుమార్, పాంగి.చిన్నారావు,శెట్టి. ఆనంద్, రేగబోయిన. స్వామి,జె.నరసింహ,గండేరు. సత్యం,కొండబాబు,నాగరాజు, రామకృష్ణ,రాజ్ కుమార్,కిరణ్, ప్రకాష్, ప్రసాద్, బంగురు.శాంతి, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కనకదుర్గమ్మ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**చింతపల్లి, సెప్టెంబర్ 28, మేజర్‌న్యూస్:** కనకదుర్గమ్మ అమ్మవారి ఆశీస్సులు ప్రజ లందరిపై ఉండాలని ఏపీ టూరిజం డైరెక్టర్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కిల్లు రమేష్ నాయుడు అన్నారు. దసరా నవరాత్రి ఉత్సవాలను పుర స్కరించుకొని మండల కేంద్రం లోని రంగా సెంటర్ వద్ద కొలువు తీర్చిన కనకదుర్గమ్మ తల్లిని ఆదివారం ఆయన సతీసమేతంగా దర్శించు



కున్నారు. ఈ సందర్భంగా కనకదుర్గమ్మకు ఆయన సతీమణి వెంకటలక్ష్మి తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ దసరా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని కొలువైన కనకదుర్గమ్మ అమ్మవారిని సతీసమేతంగా దర్శించు కోవడం సంతోషంగా ఉంద న్నారు. కనకదుర్గమ్మ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ అరకు పార్లమెంట్ ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు పూజారి నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# యూపీలో 49వ జాతీయ సీనియర్ స్త్రీ, పురుషుల టెన్నికోయిట్ పోటీలు

**- నోయిడా యూనివర్సిటీ ఆధ్వర్యంలో అక్టోబర్ 8 నుండి 12వ వరకు**

**- రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి రవీంద్రనాథ్, సత్యనారాయణ**

**అనకాపల్లి, సెప్టెంబర్ 28, మేజర్‌న్యూస్:** 49వ జాతీయ సీనియర్ స్త్రీ, పురుషుల టెన్నికోయిట్ పోటీలు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని నోయిడా యూనివర్సిటీలో అక్టోబర్ 8 నుండి 12వ తేది వరకు నిర్వహించడం జరుగుతుందని జాతీయ టెన్నికోయిట్ అసోసియేషన్ టెక్నికల్ కమిటీ చైర్మన్ కే ఎన్ వి సత్యనారాయణ తెలియజేశారు. ఈ పోటీలలో భారతదేశం నలుమూలల నుండి 24 రాష్ట్రాల స్త్రీ, పురుషుల జట్లు పాల్గొంటారని ఆ పోటీలను ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర టెన్నికోయిట్ అసోసియేషన్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. జాతీయ పోటీల్లో పాల్గొనే క్రీడాకారుల ఆధార్ కార్డ్, 4 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, వారి నివాస ధ్రువపత్రం విడిగా ఆన్లైన్ చేసిన వారికి మాత్రమే ఈ పోటీల్లో పాల్గొనే అవకాశం ఉంటుందని సత్యనారాయణ తెలియజేశారు. పై జాతీయ పోటీల్లో పాల్గొనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్త్రీ, పురుషుల జట్లకు శిక్షణ శిబిరాలు స్త్రీలకు విజయనగరం జిల్లా చీపురుపల్లి లోను కోచ్ శశి (రామారావు) శిక్షణలో తయారవుతున్నారని, పురుషులకు కాకినాడ జిల్లా మండపేటలోను కోచ్ కే రమేష్ శిక్షణలో క్రీడాకారులు పోటీలకు సిద్ధమవుతున్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెన్నికోయిట్ అసోసియేషన్ అధ్యక్షులు పి రవీంద్రనాథ్, ప్రధాన కార్యదర్శి కే ఎన్ వి సత్యనారాయణ తెలియజేశారు.



# ఘనంగా గన్నర్స్ 199వ వ్యవస్థాపక దినోత్సవం..

**నరసన్నపేట, సెప్టెంబర్ 28, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా రెజిమెంట్ ఆఫ్ ఆర్టిలరీ (ఫిరంగి దళం)మాజీ గన్నర్స్ అధ్వైర్యంలో నరసన్నపేట జమ్ము జంక్షన్ లోని ఒక ప్రైవేట్ కళ్యాణ మండపంలో 199 వ స్థాపన దినోత్సం వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. భారతీయ సైన్యంలో 2 వ అతి పెద్ద విభాగం. ఆర్టిలరీ భారత దేశం స్వాతంత్ర్యం పొందిన తరువాత 1947,48. 1962,1965,1971,1999, ఆపరేషన్ విజయ్. ఆపరేషన్ సిందూర్ వంటి యుద్ధాలలో ఫిరంగిదళం తన సత్తా చూపించిన ఫిరంగిదళం ప్రతిభకు. (రీజిమెంట్ అఫ్ ఆర్టిల్లెటి) గాడ్ అఫ్ వార్, మరియు గేమ్స్ చేంజర్ గా అభివర్ణించారు. 19,బాటిల్లె హానోర్స్,తో 1235.గల్లాంటరీ అవార్డ్స్ తో సత్కరింపబడిన ఫిరంగి దళం. 199 వ స్థాపన దినోత్సం కార్యక్రమం. దేశ రక్షణ కోసం వివిధ మిలిటరీ ఆపరేషన్స్, యుద్ధాల్లో పాల్గొని ప్రాణాలు సైతం అర్పించి. వీర గతి ప్రాప్తి చెందిన అమరవీరులకు 2 నిమిషాలు మౌనం వహించి శ్రద్ధాంజలి ఘటించారు. సీనియర్ సభ్యులు గౌరవ కెప్టెన్ నౌదూరి సత్యన్నారాయణ, అధ్వైర్యంలో లెఫ్టినెంట్ దేవలింగం సాంబశివరావు, అధ్యక్షతన సుబేదార్ టాంకాల. రామారావు. హావల్దార్.తమ్మినాన కృష్ణారావు. సుబేదార్ మేజర్.సి ఎచ్ వైకుంఠరావు. సుబేదార్.ఆరంగి ఆనందరావు. నరసన్నపేట మాజీ గన్నర్స్



ద్వారా ఘనంగా నిర్వహించారు. గౌరవ సభ్యులు సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఈ రోజుల్లో యువత సైన్యంలో చేరి దేశ రక్షణలో బాగ స్వాములు కావాలి. అవసరమైతే, ఫిరంగి దళం మాజీ సైనికులు కూడా యుద్ధానికి సిద్ధంగా ఉంటాము అని సందేశం సమావేశం ద్వారా తెలియచేసారు. ఫిరంగి దళం శ్రీకాకుళం జిల్లా వ్యాప్తంగా ఉన్న మాజీ గన్నర్స్ పాల్గొన్నారు. సభకు ధన్యవాదాలు తెలుపుతూ, రాష్ట్రీయగీతం ఆలపించారు. భారత మాతా కీ జై జై జై నినాదంతో సభ దద్దరిల్లింది. 199 వ ఫిరంగి దళం స్థాపన దినోత్సవం వేడుకలు ఘనంగా ముగిసాయి.

# ఘనంగా దుర్గాదేవి నవరాత్రుల మహోత్సవం

### ముఖ్య అతిథిగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాథం



**గాజువాక, సెప్టెంబర్ 28, మేజర్‌న్యూస్:** గాజువాక నియోజకవర్గం 87వ వార్డ్ పరిధి గవరవీధి మరియు మంగళపాలెంలో దుర్గాదేవి నవరాత్రులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, స్థానిక వార్డ్ కార్పొరేటర్ బోండా జగన్నాథం (జగన్) పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం కమిటీ ఏర్పాటు చేసిన అన్నసమ్మారాధన కార్యక్రమం లో పాల్గొని భక్తులకు ప్రసాదం పంచారు. ఈ కార్యక్రమం లో మాజీ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ రాజన్ రాజు, డి. వి అప్పారావు, పావాడ రమణమూర్తి,రాము, కాకి మధు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అనంతవరం లో దుర్గాదేవి అమ్మవారికి సారె సమర్పణ



**పద్మనాభం, సెప్టెంబర్ 28, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలం అనంతరం గ్రామంలో వార్డు సభ్యులు సిద్ధనాతి రమణమ్మ వెంకట్రావు దంపతుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వారి ఆధ్వర్యంలో సోమవారం వెయ్యి ఒక రకాల స్వీట్ పదార్థాల సారే వస్తువులను గ్రామ ప్రధాన వీధులలో ఊరేగించి, అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు రెడ్డిపల్లి,తునివలస గ్రామాల్లో రామాలయాల పునః నిర్మాణానికి గంటా శంకుస్థాపన

**పద్మనాభం, సెప్టెంబర్ 28, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలం రెడ్డిపల్లి, తునివలస గ్రామాల్లో పురాతన రామాలయాల స్థానంలో కొత్త ఆలయాలు నిర్మించేందుకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సోమవారం ఉదయం 10 గంటలకు శంకుస్థాపన కార్యక్రమం చేయనున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు కోరాడ రమణ ఒక ప్రకటనలో తెలిపారు.

కార్యక్రమానికి పార్టీ నాయకులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, అభిమానులు, పిఎస్సిఎస్ అధ్యక్షులు, తదితరులు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## చండీ అవతారంలో దర్శనమిచ్చిన దుర్గాదేవి



**గాజువాక, సెప్టెంబర్ 28, మేజర్‌న్యూస్:** శ్రీ శ్రీ శ్రీ వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీ మహాలక్ష్మీదేవి నవరాత్రుల్లో భాగంగా ఆదివారం అమ్మవారు చండీ అవతారంలో దర్శనమిచ్చారు. అమ్మవారి అనుగ్రహం ప్రతి ఒక్కరికి ఉండాలని సాయంకాలం ఆరు గంటలకి ఈ నవరాత్రులన్ని రోజులు కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహించ బడుతుంది. లక్ష్మీ స్వరూపమైనటువంటి మహిళలందరూ కూడా వచ్చి ఈ కుంకుమ పూజల్లో పాల్గొని అమ్మవారి అనుగ్రహాన్ని పొందుతారని ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల, ఆలయ చైర్మన్ దొడ్డి రమణ భక్తులకు విన్నవించారు. ఆలయానికి అలంకరణ, వెండి ఆభరణాలు తో పాటు ఆలయానికి సహాయ సహకారాలు అందిస్తున్న పెద్దలు మిత్తన అప్పల రెడ్డి, అమ్మవారు కళాపోషణలతో విగ్రహాలు ఇచ్చినటువంటి విగ్రహ దాత పెంటకోట నాగేశ్వరరావు, ఆలయానికి స్వామివారి ఆర్చ్ డోనర్ అయినటువంటి మా అన్న ఆకుల అప్పలసూరి, సుబ్బరాజు, రామలక్ష్మి తదితరులకు ధన్యవాదాలు తెలిపారు.

## భీమిలి గ్రీవెన్స్ సెల్ అధ్యక్షునిగా శినగం. రాంబాబు



**అనందపురం, సెప్టెంబర్ 28, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం గిడిజాల పంచాయతీకి చెందిన శినగం రాంబాబుకు భీమిలి నియోజకవర్గం గ్రీవెన్స్ సెల్ అధ్యక్షునిగా, వైసీపీ అధినేతమాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కేంద్ర కార్యాలయం నుంచి నియామక పత్రం అందించారు. పార్టీ స్థాపన నుంచి పార్టీ కోసం నిరంతరం కష్టపడి పని చేస్తూ, క్రమశిక్షణతో పాటు నియమ నిబద్ధతతో పనిచేశారు ఈ సందర్భంగా రాంబాబు తనకు ఈ పదవి రావడం చాలా ఆనందంగా ఉందని అధినేత జగన్మోహన్ రెడ్డికి , భీమిలి సమన్వయకర్త మజ్జి శ్రీను, మండల పార్టీ ప్రెసిడెంట్ బంక సత్యం, జడ్పిటిసి కోరాడ వెంకటరావు, మండల వైస్ ఎంపీపీ పాండ్రంకి .శ్రీను మండల వైసీపీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## గౌరీ సేవా సంఘం స్కాలర్షిప్‌లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కొణతాల



**అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 28, మేజర్‌న్యూస్:** నిదానం దొడ్డి గవరపాలెం కొణతాల సుబ్రహ్మణ్యేశ్వర కళ్యాణ మండపంలోగౌరీ సేవా సంఘం (రి) వారు ఉత్తమ విద్యార్థులకు స్కాలర్షిప్ అందించే కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ పాల్గొని స్కాలర్షిప్ లు పంపిణీ చేశారు.అనంతరంఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు తల్లిదండ్రులకు హృదయపూర్వక నమస్కారాలు తెలియజేసుకుంటూ గౌరీ మాత దయవల్ల అనకాపల్లి గౌరీ సేవ సంఘం ఆధ్వర్యంలో ఇటువంటి మంచి కార్యక్రమం జరుగుతున్నందుకు ఎంతో ఆనందంగా ఉందని అన్ని దానాల కంటే అన్నదానం గొప్పది అంటారు, అన్నదానం తో పాటు విద్యాదానం కూడా గొప్పది అని అన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమం గౌరీ సేవ సంఘం చేపడుతున్నందుకు ఎంతో అభినందయకం మరియు ఆనందాయకంగా ఉందని నాలుగు తరాల విద్యార్థిని ప్రతిభ పెంచే విధంగా గౌరీ సేవ సంఘం ముందుకొస్తున్నందుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ, ఆడబిడ్డ చదువు ఎంతో అవసరమని అందుకే మహిళా కళాశాల ప్రారంభించి ఆడబిడ్డల ఉన్నతికి దోహదపడుతుందని ఉన్నారు.పేద విద్యార్థులకు ఎల్లప్పుడూ గౌరీ సేవా సంఘం అన్నదండలుగా నిలుస్తుందని చెబుతూ గౌరీ సంఘం నిర్వాహకులకి ధన్యవాదాలు తెలుపుతూ విద్యార్థులకు శుభకాంక్షలు తెలుపుతూ విద్యార్థులందరికీ స్కాలర్షిప్ అందజేశారు.

## నేడు ప్రశాంతి పాలిటెక్నికల్ కాలేజీలో ఉచిత మెడికల్ క్యాంపు

### బిజెపి పార్టీ మండల అధ్యక్షులు కుంద్రపు నాయుడు బాబు




**అచ్చుతాపురం, సెప్టెంబర్ 28, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆడారి ఆనందకుమార్ సౌజన్యంతో 29/09/25 న సోమవారం ఉదయం 9 గంటల నుండి ప్రశాంతి పాలిటెక్నికల్ కళాశాల వద్ద ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు రాజాన సన్యాసినాయుడు,జిల్లా కార్యదర్శి చిన్నారావు, మండల అధ్యక్షుడు కూంద్రపు నాయుడు బాబు తెలిపారు.. దీన్ దయాల్ శ్రావణ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో సేవా పఖ్వాడ 2025 లో భాగంగా ఉచిత వినికిడి మిషన్లు కొరకు నమోదు కార్యక్రమం నిర్వహించటం జరుగుతుంది.అలాగే సూపర్ స్పెషాలిటీ వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారు వైద్య శిబిరంలో ఆధునిక పరికరాలతో అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తారు.ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని కోరుచున్నాము..

## ఎర్రవరం గ్రామంలో భారీ అన్న సమారాధన



**అచ్చుతాపురం, సెప్టెంబర్ 28, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా అచ్చ్యుతాపురం మండలంలోని ఎర్రవరం గ్రామంలో శనివారం ఉదయం గ్రామ సర్పంచ్ లక్ష్మీ రాము వారి ఆధ్వర్యంలో శ్రీ దుర్గాదేవి పీఠం వద్ద భారీ అన్న సమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఉదయం 11 గంటల నుంచి ప్రారంభమైన ఈ అన్న సమారాధనలో గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మీ రాము మాట్లాడుతూ, నవరాత్రుల సందర్భంగా గ్రామంలో భక్తులందరూ సుఖశాంతులు, ఆరోగ్యసమృద్ధులు కలగాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. గ్రామ పెద్దలు, స్థానిక యువకులు, మహిళలు కలిసి అన్న సమారాధన విజయవంతంగా నిర్వహించారు.

## తానం లో అన్నదానం



**పరవాడ, సెప్టెంబర్ 28, మేజర్‌న్యూస్:** దుర్గాదేవి నవ రాత్రుల్లో భాగంగా ఈరోజు తానాంగ్రామంలో ఆదర్శ మోటార్ వర్కర్స్ యూనియన్ వారి ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు అనకాపల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కన్నూరు వెంకటరమణ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పైల కృష్ణారావు,పైలమధుబాబు,గోరుపూటి సింహాచలం నాయుడు,గోరుపూటి ముత్యాలనాయుడు,పైల అప్పారావు,రొంగల అప్పారావు,వర్రీ వెంకటరమణ,పిడినాయుడు,చీపురుపల్లి పరశురాములు ,పైల ముని ,పైల నాయుడు,రొంగలి గోపాలకృష్ణ,జీఎస్ నాయుడు, ఆదర్శ మోటార్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ కూంద్రపు పరమేష్,బి విశ్వేశ్వర రావు, రొంగల రమణ, పైలా అచ్చం నాయుడు, జి చంద్రశేఖర్, మరియు యూనియన్ సభ్యులు తానం గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్న నాయకులు



**అచ్చుతాపురం, సెప్టెంబర్ 28, మేజర్‌న్యూస్:** నరేంద్రపురం గ్రామంలో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గమ్మ నీ దర్శించుకున్న వైఎస్ఆర్సిపి జిల్లా విభాగ కార్యదర్శి రవీంద్ర రాజు మునగపాక మండల వైస్ ఎంపీపీ భోజ వెంకట శ్రీనివాసరావు అలాగే ఎం జగన్నాధపురం ఎంపీటీసీ రావి నాగలక్ష్మి శోభన్ బాబు అలాగే గ్రామ యువజన అధ్యక్షులు చందక శ్రీనివాసరావు గారు మాజీ పాల సంఘం అధ్యక్షులు సుంకర రాజు భోజ తులసి ప్రగడ శ్రీను నాగమల్లి సంతోష్ కుమార్ చందక శివాజీ కర్రి రమణ నూకాంబిక మెగా యూత్ మెంబర్ చందక ప్రసాద్ మరియు గ్రామ భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గాదేవి అన్న సమారాధనలు



**మునగపాక, సెప్టెంబర్ 29, మేజర్‌న్యూస్:** మండలం లో మునగపాక, నాగులపల్లి, అరబుపాలెం, ఉమ్మలాడ, వాడ్రాపల్లి, గ్రామంలో నవ యువత యూనియన్ వారు ఆధ్వర్యంలో గత 36 సంవత్సరముల నుంచి నందీశ్వర కళా ప్రాంగణంలో దేవీ నవరాత్రుల సందర్భంగా భారీ అన్న సమారాధన కార్యక్రమం జరిగినది. అలాగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనకాపల్లి పార్లమెంట్ వైసీపీ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్, రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి కర్రీ సాయి కృష్ణ, జ.డ్పి.టి.సి. పెంటకోట. స్వామి సత్యనారాయణ, మండల టి.డి.పి. అధ్యక్షులు. పెంటకోట. విజయ్, మండల జనసేన పార్టీ అధ్యక్షులు. టెక్కలి. పరశురాం, మండల వైసీపీ కన్వీనర్ ఆడారి అచ్చియ్య నాయుడు,విగ్రహ విరాళా దాత ఆడారి. వెంకటకృష్ణ అప్పారావు, అలాగే నవ యువత యూనియన్, ఆడారి. నూకఅప్పలనాయుడు, పీలా. సూరిబాబు, పెంటకోట గిరిబాబు, పెంటకోట. శ్రీనివాసరావు, పెంటకోట. నాయుడు, మల్ల. జగప్పారావు, ఆడారి శ్రీకాంత్,ఆడారి. గోపి, ఆడారి కాశి బాబు,పెంటకోట. శ్రీరామ్ మూర్తి పాల్గొన్నారు.

### భగత్ సింగ్ జయంతి సందర్భంగా

## 13 గంటల పని విధానాన్ని కార్మికులకు రద్దు

### - స్థానికులకు స్థానిక పరిశ్రమలో 70 శాతం ఉపాధి కల్పించాలి సిఐటియు డివైఎఫ్ఐ డిమాండ్



**అచ్చుతాపురం, సెప్టెంబర్ 28, మేజర్‌న్యూస్:** ఆదివారం అచ్చుతాపురం మండలం లో భగత్ సింగ్ జయంతి సందర్భంగా కొత్త మోసయ్యపేట లో ఉన్న విగ్రహానికి ప్రజా సంఘాల నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు సిఐటియు అచ్చుతాపురం మండల కన్వీనర్ కే సోమునాయుడు భగత్ సింగ్ జయంతి సందర్భంగా మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే ప్రాణాలర్పించిన భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ లాంటివ ఎంతోమంది దేశం కోసం ప్రాణాలర్పించిన అటువంటి నాయకులు ఎందరో ఉన్నారు. దేశంలోనే బ్రిటిష్ వాళ్ళు 200 సంవత్సరాలు పరిపాలన చేశారు. అటువంటి బ్రిటిష్ వాళ్ళని సైతం వెంటాడి తరిమికొట్టినటువంటి ఘనత భారతదేశంలోని అన్ని జాతుల వారు అన్ని కులాల వారు పోరాడిన తత్వం మన భారతదేశమని అన్నారు. అలాగే కేంద్రంలో ఉండేటటువంటి నరేంద్ర మోడీ ప్రభుత్వం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాక 13 గంటల పని విధానం తీసుకొస్తూ దేశంలోని రాష్ట్రంలోని కార్మికులకు, మధ్యతరగతి ఉద్యోగులకు సమయం పెంచుతూ కార్మికులకు వెట్టి చాకిరికి గురి చేస్తున్నారని అన్నారు. ఎస్ జెడ్ బ్రాండ్ ఎక్స్ ఫార్మా కంపెనీలు కార్మికులు కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. వాళ్ళు ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ వాళ్ళు న్యాయమైన కోర్కెల నెరవేర్చాలని అన్నారు. లేదంటే అన్ని రంగాలు అన్ని సంఘాలు ఏకధాటిగా భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాటం చేస్తామని ప్రభుత్వం కి హెచ్చరించారు. డివైఎఫ్ఐ నాయకులు ఆర్ చిన్నారావు మాట్లాడుతూ స్థానికులు ఉపాధి ఇవ్వడంలో ప్రభుత్వ విఫ్లయిందని గత ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా 70% ఉద్యోగాలు ఇస్తానని చెప్పడం జరిగింది అదే పద్ధతిలో మన స్థానిక ఎమ్మెల్యే కూడా అసెంబ్లీలో మాట్లాడారు చాలా సంతోషకరం కానీ అమలు చేయడానికి కృషి చేయాలి కోరుచున్నాము లేని ఎడల భగత్ సింగ్ స్ఫూర్తి తో స్థానికులు నిర్వాస్తులు అందర్నీ ఉపాధి వచ్చేవరకు పోరాటం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిఐటియు యు రామకృష్ణ ది అప్పారావు పంచదారల తాతారావు కే శివ ది ప్రకాష్ ప్రసాద్ రాజు వెంకటేష్ చందు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ చౌక్ బాల్ పోటీల ముగింపు వేడుకకు ముఖ్య అతిథిగా సిపి శంఖబ్రత బాగ్చి



**ఆనందపురం, సెప్టెంబర్ 28, మేజర్‌న్యూస్:** సిపి చేతుల మీదుగా అసెంట్ స్కూల్ ప్రిన్సిపల్ కొలగాని శంకరరావు కు ఘన సన్మానం గత మూడు రోజులుగా అసెంట్ స్కూల్ వేదికగా జరుగుతున్న జాతీయ స్థాయి చౌక్బాల్ గేమ్ పోటీలు ఘనంగా ముగిసాయి. ఈ వేడుకకు ముఖ్యఅతిథిగా విశాఖపట్నం సి పి శంఖబ్రత బాగ్చి హాజరయ్యారు. 22 రాష్ట్రాల నుండి 32 టీములు పాల్గొన్న ఈ పోటీలలో బాలుర టీం విజేతగా ఢిల్లీ టీం రన్నర్స్ గా మహారాష్ట్ర టీం తృతీయ స్థానంలో అస్సాం టీం నిలిచారు. బాలికల టీం విజేతగా పశ్చిమబెంగాల్ టీం రన్నర్స్ గా మహారాష్ట్ర టీం తృతీయ స్థానంలో అస్సాం టీం నిలిచారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సీపీ మరియు కోరాడ రాజబాబు ఇరువురు కలిసి విజేతలకు బహుమతులను అందించారు. అనంతరం సిపి శంఖబ్రత బాగ్చి మాట్లాడుతూ దేశ నలుమూలల నుండి క్రీడాకారులు పాల్గొన్న ఈ వేడుకకు తనను ముఖ్యఅతిథిగా పిలవడం ఎంతో ఆనందదాయకంగా ఉందని మరియు ఇటువంటి క్రీడా పోటీలను మరిన్ని నిర్వహించి విద్యార్థులకు చదువుతోపాటు క్రీడల యొక్క ప్రాముఖ్యతను తెలియజేయాలని స్కూల్ యాజమాన్యాన్ని కోరారు. ఒక ప్రైవేటు స్కూల్ ఖర్చుకి ఎక్కడ వెనకాడకుండా ఇటువంటి మహత్తర కార్యాన్ని నిర్వహించిన అసెంట్ స్కూల్ ప్రిన్సిపల్ కొలగాని శంకరరావు ను మరియు డైరెక్టర్ బంగారు నాయుడు లను సిపి ఘనంగా సన్మానించారు. గెలుపొందిన క్రీడాకారులను అభినందిస్తూ బహుమతులను అందించారు. మరో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కోరాడ రాజబాబు మాట్లాడుతూ దేశంలోని వివిధ రాష్ట్రాల విద్యార్థులు ఇలా తన సొంత నేలైన ఆనందపురం మండలంలో అడుగుపెట్టి పోటీలలో పాల్గొనడం తనకు ఎంతో గర్వకారణంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించి అసెంట్ స్కూల్ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఎంత పెద్ద వేడుకను ఎటువంటి ఆటంకం కలగకుండా నిర్వహించినందుకు అసంట్ స్కూల్ యాజమాన్యాన్ని , ఉపధ్యాయుల్ని మరియు ఉపాధ్యాయ ఎతరా సిబ్బంది ని ప్రముఖంగా అభినందించారు.